రెడ్డి సామాజిక, చారిత్రక కథనాల సమాహారం

# రెడ్డి జాగృతి

అక్షరంగా మొలకెత్తిన ప్రతీ సిరాచుక్క ఒక కరవాలం

సంపుటి : 05 సంచిక : 09 మే, 2022 పేజీలు : 68







**KOLANU VENKATESHWAR REDDY**
Honorable President
REDDY JAGRUTHI
RBN Founder



**BUTTEMGARI MADHAVA REDDY**
Founder President
REDDY JAGRUTHI
Contact : 9533099999

## REDDY JAGRUTHI FOUNDER MEMBERS



**KOTTAM MADHUSUDHAN REDDY**
Contact : 9000465027



**AKULA THIRUMAL REDDY**
Contact : 9000619911



**YEDLA UPPAL REDDY**
Contact : 9640663366



**YEDDANDI MADHUSUDHAN REDDY**
Contact : 9603059594



**NEERUDU DAYAKAR REDDY**
Contact :9494549806



**KOTHA VIDHYA REDDY**
Contact : 9121865877



**KANDADI RAJI REDDY**
Contact : 9052011115



**MEKA SOMI REDDY**
YADADRI- BHUVANAGIRI DISTRICT ICHARGE
Contact : 8008935749



**MENDU SRIKANTH REDDY**
Contact : 9490906777



**PINNITI RANADHEER REDDY**
MEDCHAL INCHARGE

## REDDY JAGRUTHI DISTRICT INCHARGE



**SURAKANTI NARSI REDDY**
SURYAPET INCHARGE
Contact : 7013663381



**SARASAANI SURENDER REDDY**
MAHABUBABAD INCHARGE
Contact : 8309495781



**GADE SAIDI REDDY**
NALOGNDA DISTRICT INCHARGE
Contact : 8008299187



**PUSULURU SUDHAKAR REDDY**
JOGULAMBA- GADWAL DISTRICT INCHARGE
Contact : 7997179133



**RAVULA RAM REDDY**
JANGAON INCHARGE
Contact : 9908658099



**VENNAM RAJITHA REDDY**
Karimnagar - Mahila Inhcarge



**KETHI REDDY SATHISH REDDY**
Contact : 7799855055



**PAKALA GOVARDHAN REDDY**
PEDDAPALLI IN CHARGE
Contact : 9550258666



**KUKUTAM VASANTH REDDY**
SANGAREDDY DISTRICT INCHARGE
Contact : 9618247111



**RAGURAM SHIVANADH REDDY**
YOUTH WING PRESIDENT
Contact : 8897355599

# రెడ్డి జాగృతి

## రెడ్ల ఆత్మగౌరవ పత్రిక

సంపుటి : 05    సంచిక : 09  మే - 2022

**గౌరవ సంపాదకులు**

బుట్టెంగారి మాధవ రెడ్డి

సెల్ : 95330 99999

**సంపాదకులు**

పాపి రెడ్డి

**ఎడిటోరియల్ బోర్డ్**

కొట్టం మధుసూదన్ రెడ్డి

సెల్ : 90004 65027

ఆకుల తిరుమల్ రెడ్డి

సెల్ : 90006 19911

నిరుడు దయాకర్ రెడ్డి

సెల్ : 94945 49806

### రెడ్డి బంధువులకు విన్నపం

ప్రారంభసంచికగా మీ ముందుకు ఉచిత సంచికగా మీ అక్కున చేర్చుకున్నారు. ఇదేవిధంగా...మన రెడ్డి జాతి హితం కోసం అక్షర రూపం ఎత్తిన మీ స్వరంలోని ప్రతి బాధను, భాషతో మమేకమై...మీ ముందుకు తెస్తున్న రెడ్డి జాగృతి పత్రికను ఆధరిస్తూ..

మున్ముందు సంచికల కోసం చందాదారులుగా చేరి, మాన జాతి అభ్యున్నతికి, మేముసైతం అంటూ...కదిలివస్తారనీ, రెడ్డి జాగృతి మాసపత్రికను కూడా ఆదరిస్తారని ఆశిస్తూ...

మీ సలహాలు,సూచనలు, సందేహాల కోసం, చందా వివరాలను కోసం మమ్ముల్ని సంప్రదించండి .

**- టీమ్ రెడ్డి జాగృతి : 95330 99999**

Printed, Published & Owned By : **SWAPNA REDDY**
Printed at GRR Printers, Plot No.267, Near Community Hall,
Huda Sai Nagar - Vanastalipuram, Rangareddy Dist-70.
TS Published at H.No.4-57, Torror -Village, Abdullapurmet (Mandal),
Hayath Nagar, Rangareddy ( Dist.) -501511.

## విషయసూచిక

| | |
|---|---|
| 1. సంపాదకీయ వ్యాసం | 04 |
| 2. ప్రజాబంధు...కోమటిరెడ్డి వెంకట రెడ్డి | 05 |
| 3. రెడ్లపండగకి ఇదే మా ఆత్మీయ ఆహ్వానం | 07 |
| 4. జయ జయహో... రెడ్డి జాగృతి | 09 |
| 5. రెడ్డి తెలంగాణ రాష్ట్ర వంశీచందర్ రెడ్డి | 12 |
| 6. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో | 13 |
| 7. మిన్నంటిన జై రెడ్డి నినాదాలు | 14 |
| 8. సమసమాజమా నువ్వెక్కడా | 15 |
| 9. రాజకీయ నాయకుడు సుంకి రాజేందర్ రెడ్డి | 16 |
| 10. మహాప్రస్థానంలో మైలురాళ్ళు | 20 |
| 11. గౌరవాధ్యక్షులు కొలను వెంకటేశ్వర్ రెడ్డి | 21 |
| 12.రెడ్డి గర్జన ఆహ్వానపత్రం | 23 |
| 13. మాలకొండారెడ్డి ఆకస్మిక మృతి | 24 |
| 14.పటోళ్ళ ఇంద్రసేనా రెడ్డి | 26 |
| 15. డిప్యూటీ కలెక్టర్ల సంఘ అధ్యక్షుడు | 26 |
| 16. పోరాటవీరుల స్ఫూర్తి | 27 |
| 17. మహారెడ్డి భూపాల్ రెడ్డి | 29 |
| 18. ప్రతి అడుగు రెడ్డి సంక్షేమం కోసమే | 31 |
| 19. కోటంరెడ్డి నిత్యం జనంతో మమేకం | 34 |
| 20. నల్గొండ జిల్లా వాసుల ప్రధాత | 37 |
| 21. తీగలకు జన్మదిన శుభాకాంక్షలు | 38 |
| 24. సాహిత్యవనంలో విరబూసిన వేమన పద్యరత్నాలు | 40 |
| 25.పేదలంటే కొన్నికులాలు కాదు . | 41 |
| 26. నిస్వార్థ ప్రజానాయకుడు | 42 |
| 27. విశిష్ట విద్యాదేత్త అవార్డు గ్రహీత | 44 |
| 28. దిక్కులు పిక్కటిల్లేల రెడ్ల సమర భేరి | 45 |


......ఇంకా మరెన్నో...

Send your Emails to Us
E-mail : editorreddyjagruthi@gmail.com

డిటిపి, సబ్ ఎడిటింగ్
నల్లా సాయి రెడ్డి
Contact No : 9160205677

# జయహో...భావి భారతమా...!

ఓటు హక్కు వచ్చినప్పుడు కానీ అర్థంకాని విషయాలను 7వ,తరగతి వయసులోనే అర్థం చేసుకున్న అపర మేధావులు భావిభారతంలో రాబోతున్నారు. ఎమ్మెల్యేని ఎలా ఎన్నుకుంటారు? అనే ప్రశ్న సోషల్ సబ్జెక్ట్‌లో ఇచ్చినప్పుడు, పిల్లలు తమ సృజనాత్మకతను చూపుతూ...తమ టీచర్ చెప్పిన లెసన్ కాకుండా,తమ కళ్ళతో చూసిన దానిని సమాధానంగా రాస్తూ...“18 ఏళ్ళు వచ్చిన వాళ్ళకు ఓటు హక్కు వస్తుంది. ఎన్నికలలో పోటీ చేసిన తరువాత నన్ను ఎన్నుకొమ్మని వస్తారు.



వచ్చిన తరువాత మందు, బిర్యానీలు పంచుతారు. డబ్బులు పంచుతారు. మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది. ఎలక్షన్‌లో ఎవరికి ఎక్కువ ఓట్లు వచ్చాయో లెక్కించి, గెలిచినట్లు ప్రకటిస్తారు.”

మీరు చేసే ప్రతీ పనులు మీరు కప్పి పుచ్చుకుంటున్నారేమో కానీ, భావిభారతపౌరులు మాత్రం మిమ్ముల్ని గమనిస్తున్నారు. వాళ్లు మిమ్ముల్ని, మీ చేతలని గమనిస్తూనే ఉంటున్నారు.

రాజ్యాంగంపేరు చెప్పి మా ప్రతీ హక్కులను కాజేసిన ప్రజానాయకులు, చల్లకదలకుండా, చల్ల గదుల్లో కూర్చోవడం కాదు. మా జీవితాల దిక్కు చూడండి...మా చొక్కాల మాటున కుట్లుపడిన కుట్లను చూడండి..మా ఓట్లకుమాత్రం ఒక్కటే విలువ...కానీ, మాకోసం ఏ అవకాశాలు మాత్రం మావైపు కన్నెత్తి కూడా చూడవు. అందరినీ, సమానంగా చూడాలనే రాజ్యాంగమే... కొన్నీటికి అగ్రవర్ణ ముద్రలొత్తేసాయి. అంటే బాపుగారు చెప్పినట్లు “ వాళ్ళు కాస్త ఎక్కువ సమానం” అనుకుంటా. ఏదేమైనా సరే...విజ్ఞానం అరచేతిలో ఒదిగిపోతున్న నేటి తరుణంలో మనం చేసే ప్రతి పని ఎన్నోకళ్ళు గమనిస్తూనే ఉంటుంది. దీనివల్ల మన ముందు తరాలకు నష్టం వాటిల్లి సమాజం పట్ల, ప్రజా ప్రతినిధుల మీద గౌరవాన్ని తగ్గిపోయి, ఎదురు తిరిగి, పెద్దపెద్ద జనరేషన్ వార్స్, మానసిక సంఘర్షన ఉండ దంటారా...?



రిజర్వేషన్ల పేరెత్తితే...తోకలు కత్తిరించుకోండని గేలి చేసిన సమాజంలో అక్షరాల సర్టిఫికేట్లు మోసుకుంటూ, కనపడిన ప్రతీ వెకెన్సీకి, పక్కనున్నోడి ఫీజులు కూడా కడుతూ...కష్టించి, కుమిలిపోయి, కుదేలైపోయి...బ్రతుకీడుస్తున్న ఎందరో రెడ్డి బంధువులకు ఈ విద్యార్థి తెలివితేటలు అంకితం.

చీకటి మరకల మధ్య...కరిగిపోయిన ఆర్తనాథాల గొంతులు మీ పాదాలకింద నలుగుతూనే ఉన్నాయి.. సమాజమా...సలాం...నీకు.

కవర్ పేజీ కథనం

# ప్రజాబంధూ...కోమటిరెడ్డి వెంకట రెడ్డి

కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు. ఇతను 1963 మే 23న జన్మించాడు. 1999, 2004, 2009, 2014లలో నల్లగొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించారు.

నల్గొండ స్థానం నుంచి వరసగా 3 సార్లు విజయం సాధించిన తొలి సభ్యుడూ ఇతనే. వైఎస్సార్, రోశయ్య మంత్రి వర్గాలలో ఐటీ, యువజన సర్వీసులు, క్రీడల మంత్రిగా పనిచేశాడు.



ఆయన కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో మౌలిక వసతులు, పెట్టుబడులు, రేవుల శాఖ మంత్రిగా పనిచేశాడు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో మంత్రిపదవికి రాజీనామా చేయగా గవర్నరు 2011 అక్టోబరు 5న ఆమోదించాడు.

ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 2009 లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుంచి ఎంపీగా ఎన్నికయ్యాడు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యాడు.ఆయన 2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 4500 ఓట్ల మెజారిటీతో గెలిచాడు.%೪4ర% ఆయనను 2023 శాసన సభ ఎన్నికల టీ కాంగ్రెస్‌కు స్టార్ క్యాంపెనర్‌గా కాంగ్రెస్ అధిష్టానం 2022 ఏప్రిల్ 10న నియమించింది.

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని నియమించింది.

ఈ మేరకు ఏఐసీసీ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆమోదంతో ఈ నిర్ణయం జరిగిందని తెలిపింది. రేవంత్ రెడ్డికి టీపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో కోమటిరెడ్డి బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.. రేవంత్ రెడ్డిపై డైరెక్ట్‌గానే ఆయన విమర్శలు గుప్పించారు.

అ తర్వాత పార్టీ కార్యక్రమాలకు అంటీముట్టనట్లు ఉన్నారు. ఈ క్రమంలోనే సీనియర్ నేతలు వి.హనుమంతరావు తదితరులు ఆయనతో చర్చలు జరపడంతో మెత్తబడ్డారు. అనంతరం.. ఇందిరాపార్క్ వేదికగా కాంగ్రెస్ చేపట్టిన రెండ్రోజుల రైతు దీక్షలో

రేవంత్.. కోమటిరెడ్డికి తోడు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఒకే వేదికపై కనిపించారు.


అటు తర్వాత కొన్నాళ్లకు స్వయంగా రేవంత్ రెడ్డి.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇంటికి వెళ్లి మాట్లాడి చర్చలు జరిపారు. ఇక ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కోమటిరెడ్డి.. ఈ సందర్భంగా తెలంగాణ విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు కోమటిరెడ్డి..

ఈ నేపథ్యంలోనే తెలంగాణలో పార్టీ పరిస్థితులపై దృష్టి సారించిన కాంగ్రెస్ అధిష్టానం..

ఈ క్రమంలోనే పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని స్టార్ క్యాంపెయినర్‌గా నియమించింది. దీంతో ఆయన దూకుడుగా పనిచేస్తారని తెలంగాణ కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

# వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు

తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మామూలుగా లేవు. ఆ ఎర్రటి ఎండలో గంట తిరిగినా చాలు వడదెబ్బ కొట్టేలా ఉంది. కనుక ఎండల్లో తిరగడం వీలైనంతగా తగ్గిస్తే మంచిది. లేదా వడదెబ్బ తగలకుండా చూసుకోవడం మరీ ఉత్తమం.




ఎండాకాలంలో ఏది పడితే అది తినకుండా... నీటి శాతం ఎక్కువగా ఉన్న పదార్థాలు తినాలి. ముఖ్యంగా పుచ్చకాయ... ఎండల్లో తిరిగే వాళ్లు రోజుకో పుచ్చకాయ తినేసినా మంచిదే.

స్ట్రాబెర్రీ జ్యూస్ కూడా తాగితే మంచిదే... అన్ని చోట్ల ఈ పండు దొరకదు కాబట్టి పుచ్చకాయ బెటర్.

ఎండల్లో బయటికి వెళ్లేప్పుడు పొట్టినిండా బిర్యానీలాంటి ఆయిల్ ఫుడ్ తిని వెళ్లకండి. తేలికపాటి ఆహారం తిని, మజ్జిగ, పళ్ల రసాలు తాగి వెళ్లడం మంచిది. శరీరంలో నీటి సమతుల్యత కాపాడు కోవడం చాలా ముఖ్యం. ప్రతి అరగంటకు నీళ్లు తాగుతూ ఉండాలి. రోజుకు అయిదారు లీటర్లు తాగేయాలి.

ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరినీళ్లు, గ్లూకోజ్ కూడా రోజులో రెండు మూడు సార్లు తీసుకుంటే మరీ మంచిది.

పిల్లలు, వృద్ధులలో వేడిని తట్టుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. కనుక వేసవిలో వీరికి ప్రత్యేక జాగ్రత్తలు అవసరం

ఎవరైనా వడదెబ్బకు గురైన వారిని వెంటనే నీడలో పడుకోబెట్టి... దుస్తులు వదులు చేయాలి. రక్తనాళాలు కుంచించుకుపోకుండా కాపాడవచ్చు. అందుబాటులో ఐస్ ముక్కలు ఉంటే వెంటే మెడపై, గజ్జల్లో పెట్టాలి. తలపై చల్లని నీటితో తడిపిన వస్త్రాన్ని పెట్టాలి. ఎలక్ట్రాల్ పౌడర్ కలిపిన నీటిని కొంచెంకొంచెంగా తాగించాలి. ఇవన్నీ ఒక పక్క చేస్తూనే వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

# రెడ్ల పండుగకి ఇదే మా ఆత్మీయ స్వాగతం

రెడ్ల పండుగ (రెడ్ల ఆత్మీయ సమ్మేళనం)కి ఇదే మా ఆత్మీయ స్వాగతం రండి మన పండుగను విజయవంతం చేస్దాం..మన అందరిని ఒక్క చోట చేర్చే మన రెడ్ల పండుగ గురించి పూర్తిగా తెలుసుకోండి..

ఒకప్పుడు వ్యవసాయమే అందరికి జీవన ఆధారం.. కాలం మారింది.. అందరం పట్టణాల వైపు పరుగులు తీసాం.. ఇప్పుడు అందరికి చిన్నదో పెద్దదో వ్యాపారమే అందరికి జీవ ఆధారం అయ్యింది..




మరి వ్యాపారం అభివృద్ధి చెందాలి అంటే పరిచయాలు ఉండాలి.. మన అనుకున్న వారు అండగా నిలబడాలి.. ఒకరి ఒకరం తోడుగా అందరం కలిసి మన వ్యాపారాలు అభివృద్ధి చేసుకొని సంతోషంగా జీవించాలి అనేదే మా ఆశ..

కొన్ని వేల మంది కుటుంభాలతో సహా పాల్గొనబోతున్న మన పండుగ.. అందరు సరదాగ కుటుంభం తో సహ రావోచ్చును.. మన కమ్యునిటి లో అన్ని విభాగాల వారు ఒక్క చోట కలుస్తున్న శుభ సంధర్భం.. బిజి లైఫ్ లో ఒకరిని ఒకరం కలవడమే అరుదు అలాంటిది ఎక్కడెక్కడో ఉన్న రెడ్లు అందరం ఒక్క చోట కలవడం అంటే మరి పండుగే కదా..

మన రెడ్డి కమ్యునిటిలో వివిధ వ్యాపారాలు చేసే వారు అందరు స్టాల్స్ పెట్టుకుంటారు.. మీరు అన్ని స్టాల్స్ అనగా ఇంట్లో వాడే వస్తువులతో సహా, బట్టలు, బంగారం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్ ఇలా ఒక్కటేమిటి అన్ని స్టాల్స్ ఉంటాయి.. వాటిని సంధర్శించి మీకు కావల్సిన ప్రోడక్ట్స్ కొనుక్కోవచ్చును.. మిగతా వాటి వివరాలు తెలుసుకొనవచ్చును

మన రెడ్డి సోదలకి తక్కువ ధరలో ఇవ్వడానికి వివిధ స్టాల్స్ వారు వివిధ ఆఫర్స్ తో మీ ముందుకు వస్తున్నారు. ఈఅవకాశాన్ని మీరు ఉపయోగించు కోవచ్చును

మన రెడ్డి జాతి పెద్దలు మంత్రులు, ఎం.ఎల్.ఏ లు, పెద్ద బిజినెస్ మ్యాన్స్, సిని ప్రముఖులు మరియు అన్ని సంఘ నాయకులు వస్తున్నారు..

అందరిని ఆహ్లదపరచడానికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు (ఫ్యాషన్ షోలు,అవార్డ్స్, డ్యాన్స్ లు, పాటలు) ఇలా చాలా ఏర్పాటు చేయడం జరిగినది. హెల్త్ క్యాంపులు.. ఉద్యోగ మేళ.. తదితర అన్ని కార్యక్రమాలు ఉన్నాయి.. అందరు ఆహ్వానితులే.. ఈ మన రెడ్ల పండుగకి ఏలాంటి ప్రవేశ రుసుము లేదు.. అందరికి ఉచితం. తేది: **29** ఎప్రిల్ **2022**, వేదిక: కే.బి.ఆర్ కన్వెన్షన్, మన్సురాబాద్, ఎల్.బి.నగర్, హైదరాబాద్.రండి మన పండుగని విజయవంతం చేద్దాం.

**ఆత్మీయ ఆహ్వానం పలుకుతున్న వారు ... " రెడ్డి బిజినెస్ నెట్‌వర్క్ " కే.వీ రెడ్డి గారు**

# జయము.... జయహో.... "రెడ్డి జాగృతి"




**" రాజ్యాంగం...ప్రతి ఒక్కరిని సమాన హక్కులు అందించాలి. లౌకిక రాజ్యం అని గర్వంగా చెప్పుకున్న ప్రవేశికలో ఉన్న పదాలలో ఆచరణీయతలో ఉన్నప్పుడే అది ప్రజారాజ్యాంగం అవుతుంది. లేనప్పుడు అది కేవలం వర్గరాజ్యాంగంలాగానే మిగిలిపోతుంది".**

తరతరాలుగా అగ్రకులాల పేరిట ప్రభుత్వ పథకాలకు, రాయితీలకు దూరం చేస్తూ... కనీసం గంజికి దిక్కు లేని రెడ్లను సంక్షేమ పథకాలకు దూరం చేస్తూ... బెంజిలో తిరిగే వారికి రాయితీలు అందించి అక్కున చేర్చుకుంటే, కులం పేరుతో కాకుండా ఆర్థిక పరిస్థితుల ఆధారంగా రిజర్వేషన్లు, ప్రభుత్వ పథకాలు రాయితీలు అమలు జరిగినప్పుడే సరియైన న్యాయం జరుగుతుంది.

రెడ్డి అనేది ఒక సామాజిక బాధ్యత. పూర్వపు రోజులలో రెడ్డి గ్రామం అనే కుటుంబానికి రెడ్డి అనేవాడు పెద్దగా ఉంటూ, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయమే ప్రధాన ఆధారంగా వృత్తి చేసుకుంటూ, ఎన్నో కులాలను, మతాలను మరియు వర్గాలను ఒక గొడుగు కింద చేర్చి, భిన్నత్వంలో ఏకత్వం చాటాడు.

ఆపదకాలంలో సాయం కోసం రెడ్డి అని పిలిస్తే రెడీ అనేవాడు రెడ్డి. ఒకనాటి చారిత్రక సామ్రాజ్యాలకు, నేటి పరిపాలన విధానానికి మధ్య వారధిగా, బ్రిటీష్ సామ్రాజ్యంలో ట్యాక్స్ కలెక్టర్ గా , నైజాం రాజ్యంలో పాలకుడిగా , అపరభగీరధుడిగా, రైతునేస్తంగా పూజలందుకున్న ఎందరో మహోన్నతులు,

ఎన్నోరంగాలలో అలుపెరగని సేవను మన భారత దేశానికి అందించిన ఘనత మన రెడ్డి జాతిది. డొక్కల కరువులో కూడా వందలాది మందికి ధారాళంగా అన్నదానం చేసిన బుడ్డా వెంగళరెడ్డిని చరిత్ర కీర్తించక మానదు.

ప్రతి ఒక వర్గాన్ని ఆదరించి అక్కున చేర్చుకున్న మనం...రాజ్యాంగ వివక్ష కారణంగా మన కోల్పోయిన హక్కుల కోసం, సంక్షేమం కోసం పోరాడవలసిన అవసరం ఏర్పడింది. ప్రభుత్వం దృష్టిలో, రాజ్యాంగం దృష్టిలో అందరూ సమానమే అని చెప్తూనే అగ్రవర్ణం ముద్రవేసి, సంక్షేమం నుండి ఆమడ దూరంలో పెట్టి, అధ్వాన్నమైన పరిస్థితికి తెచ్చారు. ఇంకా మనం గొంతు విప్పకుండా ఇలాగే చోధ్యం చూస్తూ కూర్చుంటే... గత చరిత్ర ఘనం...మరి వర్తమానం ప్రశ్నార్థకం...భవిష్యత్తు అంధకారం.

సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, గణతంత్ర రాజ్యం...అని ప్రవేశికలో చాటుకుంటూ...వెనకబాటు కారణం చూపించి, 70 సంవత్సరాలుగా ప్రభుత్వం సకల సౌకర్యాలతో కొన్ని వర్గాలను చూస్తూ, వాటి పోషణ నిమిత్తం కావలసిన ధనం సంపాదించి పెట్టడానికే అగ్రవర్ణాలు అనే రీతిలో, ప్రవేశ పరిక్ష నుండి మొదలు ఉద్యోగంలో పదోన్నతుల దాకా, మన సమాధులపై వారికి పట్టుపరుపులు వేసి సేద తీరుస్తున్నాయి.

నిరాదరణకు గురై, వివక్షలో మగ్గిన వర్గాలకు ఖచ్చితంగా ప్రత్యేక రాయితీలు, పథకాలు అమలు చేయాలి. వారి వర్గ ఉన్నతికి తోడ్పాటు అందించాలి... దీనిని ఎవ్వరూ ఆక్షేపించరు. కానీ, అదే సాకుగా గత 70 సం॥లుగా ఎటువంటి సమీక్ష లేకుండా కొనసాగిస్తుంది. 10 సం॥లకి ఒకసారి ఈ రిజర్వేషన్‌లపై సమీక్ష జరిగి, వారి ఉన్నతి ఆధారంగా రాయితీల కల్పనలో మార్పుతేవాలి. కానీ... జరుగుతున్నది ఏంటి...?

రాజ్యాంగం వివక్షతో మనము కోల్పోతున్న హక్కుల కోసం , సంక్షేమం కోసం చిత్తశుద్ధి, పట్టుదల, నిరంతరం పోరాడటానికి విశిష్టమైన ఆలోచన, ఆచరణ దృడసంకల్పం కలిగి మన లక్ష్యాన్ని సాధించటానికి ఒక వేదిక ఉండాలనే ఆలోచనకు కార్యరూపమే మన రెడ్డి జాగృతి.

రెడ్డిజాతి సంక్షేమం కోసం మూలం నుండి మార్పు రావాలంటే, వ్యవసాయం చేస్తూ అప్పులపాలై, మెడకి ఉరితాడుతో అలంకరించుకుంటున్న మన రైతుల స్థితిగతులను మొదలుకొని, ఉద్యోగం, ఉపాధి అవకాశాలలో ఎలాంటి అవకాశాలు లేక, ఎండమావులై ఊరిస్తూ, చివరకి నిరాశ మధ్య మసులుతున్న యువత వరకు వివిధ స్థాయిలలో మార్పు రావాలి.

దీని కోసం ఏ సేవాసంస్థ వల్లనో, కొంత మొత్తం నిధులతోనో సాధ్యం కాదు. వేల కోట్ల నిధులు అవసరం అవుతాయి , మనము సంక్షేమ సంఘాల తో ఆ లక్ష్యాన్ని సాధించలేము, కావున ఆ నిధులను సాధించుకొనుటకు ఐక్యతతో పోరాడి, ప్రభుత్వం మెడలు వంచైనా సరే సాధించాలి. అందువల్లనే, ఒక పటిష్టమైన వేదిక ఏర్పాటు కోసం విశాలమైన భావంతోనే, ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా, రెడ్డి హక్కుల సాధన ఉద్యమమే ద్యేయంగా, రెడ్డి రిజర్వేషన్స్ , రెడ్డి కార్పొరేషన్ , సంక్షేమం , హక్కుల సాధనే లక్ష్యం గా, ఎలాంటి స్వార్ధము , లాభాపేక్ష , సంకుచిత భావాలూ లేకుండా పూర్తిగా పార్గదర్శకంగా మన హక్కుల సాధనకోసం, విశ్వవ్యాప్తంగా రెడ్డి ఐక్యత కోసం ఏర్పాటు చేసిన వేదికే రెడ్డి జాగృతి.

ప్రతీ అంశాన్ని, ప్రతీ రెడ్డి పరిస్థితిని, యువతీ, యువకుల సాధక బాధకాలను అధ్యయనం చేసిన , విద్యావంతులు , ప్రముఖుల ఆలోచనలతో ఏర్పాటు చేసిన వేదిక రెడ్డి జాగృతి. ఈ వేదిక ఏ ఒక్కరికో సొంతం కాదు. మీ గొంతుకై ప్రతిధ్వనిస్తుంది. అందరూ తన, మన, చిన్న,పెద్ద  అనే బేధాలు వదిలేసి,  విశ్వవ్యాప్తంగా ఒకే వేదికకి నాయకత్వం వహించడానికి ముందుకు కదలండి. సమిష్టి నాయకత్వంలో పోరాటం చేయడానికి విద్యార్థులు, యువతీ యువకులు, రైతులు సిద్ధంగా ఉన్నారు.

ఇప్పటికే గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి దాకా రెడ్డి హక్కుల సంక్షేమం కోసం పోరాడే ఎన్నో వేదికలు ఉన్నా సరే, సంక్షేమ సాధనలో ఒక్కటై ముందడుగు వేసి, మన బాధలు ముక్తకంఠంతో వినిపించలేక పోయాయి. ఈ పోరాటం నీది, నాది కాదు, మన అందరిది , మనం వేసే ప్రతీ ఒక అడుగు ఎన్నో జీవితాలకు వెలుగునిస్తుంది. అనే ఆశయాన్ని ఊతంగా చేసుకొని ఏర్పాటైన వేదిక ఈ రెడ్డి జాగృతి.

ప్రభుత్వం చేసే ప్రతి చట్టం ఏదో ఒక వర్గానికి చుట్టంగా మారుతూ, మన అస్థిత్వానికి ప్రశ్నార్థకంగానే మారుతుంది. ఇది మన జీవితం. మన తాతలు... తండ్రులు మౌనంగా భరించారు. ఉన్నంతలో సర్ధుకొని రెడ్డిగారి కిరీటం కిందనే బ్రతుకులీడ్చాం... భరించినందుకే మన జీవితం ఇలా తగలడింది.

మనమూ భరిస్తే రేపటితరం మాట్లాడటానికి కూడా అర్హత కోల్పోతారు. మౌనం కాదు, కావాల్సింది పోరాటం.. సిద్ధాంతం కాదు ఉద్యమం కావాలి. మన సమస్యకు పరిష్కారం పోరాటమే. గ్రామీణ వ్యవస్థలో అందరిని ఆదరించాం... అందరిని అక్కున చేర్చుకున్నాం... పాలకులను చేశారు ప్రజలు... నమ్మి అప్పగించిన బాధ్యత కోసం సొంత ఆస్తులను కరిగించి, గ్రామాభివృద్ధి చేసిన వారు లేకపోలేదు.

వ్యవసాయం కోసం ప్రభుత్వం ప్రకటించే ఏ పథకంలోనైనా...మనకు అదే అన్యాయం జరుగుతుంది. సమాజంలో కొందరు ఆస్థిపాస్తులు కూడ గట్టుకున్న రెడ్డిలను చూసి, కొందరు నాయకులను చూసి, రెడ్లు ఆర్థికంగా బాగున్నారనే భ్రమలో ఉన్నారు.

రెడ్డి జాగృతి నిర్వహించిన రెడ్డి భరోసా యాత్రలో మనకు కనిపించే ఈ నిజానికి ఆవలవైపు, పూటకి గతిలేక, బ్రతుకు తెరువు కోసం చెన్న చిన్న పనులు చేస్తూ, పట్నంలో వైద్యం కరువై ప్రాణాలు వదిలిన గాధలెన్నో, ఇదిగాక, కనీస వైద్యం కోసం సాయం కోసం,



పూట తిండికి లేక చేయి చాచడానికి అభిమానం అడ్డొచ్చి గాలిలో కలిసిన రెడ్డి బంధువుల ప్రాణాలెన్నో.. సాక్ష్యాలుగా ఉన్నాయి.

ఇంతటి అధ్వాన్నమైన పరిస్థితులు ఎదురౌతున్నా కూడా...ప్రభుత్వం కళ్లు తెరచి సంక్షేమం కోసం ఎంతో కొంత చేస్తుంది అని మాత్రమే ఆలోచిస్తూ కూర్చుంటే, ఏ మాత్రం పరిస్థితులలో మార్పురాదు. మనదైన గొంతుకను దిక్కులు పిక్కటిల్లేలా చెప్పడానికి మనకంటూ ఉన్న వేదిక రెడ్డి జాగృతి...

ఇది మన తరపున మాట్లాడుతుంది తప్ప మరే రాజకీయ శక్తుల మోచేతి నీళ్లు తాగి, మత్తుగా నిద్ర తూగదు. ప్రతి రెడ్డి బిడ్డ జన్మత: ప్రతి సభ్యుడు వీఐపీయే. వివిధ రంగాలలో అనుభవజ్ఞులైన ఎందరో యువతకు మార్గదర్శకం చేయడానికి ఇక్కడ ఉన్నారు.

మనం చేయాల్సిందల్లా... వారి అనుభవాలను క్రోడీకరించు కుంటూ యువ శక్తిని మేల్కొలిపి లక్ష్యసాధన దిశగా ముందడుగులు వేయడమే. జులై 01, 2015న రెడ్డి జాగృతి ఆవిర్భావం జరిగింది. అంతకు ముందు కూడా పేదరెడ్ల సంక్షేమం కోసం ఫేస్‌బుక్ వేదికగా తన బలమైన గొంతుక వినిపిస్తున్నా కూడా, పూర్తిస్థాయి రెడ్డి ఆర్గనైజేషన్‌గా రెడ్డి జాగృతి తొలిఅడుగులు మొదలు పెట్టి ఉద్యమ దిశలో తనదైన ముద్రతో కొనసాగుతుంది.

రెడ్డి జాగృతి ఆశయాలు ప్రతి స్థాయిలో ఉన్న రెడ్డి బిడ్డల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి ఉద్దేశించబడినవి. అంతే కాకుండా చారిత్రకంగా మనం గమనించినట్లయితే, ఎందరో రెడ్డి మహోన్నతులు ఉన్నప్పటికి భవిష్యత్తు తరాలకు మన రెడ్ల చరిత్ర తక్కువగానే లభ్యం అవుతుందని చెప్పాలి.

కానీ, చారిత్రక విషయాలను తెలియజేస్తూ... ప్రస్తుత పరిస్థితులను బేరీజు వేసుకుంటూ... భవిష్యత్తును ఉజ్వలంగా మార్చడానికి బంగారు బాటలు వేసే దిశగా రెడ్డి జాగృతి ముందడుగులు వేస్తుంది.

## రెడ్డి జాగృతి ఆశయాలు

**❋ విద్యా – ఉద్యోగ అవకాశాల్లో రెడ్డి విద్యార్థులకు రిజర్వేషన్స్ కల్పించాలి. ❋ రెడ్డి యువతకు స్వయం ఉపాధి – సహకార రంగాలలో ప్రభుత్వ చేయూత అందించాలి.❋ రెడ్డి విద్యార్థులకు కూడా ప్రత్యేక గురుకులాలు – స్టడీ సర్కిళ్ళు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి.❋ పేద రెడ్డి విద్యార్థులకు పూర్తి స్థాయి ఫీజు రియంబర్స్‌మెంట్ వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ❋ రెడ్డి విద్యార్థులకు ప్రవేశ పరీక్షలలో కటాఫ్ మార్కులు, వయో పరిమితి తేడాలను తగ్గించాలి.❋ అందరితో సమానంగా రైతు సంక్షేమం – ఆరోగ్యపథకాల సమాన వర్తింపు కలగజేయాలి. ❋ పేద రెడ్లకు చేయూతనిచ్చేందుకు ప్రత్యేక నిధులతో రెడ్డి కార్పోరేషన్ ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. ❋ వ్యవసాయాన్నే నమ్ముకున్న 60 సంవత్సరాలు నిండిన ప్రతీ రైతు బిడ్డకు "అన్నదాత" పేరుతో నెలకు 5000 రూపాయల గౌరవ పింఛను మంజూరు చేయాలి. ❋ వ్యవసాయం చేస్తున్న సమయంలో పొలంబాటలో ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వమే చెల్లించాలి. ❋ పేద రెడ్డి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు కావలసిన " విదేశీ విద్యా నిధి "పేరుతో ప్రభుత్వమే అందజేసి, విద్యార్థుల చదువులకు సహకరించాలి. ❋ వ్యవసాయానికి, ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి, రైతులకు వ్యవసాయానికి అనువు గాని కాలంలో ఉపాధి అందేవిధంగా చర్యలు తీసుకోవాలి. ❋**

# రెడ్డి తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకుడు చల్లా వంశీ చంద్ రెడ్డి

చల్లా వంశీ చంద్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకుడు. ఆయన 2014 ఎన్నికల్లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎంఎల్ఏగా గెలిచాడు. అంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నాడు.

వంశీ చంద్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా, సేరి అప్పారెడ్డిపల్లి గ్రామంలో చల్లా రాంరెడ్డి, శోభారాణి దంపతులకు జన్మించాడు. ఈయన తండ్రి ప్రభుత్వ ఉద్యోగి, తల్లి గృహిణి. విద్యార్థి దశ నుండే రాజకీయాలపై ఉన్న ఆసక్తితో వంశీచంద్ రెడ్డి రాజకీయాల్లో వచ్చాడు.

కాంగ్రెస్ పార్టీలో చేరి అంచెలంచెలుగా ఎదిగిన వంశీచంద్ రెడ్డి ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శిగా, 2006 2010 ఎన్.ఎస్. యూ.ఐ రాష్ట అధ్యక్షుడిగా, 2012-14 లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడు. 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తల్లోజు ఆచారిపై 78 ఓట్ల స్వల్ప తేడాతో గెలుపొంది, తొలిసారిగా తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టాడు.




2018 ఆగష్టులో ఆయన సేవలకు గుర్తింపునిచ్చి ఏఐసీసీ కార్యదర్శిగా నియమించింది. 2018లో తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి జైపాల్ యాదవ్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యాడు.

2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓడిపోయాడు.

చల్లా వంశీచంద్ రెడ్డి ప్రస్తుతం ఏఐసీసీ కార్యదర్శి హోదాలో మహారాష్ట్ర పార్టీ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నాడు. తెలంగాణ కాంగ్రెస్ యువనేతకి భారీ ప్రమోషన్ దక్కింది. ఏఐసీసీ కార్యకర్త, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు చూస్తున్న వంశీచంద్ రెడ్డికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కి సహాయకుడిగా నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. వంశీచంద్ రెడ్డి 2014లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. వేణుగోపాల్ సహాయకుడిగా, జాతీయ స్థాయిలో పార్టీ సంస్థాగత వ్యవహారాల బాధ్యతలను నిర్వహిస్తున్నాడు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన శేరి సుభాష్‌రెడ్డి

**మంజీర నది ఒడ్డున శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఐదు రోజుల పాటు సహస్ర చండీయాగం ఘనంగా జరిగిందని సిఎం రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు.**

చండీ మహా యాగం విజయవంతమైన సందర్భంగా ఎంపి జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పురస్కరించుకొని తన వ్యవసాయ క్షేత్రంలో శేరి లక్ష్మి,సుభాష్ రెడ్డి దంపతులు పారిజాతం మొక్కలను నాటారు.



లోకకల్యాణార్థం నిర్వహించిన చండీ మహా యాగంలో వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారన్నారు. పచ్చటి ప్రకృతి చండీ మాత కు అత్యంత ప్రీతిపాత్రమైన విషయమన్నారు.

మొక్కలను మహావృక్షాలు గా మార్చి అమ్మ వారి దయకు పాత్రులు అయ్యేవిధంగా ప్రతి ఒక్కరు అవకాశమున్న చోట మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కాలుష్య నివారణకు చెట్ల పెంపకం ఎంతగానో దోహదపడుతుందని సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. తద్వారా మానవాళి మనుగడ నిరంతరం సుఖ సంతోషాలతో కొనసాగు తుందని వివరించారు.

# యూఎస్ఏ ఓపెన్ అంతర్జాతీయ కరాటే టోర్నీలో కార్తీక్ రెడ్డికి స్వర్ణం




**యూఎస్ఏ ఓపెన్ అంతర్జాతీయ కరాటే టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ కుర్రాడు ఎ.కార్తీక్ రెడ్డి స్వర్ణ పతకం సాధించాడు.**

**అమెరికాలో జరిగిన ఈ టోర్నీలో తిరుపతికి చెందిన కార్తీక్ అండర్13 బాలుర కుమిటే టీమ్ విభాగంలో పసిడి పతకాన్ని నెగ్గాడు. 40 దేశాల నుంచి 300కు పైగా క్రీడాకారులు ఈ టోర్నీలో పాల్గొన్నారు.**

# మిన్నంటిన "జైరెడ్డి" నినాదాలు

డిసెంబర్ 27, 2016 సైలెంట్‌గా తనపని తాను చేసుకుంటూ, తన కుటుంబం ఖర్చుల వరకు ఆలోచించి లెక్కలు రాసుకొని, పొదుపుతో బ్రతుకుతున్న రెడ్డి...ఇన్నాళుగా తనలో దాచుకున్న వేదనను, తన వారికి అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలను గురించి, అట్టుడికి పోయిన అగ్ని పర్వతం విస్ఫోటనం జరిగితే...ఇలాగే ఉంటుంది అని తెలిసొచ్చిన రోజు.

ఇందిరాపార్క్ వద్ద ఉదయం మొదలైన "జై రెడ్డి" నినాదాలు...ఆ రోజు వరకు మంత్రివర్యులను కలిసి వినతిపత్రాలు సమర్పించడం...సైలెంట్‌గా వెళ్లి మళ్లీ తమ రోజువారి పనులలో నిమగ్నమయ్యే రెడ్డి బిడ్డలనే చూసిన అనుభవంతో ఉన్న అధికారాల మధ్య మన నినాదాలు చెవులకు సోకలేదు.

మద్యాహ్న సమయం వరకు నినాదాలు, ర్యాలీ వరకు మాత్రమే ప్రశాంతత చూసి, న్యూస్‌పేపర్ కవరేజ్ కోసం చేసే ధర్నాలనే తక్కువ అంచనాల మధ్య... పోలీసుల పహారాలతో, ముళ్లకంచెల బార్డర్‌తో ఆపేయవచ్చు అనుకున్నంత ప్రశాంతంగానే సాగింది.

కానీ, కొద్ది కొద్దిగా తీవ్రస్థాయికి చేరుకుంటుందని తెలిసి, అసెంబ్లీ ముట్టడి కోసం కెరటం ముంచుకు రాబోతుంది అనే సూచనలు అందడంతో పోలీస్‌లు అలర్ట్ అయి...ఫినిషింగ్ ముళ్ల తీగకు ఇవతల వరకు వలయంలా నిలిచారు. అసెంబ్లీ రూట్ బ్లాక్ చేస్తున్నట్లు జై రెడ్డి నినాదాలతో పాటు మాకు కావాలి రిజర్వేషన్లు... మాకు సంక్షేమ పథకాలు అందించాలని...నినాదాలు చేస్తూ, రెడ్డి యువనాయకుల సారథ్యంలో అసెంబ్లీ ముట్టడికి కదిలిన రెడ్డి కొదమ సింహాలను నిలువరించడానికి శతవిధాల ప్రయత్నాలు జరిగాయి.

ఇది ఒక కదలిక...ఇక ముందు మమ్ముల్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండమన్నట్లుగా ఇచ్చే ఒక అల్టిమేటం... ఇక ముందు ఎన్నో రెట్ల మహోన్నత శక్తిగా కదిలిరానున్నామని తెలియజేయడానికి ఈ అసెంబ్లీ ముట్టడి ఒక సూచన మాత్రమే...పోలీసులు లాఠీలు ఝులిపించారు ...అడ్డుపడ్డారు...అడ్డుకున్నారు.

అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నిస్తున్న రెడ్డి బిడ్డలను పట్టి వ్యాన్‌లోకి ఎక్కించారు...అయినా, నినాదాలను ఆపలేక



పోయారు.

మొత్తం అసెంబ్లీ ముట్టడిలో పాల్గొన్న నాయకులను, రెడ్డి యువకిశోరాలను రెండు గ్రూపులుగా విడగొట్టి, ఒక బృందాన్ని గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు, మరో బృందాన్ని నాంపల్లి స్టేషన్‌కి తరలించారు. అయినా, సరే స్థలం మారిందే కానీ, నినాదాల హోరు అణచలేక పోయారు.

ఇంతకాలం మన మౌనాన్ని, మానవత్వాన్ని మన తెలియనితనంగా, అమాయకత్వంగా భావించిన వారందరికి, ఈ అసెంబ్లీ ముట్టడి వార్తా కథనాలతో, పోరాటానికి సిద్ధం కావలసిన సమయం వచ్చిందని సంకేతం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బుట్టెంగారి మాధవ రెడ్డి మాట్లాడుతూ...రెడ్డి కులస్తులలోని నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ కార్యక్రమాలలో ఎటువంటి లబ్ధి చేకూరక అందరి నిర్లక్ష్యానికి గురవుతూ ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు.

రెడ్డిల్లోని నిరుపేదలను గుర్తించి, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో పిట్ట శ్రీనివాస రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, కరుణాకర్‌తో పాటు రెడ్డి జాగృతి ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ●



# సమసమాజమా నువ్వెక్కడా?

రెడ్లు ధనవంతులు.... సామాజిక బలవంతులు... అంటూ ఏ కొందరినో చూసి కథనాలు రాయడం సులువు. ఆ కొందరు అన్ని వర్గాల్లో ఉన్నారు. చదువులు....ఉద్యోగాలు....రాజకీయాల్లో పదవులు .... సామాజిక సమీకరణాల ప్రకారం కేటాయిస్తున్న చీకటి వ్యవస్థలో మనం బతుకుతున్నాం.

అంబేద్కర్ గారు రాజ్యాంగం రాసిన సమయంలో అగ్రవర్ణాల్లో పేదలు లేరా ? లేదా అగ్రవర్ణాల పేదలను అయన పట్టించుకోలేదా? అస్సలు అగ్రవర్ణాలు అంటే ఎవ్వరు?



రోడ్డు పక్కన చెరుకు రసం బండి నడుపుతున్న వ్యక్తి మొగుల్ రెడ్డి బసిరెడ్డి. ఇతడు ధనవంతుడా? అగ్రవర్ణం జాబితాలో ఉన్నందున ఆర్థిక వెనకబాటు తనం ఇతడికి వర్తించదా?

సమసమాజం అంటారు. పెండ్లిళ్ల వద్ద మాత్రమే సమసమాజమా? ఇట్లాంటి పేదలకి రిజర్వేషన్ ఇచ్చేవద్ద సమసమాజం లేదా ? ఒకప్పుడు అనివార్యంగా దయనీయమైన పరిస్థితులు ఉన్నాయి. ఇప్పుడా పరిస్థితి లేదు. ధనిక / పేద ఈ రెండు వర్గాలనే గుర్తించే వ్యవస్థ రావాలి. కులాల ప్రకారం రిజర్వేషన్ ఉన్నంతకాలం ఈ దేశం అభివృద్ధి చెందుతున్న దేశమే

Happy Birth Day

# రాజకీయ నాయకుడు, విద్యావేత్త సుంకి రాజేందర్ రెడ్డి



సుంకి రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు, విద్యావేత్త. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున నారాయణపేట శాసనసభ నియోజకవర్గం శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. వివిధ కళాశాలలు స్థాపించాడు.

రాజేందర్ రెడ్డి 1964, మే 6న రాజేశ్వర్ రెడ్డి–యశోధర దంపతులకు తెలంగాణ రాష్ట్రం, మహబూబ్ నగర్ జిల్లా, కోయిలకొండ మండలంలోని సేరివెంకటాపూర్ గ్రామంలో జన్మించాడు. తండ్రి రాజేశ్వర్‌రెడ్డి జనసంఘ్ పార్టీ నాయకుడిగా పనిచేశాడు.

1973, 1978లో రెండుసార్లు మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయాడు. రాజేందర్ రెడ్డి కర్ణాటక రాష్ట్రం, గుల్బర్గా యూనివర్సిటీ పరిధిలోని రాయచూర్ వి.వెల్.సి.పి. కళాశాల నుండి 1996లో ఎంఫార్మసీ పూర్తిచేశాడు. %ళి2ఠ% రాజేందర్ రెడ్డికి ఇద్దరు అన్నలు (విజయభాస్కర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి), ఒక అక్క (శ్రీలత).

నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండలం, బైరంపురం గ్రామానికి చెందిన డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి కుమార్తె స్వాతిరెడ్డితో 1994లో రాజేందర్ రెడ్డి వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు (అమృతరెడ్డి), ఒక కుమార్తె (నందికారెడ్డి) ఉన్నారు.

బీ ఫార్మసీ తరువాత హైదరాబాద్‌లోని ఎస్ఎల్ఎన్ కంపెనీలో రూ.350కు నైట్‌డ్యూటీ చేశాడు. 1986 డిసెంబరు 15న బెంగళూరుకు వెళ్ళాడు.

చిగ్‌బలాపూర్ ఫార్మ కంపెనీలో అధ్యాపకుడిగా చేరి, రెండేళ్ల పాటు ప్రిన్సిపల్‌గా పని చేశాడు. ఒక రూరల్ కాలేజీ ఆఫ్ ఫార్మసీని లీజుకు చేసుకుని ఐదేళు నడిపి, షాపూర్‌లో ఎంఫార్మసీ కాలేజీ, రాయచూర్‌లో బిఫార్మసీ ఏర్పాటుచేసి మెడికల్ కాలేజీ పెట్టాడు.

తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ జీవితం ప్రారంభించిన రాజేందర్ రెడ్డి, 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి కె. శివకుమార్ రెడ్డి పై 2270 ఓట్ల మెజారిటీ తో గెలుపొందాడు. 2016 ఫిబ్రవరిలో టిఆర్ఎస్

పార్టీలో చేరాడు. %శ్రీ4రి% 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా పోటీచేసి బిఎల్ఎఫ్ పార్టీ అభ్యర్థి కె. శివకుమార్ పై 15,187 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. ఎస్. రాజేందర్ రెడ్డి 26 జనవరి 2022న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడిగా నియమితుడయ్యాడు.

కలలు అందరూ కంటారు. కానీ వాటిని సాకారం చేసుకునే వారు కొంతమందే ఉంటారు. అనుకున్నది సాధించాలంటే కష్టపడక తప్పదు. లక్ష్య సాధనలో ఎదురయ్యే అవాంతరాలను అధిగమిస్తేనే అనుకున్నది సాధిస్తారు. సక్సెస్ అంటే షార్ట్‌కట్ కాదు..

లక్ష్యం దరి చేరాలంటే ముళ్లబాటన నడవక తప్పదు. కష్టపడితేనే జీవితంలో అనుకున్నది సాధించగలం అనే సిద్ధాంతాన్ని నమ్మారాయన. రూ.350 వేతనంతో జీవితం ప్రారంభించిన ఆయన ప్రస్తుతం 2 వేలకు పైగా మందికి ఉపాధి కల్పించేస్థాయికి ఎదిగారు.

నవోదయ ట్రస్టు ఏర్పాటు చేసి మెడికల్ కాలేజీలు.. విద్యాసంస్థలను నెలకొల్పారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన కలిగిన ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. సాధారణ కుటుంబంలో జన్మించి.. వేలాది మందికి ఆదర్శంగా నిలిచిన నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డితో ఒక ప్రముఖ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో...తమ మనోగతాన్ని పంచుకున్నారు.

మాది మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలం శేరివెంకటాపురం గ్రామం. తండ్రి సుంకి రాజేశ్వర్‌రెడ్డి తల్లి యశోధరారెడ్డి. మేం ముగ్గురం అన్నదమ్ములం. ఓ అక్క. అక్క శ్రీలత, బావ వెంకట్‌రెడ్డి. అన్న విజయభాస్కర్‌రెడ్డి చనిపోయారు. మరో అన్న రవీందర్‌రెడ్డి వ్యాపారవేత్త. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం భైరంపురంనకు చెందిన డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి కుమార్తె స్వాతిరెడ్డితో 1994లో వివాహమైంది.

మా కుమార్తె నందికారెడ్డి జిందాల్ గ్లోబల్ లా యూనివర్సిటీలో చదువు పూర్తి చేసుకుని ప్రస్తుతం రాయచూర్‌లో ఉన్న నవోదయ సెంట్రల్ స్కూల్‌లో అడ్మినిస్ట్రేటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. కుమారుడు అమృతరెడ్డి నవోదయ మెడికల్ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.

మా నాన్న రాజేశ్వర్‌రెడ్డి జనసంఘ్ పార్టీ నాయకుడు. ఎల్‌కే అద్వానీ, వాజ్‌పేయి, వెంకయ్యనాయుడు, బంగారు లక్ష్మణ్, బండారు దత్తాత్రేయ వంటి బీజేపీ సీనియర్లతో సత్సంబంధాలు ఉన్నాయి.

పార్టీ అభీష్టం మేరకు 1973, 1978లో రెండు పర్యాయాలు మహబూబ్‌నగర్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రజాసేవ చేయాలన్న నాన్న తపన నన్ను రాజకీయాల్లోకి వచ్చేలా ప్రేరేపించింది.

ప్రజల ఆదరణ, తల్లిదండ్రుల ఆశీర్వాదం, అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల అండదండలతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచా. నా చదువు మహబూబ్‌నగర్, రాయచూర్‌లో సాగింది. ఎస్సెస్సీ వరకు మహబూబ్‌నగర్‌లోని ఎంబీసీ స్కూల్ చదివా. పీయూసీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ రాయచూర్‌లో పూర్తయింది.

స్కూల్‌లో నేను అబౌ యావరేజ్ స్టూడెంట్‌ను. బీ ఫార్మసీ పూర్తయిన తర్వాత హైదరాబాద్‌లోని ఎస్ఎల్ఎన్ కంపెనీలో రూ.350కు నైట్‌డ్యూటీ చేశా. ఇలా నాలుగునెలలు పని చేశా. తర్వాత 1986 డిసెంబర్15న మా నాన్న వద్ద రూ.500 తీసుకుని బెంగళూరుకు వెళ్లా.

ఆ సమయంలో చిగ్‌బలాపూర్ ఫార్మ కంపెనీలో అధ్యాపకుడిగా చేరి.. రెండేళ్ల పాటు ప్రిన్సిపల్‌గా పని చేశా. అదే సమయంలో అక్కడ దేవనపల్లిలో మూతబడుతోన్న రూరల్ కాలేజీ ఆఫ్ ఫార్మసీని లీజుకు చేసుకుని ఐదేళ్లు నడిపా.

అదే సమయంలో రాయచూర్‌లో ఎం ఫార్మసీలో చేరా. లీజు పూర్తయిన తర్వాత షాపూర్‌లో ఎంఫార్మసీ కాలేజీ పెట్టాను. రాయచూర్‌లో బీం ఫార్మసీ ఏర్పాటు చేసి మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినా. ప్రస్తుతం నర్సరీ నుంచి పీజీ వరకు కాలేజీలు ఉన్నాయి.

రాయచూర్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు ఈ ప్రాంత ప్రజల కల. 2001లో రాయచూర్‌లో మెడికల్ ఏర్పాటుకు స్థలం కొన్న తర్వాత.. దాని నిర్మాణం కోసం నా వద్ద అవసరమైన డబ్బు లేదు. బెంగళూరులో బ్యాంకు నుంచి రూ.2.6కోట్ల అప్పు తీసుకున్న. కానీ కళాశాలలో అవసరమైన యంత్రాలు.

పరికరాల కొనుగోళ్ల కోసం మళ్లీ డబ్బు అవసరమైంది. మళ్లీ బ్యాంకు నుంచి రూ.2.5కోట్ల అప్పు చేసిన. దాంతో మిషనరీలు కొనుగోలు చేసిన మెడికల్ కాలేజీని సందర్శించిన తనిఖీ బృందం నిర్వహణకు అనుమతి ఇచ్చింది. ఆ సమయంలో కాలేజీలో బోధన, బోధనేతర సిబ్బందికి వేతనాలు, ఇతర ఖర్చులకు మళ్లీ డబ్బు అవసరం వచ్చింది. తర్వాత ఎక్కడా అప్పు చేయలేని స్థితిలో ఉన్న నా పరిస్థితి తెలుసుకున్న నా బాల్యమిత్రుడు విష్ణుమోహన్ నాకు రూ.కోటిన్నర ఇచ్చాడు. ఇలా బ్యాంకు అప్పు, విష్ణు ఇచ్చిన ప్రోత్సాహంతో మెడికల్ కాలేజీ ఏర్పాటు కల నెరవేరింది.

నా విజయం వెనక మా అమ్మ యశోధరారెడ్డి, నా భార్య స్వాతిరెడ్డి ఉన్నారు. నేను ఏ పని చేసినా.. నాకు ఏ ఆపదొచ్చినా ముందు అమ్మనే తలుచుకుంటా. నేను బీ ఫార్మసీ పూర్తి చేసిన తర్వాత మా చిన్నాన్నా, పెద్దనాన్న పిల్లలు.. నా స్నేహితులందరూ అమెరికాకు వెళ్లారు.

ఆ సమయంలో నేనూ అమెరికాకు వెళ్దామని నిర్ణయించుకున్నా. ఆ సమయంలో మా అమ్మ 'ఎందుకు రా అమెరికాకు.. బంగారం తింటావా? ఇక్కడే ఉండి ఏదైనా చేసుకోవచ్చు కాదా?' అని చెప్పింది.

అమ్మ మాట కాదనకుండా ఇక్కడే ఉండిపోయా. ఎం ఫార్మసీ చేశా. తర్వాత మెడికల్ కాలేజీ ఏర్పాటుకు సంబంధించిన అనుమతి కోసం మూడుసార్లు బృందాలు తనిఖీలు చేసినా అనుమతి రాలేదు.

అప్పుడు ఢిల్లీలో ఉన్న నేను ఫోన్లో అమ్మతో మాట్లాతే ఎంతో ధైర్యం చెప్పింది. ఆ ధైర్యంతోనే ముందుకెళ్లితే నాలుగోసారి అనుమతి లభించింది. ఇక నా భార్య స్వాతిరెడ్డి పాత్ర నా విజయం వెనక ఎంతో ఉంది. ఏప్రిల్ 2, 1994న నా వివాహం జరిగింది. 7న మేమిద్దరం హైదరాబాద్‌కు వెళ్లాం.

అదే రోజు ఆమెను హైదరాబాద్‌లో వదిలేసి మెడికల్ కాలేజీ పని నిమిత్తం పది రోజుల కోసం కేరళ వెళ్లాను. జూన్‌లో రాయచూర్‌లో ఇళ్లు కిరాయికి

తీసుకుని ఇక్కడికి తీసుకొచ్చా. నెలలో 20రోజులు బెంగళూరు, ఢిల్లీ, కేరళ వెళ్లేవాడిని. ఇప్పటికీ పలు సందర్భాల్లో బయటే ఉంటా. కానీ ఏనాడూ నా భార్య నన్ను ఎక్కడికి వెళ్తున్నారు? ఎందుకు వెళ్తున్నారు? అని ప్రశ్నించలేదు.

నేను జీవితంలో పడుతున్న కష్టాలు చూసి నాకు ధైర్యం చెప్పేది. ఇలాంటి భార్య దొరకడం నా అదృష్టం. అలాగే నా పిల్లలు కూడా నా పరిస్థితిని అర్థం చేసుకుని నన్ను ఇబ్బందిపెట్టేవారు కాదు.

ఎంతో ఆదరించిన రాయచూర్‌ను ఏదో చేయాలన్న తపన నాలో బలంగా ఉంది. అందుకే జిల్లాకేంద్రంలో 1,100 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్న.

మూడు పూటల ఉచిత ఆహార సదుపాయం అందుబాటులో ఉంది. ఇదే క్రమంలో సెంట్రల్ స్కూల్ ఏర్పాటు చేసి బెంగళూరులో రూ.6 లక్షల విలువ చేసే విద్యను రూ.37వేలకే అందిస్తున్న.

ఏ పని కోసం ఎక్కడికి వెళ్లినా స్వాతికి ఉన్నది ఉన్నట్లు చెప్పేవాడిని. ఆమె నన్ను నమ్మేది. ఇదే అలవాటు నా భార్య, మా పిల్లలకు వచ్చింది. వారూ అసలు అబద్ధమాడరు. అలాగే నవోదయ విద్యాసంస్థలో పని చేసే ఓ ఉద్యోగి అబద్ధం చెప్పరు. ఎవరైనా చెప్పినట్లు నిరూపిస్తే వారిని ఉద్యోగం నుంచి తీసేస్తా.

కోయిల్‌కొండ మండలంలోని అన్ని గ్రామాలు సాగునీరు లేక ఇబ్బందులు పడేవారు. మండల ప్రజలకు నీళ్లు ఇస్తేనే రాజకీయాల్లోకి వస్తానని చెప్పాను. దానికి చంద్రబాబు ఒప్పుకోవడంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చా. 2014లో తొలిసారిగా పోటీ చేసిన నేను టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాను. కానీ తెలంగాణలో టీడీపీ ప్రాభావం కోల్పోతుండడంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం టీఆర్ఎస్‌లో చేరాను.

విద్యావేత్తగా.. ఎమ్మెల్యేగా ఆయా వర్గాలకు సేవ చేస్తున్న నాలో వ్యవసాయం చేయాలనే కోరిక ఉంది. పదవీ విరమణ 55ఏళ్లకు అనుకున్నా.. ఆ తర్వాత వ్యవసాయం చేయాలని ఉంది. అందుకోసం రాయచూర్‌లో కృష్ణాఒడ్డున, కోయిల్‌కొండ మండలం శేరివెంకటాపురంలో మాకు వ్యవసాయ భూమి ఉంది.

## వానాకాలం పంట రైతుల ఇష్టం

వానాకాలంలో ఏ పంట వేసుకోవాలనేది రైతుల ఇష్టమని, ఎలాంటి ఆంక్షలు ఉండవని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

కొందరు స్వార్థపరులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మంత్రి విమర్శించారు. కొందరు రైతులు మాత్రం ప్రభుత్వ సూచనలను అర్థం చేసుకుని ఇతర పంటల సాగు చేస్తున్నారని పేర్కొన్నారు.

రైతు పంటతో మార్కెట్‌కు వెళ్లకుండా, కల్లం వద్దకే మార్కెట్ వెళ్లాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. వరిసాగుపై చేసే సూచనలు ఆంక్షలు కాదని, లాభసాటి పంటలు వేయాలన్నదే తమ ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు.

బియ్యం కాకుండా వడ్లు తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నామని తెలిపారు. కొందరు కురచబుద్ధితో తెలంగాణ విజయాలను మరుగున పడేయాలని చూస్తున్నారని, అలాంటి వారు ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని నిరంజన్ రెడ్డి సూచించారు. ●

# రెడ్డి జాగృతి మహా ప్రస్థానంలో కొన్ని మైలురాళ్లు...

| | | |
|---|---|---|
| 1. ఛలో హైదరాబాద్ – రెడ్డి జనుల విస్తృత స్థాయి సమావేశం | – | 20 నవంబర్ 2016 |
| 2. ఛలో అసెంబ్లీ – అసెంబ్లీ ముట్టడి, ఇందిరా పార్క్ నుండి ర్యాలీ | – | 27 డిసెంబర్ 2016 |
| 3. నెల్లూరు – ఆంధ్రప్రదేశ్ దశ దిశ సదస్సు – నెల్లూరు పట్టణం | – | 16 జనవరి 2017 |
| 4. కర్నూలులో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం, కర్నూలు | – | 21 జనవరి 2017 |
| 5. యాదాద్రి రెడ్డి బంధువుల విస్తృత స్థాయి సమావేశం, యాదాద్రి | – | 22 జనవరి 2017 |
| 6. కొండవీడు కోటపై గణతంత్ర దినోత్సవ వేడుకలు, కొండవీడు | – | 26 జనవరి 2017 |
| 7. బెంగుళూరులో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం | – | 28 జనవరి 2017 |
| 8. సూర్యాపేట రెడ్డిజాగృతి జిల్లా కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవం | – | 12 ఫిబ్రవరి 2017 |
| 9. ఎల్లారెడ్డి పేట రెడ్డి జనుల విస్తృత స్థాయి సమావేశం | – | 19 ఫిబ్రవరి 2017 |
| 10.రాజన్న సిరిసిల్ల రెడ్డి జనుల విస్తృత స్థాయి సమావేశం | – | 05 మార్చ్ 2017 |
| 11.ఛలో నాగర్‌కర్నూల్, రెడ్డి జనచైతన్య సదస్సు | – | 26 మార్చ్ 2017 |
| 12. ఛలో సూర్యాపేట,రెడ్డి జనచైతన్య సదస్సు | – | 02 ఏప్రిల్ 2017 |
| 13. ఛలో వికారాబాద్, రెడ్డి జనచైతన్య సదస్సు | – | 13 ఆగస్ట్ 2017 |
| 14. భద్రాది – కొత్తగూడెం జిల్లా రెడ్డి సమావేశం | – | 17 ఆగస్ట్ 2017 |
| 15. మంచిర్యాల్ రెడ్డి కమిటీ ప్రకటన సమావేశం | – | 20 ఆగస్ట్ 2017 |
| 16. కొత్వాల్ వెంకట్రామా రెడ్డి 149 జయంతి ఉత్సవాలు | – | 22 ఆగస్ట్ 2017 |
| 17. రెడ్డి మేధోమధన సదస్సు 16, 17 జేవ్యాలీ రిసార్ట్స్ | – | 16 సెప్టెంబర్ 2017 |
| 18. కరీంనగర్ – హుజూరాబాద్ రెడ్డి జనచైతన్య సదస్సు | – | 04 అక్టోబర్ 2017 |
| 19. వరంగల్ జిల్లా జన జాగృతి సమావేశం, హన్మకొండ | – | 29 అక్టోబర్ 2017 |
| 20. వనపర్తి రెడ్డి జిల్లా సమావేశం, | – | 30 అక్టోబర్ 2017 |
| 21. వికారాబాద్ రెడ్డి జాగృతి సమావేశం, వికారాబాద్ | – | 05 నవంబర్ 2017 |
| 22. యాదాద్రి జనజాగృతి సమావేశం, యాదాద్రి | – | 16 నవంబర్ 2017 |
| 23. యాదాద్రి రాజాపేట జనజాగృతి సమావేశం | – | 03 డిసెంబర్ 2017 |
| 24. రెడ్డి జాగృతి మహిళా విభాగం సమావేశం | – | 02 జనవరి 2018 |
| 25. తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ జిల్లా కేంద్రాలలో మహాదీక్ష | – | 27 ఫిబ్రవరి 2018 |
| 26. రెడ్ల సమరభేరి, వెంకట్రామా రెడ్డి గ్రౌండ్స్, హైదరాబాద్ | – | 27 మే 2018 |
| 27. ఉప్పల్ నియోజకవర్గ రెడ్డి జనుల సదస్సు | – | 05 ఏప్రిల్ 2017 |
| 28. శేరిలింగంపల్లి నియోజక వర్గ రెడ్డి జనుల సమావేశం | – | 08 ఏప్రిల్ 2017 |
| 29. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ రెడ్డి జనుల ఆత్మీయ సదస్సు | – | 12 ఏప్రిల్ 2017 |
| 30. సికిందరాబాద్ కంటోన్మెంట్ రెడ్డి జనుల సదస్సు | – | 14 ఏప్రిల్ 2017 |
| 31. రెడ్డి భరోసా యాత్ర, అధ్యయన యాత్ర | – | 05 జనవరి 2018 |
| 32. 605వ, యోగి వేమన జయంతి ఉత్సవాలు ( ట్యాంక్‌బండ్ ) | – | 19 జనవరి 2017 |
| 33. రెడ్డి మార్చ్ ( ట్యాంక్‌బండ్‌పై సాగిన ర్యాలీ ) | – | 30 మార్చ్ 2017 |

## రెడ్డి హెల్ప్‌లైన్, రెడ్డి బిజినెస్ నెట్‌వర్క్ వ్యవస్థాపకులు

## రెడ్డి జాగృతి గౌరవ అధ్యక్షులు

# కొలను వెంకటేశ్వర్ రెడ్డి



జైల్ అంటే శిక్షాస్థలి అనే భావం నుండి శిక్షణా స్థలి అనేలా, క్షణికావేశంతో తప్పు చేసి, జైలు పాలయ్యేవారు తిరిగి సంఘంజీవిగా జనంలో మనుగడ సాగించాలే తప్ప కర్కశ ధోరణితోనో, సంఘ వ్యతిరేకిగానో కాదంటూ మానవీయ పరిపాలనకు బాటలు వేసి, ఖైదీల మార్పుకు శ్రీకారం చుట్టిన మానవతా మూర్తి కొలను వెంకటేశ్వర్ రెడ్డి గారు. ఇలా మారిన మనుషులకు బంధువుగా, వారి కుటుంబాలకు ఆత్మ బంధువుగా నిలిచారు.

శిక్షణాకాలంలోనే 5 బంగారు పతకాలు సాధించిన ఆల్ టైం రికార్డ్, జైళ్ల శాఖలో కీలక మార్పులకు ఆద్యుడు.

ఉద్యమ సారధి కేసీఆర్ స్ఫూర్తితో మలిదశ తెలంగాణ ఉద్యమంలో యూనిఫాం సర్వీస్ జేఏసీ ఏర్పాటు. ఉద్యోగులు, ఖైదీల కుటుంబాల సంక్షేమానికి అవిశ్రాంత కృషి జైళ్ల శాఖకే వన్నె తెచ్చిన నిరంతర శ్రామికుడు. 1999లో ఏపీ జైల్ అధికారుల సంఘానికి అధ్యక్షులుగా ఎన్నికై, నిరాటంకంగా 15 సం॥లు తమ సేవలు అందించారు.

2009లో అఖిల భారత జైల్ అధికారుల సంఘానికి అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు. ఈ దేశంలో ఉన్న జైల్ సిబ్బంది కోసం వేదిక ఏర్పాటు చేసి, తోటి ఉద్యోగులపై ప్రేమాభిమానాలు చాటుకున్నారు. చర్లపల్లి జైలులో ఆర్గానిక్ ఫామింగ్‌ను పరిచయం చేసి, ఖైదీల ఆరోగ్యానికి, సమాజ సేవకు పాటుపడ్డారు.

2010లో ఈయన సలహా మేరకే జైళ్ల శాఖ ఆధ్వర్యంలో పెట్రోలు బంకులు మొదలయ్యాయి. వీటి ద్వారా జైళ్ల శాఖకు ప్రతి రోజు సుమారుగా 10 లక్షల ఆదాయం సమకూరుతుంది. 2010లో జైళ్ల శాఖలో మొదటిసారి ఖైదీలలో ఉన్న కళాత్మకతను వెలికితీస్తూ, వారిచే పేయింటింగ్స్ వేయించి, రవీంద్రభారతిలో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన ఘనత కొలను వెంకటేశ్వర్ రెడ్డి గారి సొంతం.

జైళ్లశాఖలోగోను రూపొందిం చడంలో విశేష కృషి చేసిన ఘనత కూడా కొలను వెంకటేశ్వర్ రెడ్డిగారిదే జైళ్ల శాఖలో కానిస్టేబుల్ నుంచి ఐజీ వరకు అందరూ కంప్యూటర్ కోర్సులో నేర్చుకునేందుకు ప్రణాళిక. రెడ్డి హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి, పేద రెడ్డి విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు చేయూతని ఇస్తున్నారు.

రెడ్డి బిజినెస్ నెట్ వర్క్ ను నెలకొల్పి, రెడ్డి వ్యాపారవేత్తలకు, నూతన వ్యాపార మార్గాలకు అవసరమైన శిక్షణ, వ్యాపారం వైపు ఆహ్వానిస్తూ యువతకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.

ఆ రెడ్డి గ్రూప్ ఫామింగ్ పేరుతో ప్రకృతి ఒడిలో నివాసయోగ్యమైన స్థలాలను అభివృద్ధి పరచడంతో పాటు ప్రకృతి సిద్ధంగా, కాలుష్యరహితమైన వాతావరణంలో గ్రూప్ ఫామింగ్ నెలకొల్పారు.

రెడ్డి జాతిలో సమైఖ్యత, సంక్షేమం గురించి, రెడ్డి జాతి అభివృద్ధికోసం రెడ్డి జాతిని ఒకే వేదికపైకి తెచ్చి రెడ్డి జేఏసీ ఏర్పాటు చేసిన ఘనత మన కొలను వెంకటేశ్వర్ రెడ్డి గారిదే. తమిళనాడులోని వెల్లూరులో శిక్షణ పూర్తిచేసుకునే సమయంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ఇచ్చే 7 మెడల్స్‌లలో 5 మెడల్స్ ఈయనకే దక్కడం విశేషం. ఇప్పటి వరకు ఆ రికార్డ్ ను మరెవరూ సాధించలేక పోయారు. వరంగల్, అనంతపురం, మహబూబ్ నగర్, ముషీరాబాద్, చంచల్ గూడాలో డిప్యూటీ జైలర్ గా పనిచేసి 1988లో జైలర్‌గా ప్రమోషన్ పొందారు. 2006లో డీయస్పీగా, 2013లో ఎస్పీగా పదోన్నతి పొందారు.



చర్లపల్లి సెంట్రల్ జైల్లో పర్యవేక్షణాధికారిగా విధులు నిర్వహిస్తూ జూన్ 2017లో పదవీ విరమణ చేశారు. పదవి విరమణ అనంతరం, రెడ్డి జాతి సంక్షేమం, అభివృద్ధి కొరకు నేను సైతం అంటూ... రెడ్డి బిజినెస్ నెట్ వర్క్ రెడ్డి హెల్ప్ లైన్, రెడ్డి గ్రూప్ ఫామింగ్ మరియు రెడ్డి జేఏసీ ఏర్పాటు చేయడం ద్వారా రెడ్డి జాతి అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఇవేగాక ఉన్నత ఆశయాలకు పేదరికం ఆటంకంగా మారకూడదనే ఉద్దేశంతో ఉచితంగా కాంపిటేటివ్ పరీక్షలకు కోచింగ్, వసతి కల్పించి... ప్రగతి శిఖరాలకు చేర్చారు. రెడ్డి హాస్టల్‌లో అక్ర మాలను ఎదొంంతిరిగి ప్రశ్నించారు. పేద విద్యార్థులకు శిక్షణ, వసతి సదుపాయలతో సహా చూసుకుంటున్నారు.

రెడ్డి హక్కుల కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం సాగిస్తున్న రెడ్డి జాగృతి సేవా భావానికి స్ఫూర్తి ని అందించి, ప్రతీ రెడ్డి బిడ్డ సంక్షేమం కోసం, రెడ్డి హెల్ప్ లైన్ స్థాపించి ఎందరో రెడ్డి బంధువులకు నేనున్నాననే భరోసా కల్పించారు కేవీ రెడ్డి గారు.

## రెడ్డి బంధువులారా...మీకిది తెలుసా...?

ఆయన పద్యాలు చదువుకోని తెలుగు విద్యార్థి ఉండరు. అప్పట్లో చదువురాని వారికి కూడా అలవోకగా ఆయన పద్యాలు కంఠస్తం. ఎన్నో జీవనసత్యాలను పద్యాలుగా మనకందించిన యోగి "వేమన". వందల ఏళ్ల నాడే అన్నిమతాల డాంబికా చారాలనూ, మూఢనమ్మకాలనూ కడిగిపారేసిన యోగులు కలకాలం పూజ్యనీయులే. 1789 ప్రాంతంలో ఆయన తమ ఊరిలోనే జీవ సమాధి అయ్యారన్నది అక్కడివారి విశ్వాసం.

వేమన తమ ఊరిలో జీవసమాధి పొందడం ఇక్కడి వారు గౌరవంగా భావిస్తుంటారు. అందుకే కటారుపల్లిలో దాదాపుగా ప్రతీ ఇంటిలో ఒక్కరికైనా వేమన పేరు పెట్టుకొని అభిమానాన్ని చాటుకుంటారు. ఆలయ ప్రాంగణంలోని భవన ప్రాకారాలపై 150కు పైగా వేమన పద్యాలు చెక్కారు. వాటిలో మనకు తెలియని చాలా పద్యాలూ ఉంటాయి.



# రెడ్ల సింహ గర్జన

## మోగించాం రెడ్ల ఉద్యమభేరి...ఇక కదలండి లక్ష్యానికి!

మా నెత్తురోడ్చే కళ్ళతో పోరాడుతాం, పేద రెడ్లకు రేపటి పై ఆశ చిగురింపచేస్తాం...కలలు సాకారం చేస్తాం" హైదరాబాద్ లో రెడ్డి జే ఏ సి, నిర్వహించిన "రెడ్ల సింహ గర్జన" సభ యొక్క భూమి పూజ మరియు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రెడ్డి జే ఏ సి రాష్ట్ర మరియు అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

2018 మే 27 న లక్షలాది రెడ్లతో జరిపిన" రెడ్లసమరభేరి" సభని మించి తెలంగాణ చరిత్రలో నిలిచేవిధంగా మే 29 , 2022 బహిరంగ సభని జరుపుతామని రెడ్డి జె ఏ సి రాష్ట్ర, జిల్లాల కార్యవర్గ సభ్యులు సంయుక్తంగా ప్రకటించారు.

## బహిరంగ సభాస్థలి, వేదిక

ఔటర్ రింగ్ రోడ్, ఘట్ కేసర్ ఎక్సిట్ 9, వరంగల్ హైవే , వందనా హోటల్ పక్కన.

తేది : మే 29 , 2022, సాయంత్రం 4 గంటలకు ప్రారంభం

## రెడ్ల సింహగర్జన డిమాండ్లు

1. డిమాండ్లు 5000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు.
2. వ్యవసాయానికి ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేయాలి.
3. 20 లక్షల విదేశీ విధ్యానిధిపథకాన్ని అర్హులైనవ్ పేద రెడ్లకు అమలచేయాలి.
4. జాతీయ స్థాయిలో కమిషన్ ఏర్పాటు చేయాలి.
5. 50 ఏండ్లు నిండిన రైతులకు 5000 వేల పెన్షన్ ఇవ్వాలి.
6. అన్ని వర్గాల మాదిరిగా పేద రెడ్డి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ ఇవ్వాలి.
7. విద్యార్థులకు గురుకులాలు, స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలి.......తదితర మరిన్ని డిమాండ్లు.





# డా.వి. మాలకొండారెడ్డి ఆకస్మిక మృతి

ప్రముఖ విద్యావేత్త, కవి, ఇంజనీర్ డా. వి.మాలకొండారెడ్డి ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయనను ఉండేల మాలకొండారెడ్డి అంటేనే అంతా గుర్తుపడతారు. చిన్న తనం నుంచే ఆయన కవిత్వం చెప్పేవారు. చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వ్యవస్థాపకుడిగా ప్రసిద్ధి పొందారు.

మాలకొండారెడ్డి 1932 ఆగస్టు 23 న ప్రకాశం జిల్లా లోని ఇనిమెట్ల గ్రామంలో జన్మించాడు. అల్లూరు, నెల్లూరులలో పాఠశాల చదువు ముగించి మద్రాసు గిండీ ఇంజనీరింగు కళాశాలలో బీఈ డిగ్రీ పూర్తిచేశారు.

ఎడిన్బరో యూనివర్శిటీ (బ్రిటన్) నుండి స్ట్రక్చరల్ ఇంజనీరింగులో డాక్టరేట్ సాధించారు. 1955-57లో పి.డబ్ల్యూ.డి.లో సివిల్ ఇంజనీర్గా పనిచేశాడు.

తరువాత నాలుగు సంవత్సరాలు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆతర్వాత ఇరవై సంవత్సరాలు వరంగల్ లోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల (ఆర్.ఈ. సి) లో ప్రొఫెసర్గా పనిచేశారు.

1979లో చైతన్యభారతి ఇంజనీరింగ్ కళాశాల (సి.బి.ఐ.టి) ను స్థాపించారు. ఆ కాలేజీకి మొట్టమొదటి ప్రిన్సిపాల్గా వ్యవహరించారు. ఆ సంస్థకు ఫౌండర్ సెక్రెటరీగా, ఛైర్మన్ (2000-2003) గా, అడ్వైజర్గా సేవలనందించారు.

అలాగే, జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయానికి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా 1996-2004ల మధ్య సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల అసోసియేషన్కు కార్యదర్శిగాను, జాతీయ స్థాయిలో ఫెడరేషన్ ఆఫ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజస్ అసోసియేషన్కు అధ్యక్షుడిగాను ఉన్నాడు. సుజన యూనివర్సల్ ఇండస్ట్రీస్కు, సుజన మెటల్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్కు డైరెక్టర్గా వ్యవహరించారు.

ఆయన స్ట్రక్చరల్ ఇంజనీరింగులో ఎన్నో పరిశోధనాపత్రాలు దేశ విదేశ జర్నల్స్లో ప్రచురించారు. 1986లో అంతర్జాతీయ వైద్య మహానగర్ మెడిసిటీని స్థాపించాడు.

హైదరాబాదులో హోటల్ సిద్ధార్థ, నందనం అపార్ట్మెంట్స్, వరంగల్లో సిద్ధార్థనగర్, చైతన్యపురి వంటివాటిని నిర్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సెనెట్ సభ్యుడిగా గౌరవం అందుకున్నారు.

ఏపీ సైన్స్ అకాడమీకి ఫెలోసభ్యుడిగా ఉన్నారు. మాలకొండారెడ్డి అనేక పుస్తకాలు ప్రచురించారు. తెలుగు విశ్వవిద్యాలయం ఆయన్ని గౌరవించింది. ఆయన సేవలకు అనేక అవార్డులు లభించాయి. ఇందిరాగాంధీ నేషనల్ అవార్డ్ 2003లో అందుకున్నారు.

అమెరికల్ బయోగ్రాఫికల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ఆఫ్ లీడర్ షిప్ (1998) అందుకున్నారు. విద్యావేత్త మాలకొండారెడ్డి ఆకస్మిక మరణం పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. విద్య, ఇంజనీరింగ్, సేవాల రంగాలకు ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు.

## తెలంగాణ రాష్ట్ర తొలి మహిళా హోంమంత్రి

# పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి



పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకురాలు. రంగారెడ్డి జిల్లా రాజకీయ నేతలలో ముఖ్యురాలు. 2000, 2004లలో చేవెళ్ళ అసెంబ్లీ నియోజకవర్గం, 2009, 2018లో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంల నుండి ఎమ్మెల్యేగా గెలుపొందింది.

ప్రస్తుతం తెలంగాణ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. 2019 లో టీఆర్ఎస్ పార్టీలో చేరింది. సబిత 1963, మే 5న జి. మహిపాల్ రెడ్డి, వెంకటమ్మ దంపతులకు వికారాబాదు జిల్లా, కోటబాస్పల్లి గ్రామంలో జన్మించింది. ముగ్గురు తోబుట్టువులలో పెద్దది. ఈమెకు ఒక చెల్లెలు, ఒక సోదరుడు ఉన్నారు. తాండూరులో మిడిల్ స్కూల్ వరకు చదివి, ఆపై ఉన్నత విద్య కోసం హైదరాబాద్‌కు వెళ్లింది.

చాదర్‌ఘాట్‌లోని భాగ్య మెమోరియల్ గర్ల్స్ హైస్కూల్‌లో చదువుకుంది. శ్రీవాణి మహిళా డిగ్రీ కళాశాల నుండి బిఎస్సీ విద్యను పూర్తి చేసింది. ఎన్‌టి రామారావు క్యాబినెట్‌లో హోంమంత్రిగా ఉన్న పి. ఇంద్రారెడ్డిని తన 20 సంవత్సరాల చిన్న వయస్సులో వివాహం చేసుకుంది. వీరికి ముగ్గురు కుమారులు.

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో లా కాలేజీ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు తన బంధువు ద్వారా ఇంద్రారెడ్డిని కలిసింది. రోడ్డు ప్రమాదంలో ఇంద్రారెడ్డి మరణించిన తరువాత, సబితా తన 5 సంవత్సరాల వయస్సులో రాజకీయాల్లోకి ప్రవేశించింది. భర్త, మాజీ మంత్రి పి. ఇంద్రారెడ్డి మరణంలో జరిగిన ఉపఎన్నికలలో 2000లో కాంగ్రెస్ పార్టీ తరపున తొలిసారిగా చేవెళ్ళ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించి శాసనసభలోకి ప్రవేశించింది.

2004లో కూడా చేవెళ్ళ నుంచి నెగ్గిన సబిత నియోజకవర్గాల పునర్విభజనలో చేవెళ్ళ శాసనసభ నియోజకవర్గంను ఎస్సీలకు రిజర్వ్ చేయడంతో 2009 శాసనసభ ఎన్నికలలో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందింది.

2004-09 కాలంలో గనుల శాఖామంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి, 2009 వై.ఎస్.రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో కీలకమైన హోంశాఖా మంత్రి పదవిని పొంది, భారత దేశంలోనే

**(తరువాతి భాగం 52వ, పేజీలో)**

## ఉద్యోగానికి రాజీనామా చేసిన

# డిప్యూటీ కలెక్టర్ల సంఘ అధ్యక్షుడు లచ్చిరెడ్డి

**రాష్ట్ర తహశీల్దార్ల సంఘం పూర్వ అధ్యక్షుడు, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి ఉద్యోగానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్టుగా తెలిసింది. ఆయన ఏప్రిల్ 14వ తేదీన స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నట్టుగా సమాచారం.**

ఈ మేరకు చీఫ్ సెక్రటరీకి మెయిల్ చేసినట్టుగా తెలుస్తోంది. లచ్చిరెడ్డి కీసర ఆర్డీఓగా ఉన్న సమయంలో మంత్రివర్గం సమావేశంలో జరిగిన విషయాలను తెలుసుకోవడానికి అప్పటి మంత్రి ఈటల రాజేందర్‌ను కలిశారన్న కారణంతో ఆయన్ను ప్రభుత్వం పక్కన పెట్టింది. ఈ నేపథ్యంలోనే లచ్చిరెడ్డి కొంత కాలంగా విధులకు దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన పదవీ రాజీనామా చేయాలని నిర్ణయించారు.

ఈ మధ్య రెవెన్యూ సమస్యలపై జాతీయ స్థాయిలో డిజిటల్ ప్లాట్ ఫారం ఏర్పాటు చేసేందుకు ఆయన కసరత్తు చేస్తున్నారు. ఇటీవల ఓ యాప్‌ను కూడా ఆయన ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు సంస్థ ఆవిష్కరించింది.

భూ పరిపాలన విధానంలో అవసరమైన సంస్కరణలను తీసుకొచ్చే అంశంపై రెవెన్యూ చట్టాల నిపుణులు, సీనియర్ న్యాయవాదులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులను లచ్చిరెడ్డి ఇందులో భాగస్వాములను చేశారు. ఈ క్రమంలోనే తిరిగి ఆయన్ను భూపాలపల్లి ఆర్డీఓగా పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా సమాచారం. ఆయన ఉద్యోగంలో చేరని పక్షంలో ఆయనపై చర్యలు తీసుకోవాలన్న లక్ష్యంతో ఉన్నతాధికారులు ఉన్నట్లు సమాచారం. కానీ అంతకుముందే ఆయన ఉద్యోగానికి రాజీనామా చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నట్టగా తెలిసింది.

తెలంగాణ తాహిసీల్దార్ల సంఘం (టీజీటీఏ) ఇటీవల తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ (ట్రెసా)లో విలీనం అవుతున్న సమయంలో ఆ విలీనం పూర్తి కాకుండా లచ్చిరెడ్డి అడ్డుకున్నారు.

తాహిసీల్దార్ల సంఘం ఉండాల్సిందేనని కొంత మందితో కలిసి ఆయన డిప్యూటీ కలెక్టర్ల సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల నిజామాబాద్ అర్బన్ తాహిసీల్దార్ జ్వాలా గిరి రావు ఆత్మహత్య చేసుకున్నారు.

ఈ నేపథ్యంలో లచ్చిరెడ్డి రెవెన్యూ సంఘాలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. సంతాప సభ నిర్వహించాలని అనుకున్నారు. దీంతో లచ్చిరెడ్డిపై కేసీఆర్ ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది.



# భారతస్వాతంత్ర్య పోరాటం వీరుల స్ఫూర్తి

## " నర్రా బాలసిద్దా రెడ్డి "

ఉండేళ్లకు ఎదురునిలవాలంటే సాహసానికి స్నేహితుడై ఉండాలి. తోడేళ్లను తరిమికొట్టాలంటే ధైర్యానికి చుట్టరికమై ఉండాలి. అవును...కాలాంతకులపై కదం తొక్కాలంటే తానే ఒక ఆయుధమై ఉండాలి..అతడు.... వేల చేతులు చాచిన చీకట్లను చీల్చి చెండాడిన మహోజ్వల స్వప్నం – నర్రా బాలసిద్దారెడ్డి....

### వివరాల్లోకి వెళ్తే...

మెదక్ జిల్లా కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన సిద్దారెడ్డి..రాజమ్మ దంపతులకు 1928 లో బాల సిద్దారెడ్డి జన్మించాడు. వీరిది వ్యవసాయక రైతు కుటుంబం. వీరు జన్మించే నాటికి తెలంగాణ నిజాం చీకటి పాలనలో మగ్గుతున్నది. పెత్తందారీ వ్యవస్థ గ్రామాలపై కొరడాలు ఝులిపిస్తున్నది.

ఒకవైపు భారత స్వాతంత్ర్య పోరాటం వీరుల స్ఫూర్తి పంచుతూ....మరోవైపు తెలంగాణ వెనకబాటు తనం అస్తిత్వానికి ఆత్మగౌరవ పాఠాలు నేర్పుతూ...సమాజంలో ఒక నవ శకానికి నాంది పలుకుతున్న కాలం బాల సిద్దారెడ్డి బాల్యం!

ఈ క్రమంలో యుక్త వయసు వచ్చేనాటికి ఒక ధ్యేయం అతడిలో రూపు దాల్చింది.అదే.. సమరోత్సాహం!

### రజాకార్ ఆగడాలు,– గ్రామరక్షణ దళం

1947 - 1948 కాలం తెలంగాణను చిగురుటాకులా వణికించింది. రజాకార్ వ్యవస్థ గ్రామాలపై పంజా విసురుతూ వికృత విహారంతో అట్టుడికించడం మొదలయ్యింది. పండించిన ధాన్యానికి భద్రత లేదు. స్త్రీల మాన ప్రాణాలకు రక్షణ లేదు. పసి పిల్లలకు భవిష్యత్తు భరోసా లేదు. ఎటు చూసినా రజాకార్ కరాళ కేళి... విలయ తాండవం...!

ఈ పరిస్థితుల్లో బందారం గ్రామంలో ఒక గ్రామ రక్షణ పుట్టుకొచ్చింది. రజాకార్ శక్తుల నుండి అన్నివిధాలా గ్రామాన్ని రక్షించడం కోసం యువత నడుం బిగించింది. దళమై దాష్టికాలను అడ్డుకోవడం కోసం ఎదురు నిలిచింది. ఈ దళాన్ని ముందుండి నడిపించిన పద్దెనిమిదేళ్ల యువకుడు.... నర్రా బాలసిద్దారెడ్డి.

### చుట్టు పక్కల గ్రామాలకు భద్రత

బందారం గ్రామంలో ఆవిర్భవించిన గ్రామ రక్షణ దళం క్రమంగా చుట్టుపక్కల పది గ్రామాల వరకు పనిచేయడం మొదలెట్టింది.

ఆయా గ్రామాల యువకులు కూడా బందారం దళానికి వెన్నుదన్నుగా నిలబడ సాగారు. ఈ క్రమంలో దళం శక్తి పెరిగింది. కానీ ఆయుధ శక్తి తగినంతగా లేదు. వడిసెల రాళ్లు, గుత్పలు, కర్రలు, దళం ఆయుధాలుగా ఉన్నాయి. అప్పటికే రజాకార్ల వద్ద నాటు తుపాకులతో పాటుగా ఆధునిక ఆయుధాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రజాకార్లను ఎదుర్కొని నిలబడాలంటే సిద్దారెడ్డి దళానికి ఆయుధాలు తప్పనిసరిగా అవసరం అయ్యింది.

ఇందుకు బందారం గ్రామంలో కమ్మరి వీరయ్య సిద్దారెడ్డి దళానికి సహకారం అందించాడు. రహస్యంగా నాటు తుపాకులు తయారు చేసి అందించాడు.

### దళాన్ని బలోపేతం చేసిన ఘనత

రజాకార్లకు వ్యతిరేకంగా గ్రామ దళాన్ని

## బీజేపీలోకి చల్లా వెంకట్రామ్‌రెడ్డి!

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ 'ప్రజాసంగ్రామ యాత్ర' సందర్భంగా ఇతర పార్టీల నుంచి నేతల చేరికలకు రంగం సిద్ధం చేస్తున్నారు.

త్వరలోనే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామ్‌రెడ్డి బీజేపీలో చేరే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.



ఇప్పటికే రెండు, మూడు దఫాలుగా జిల్లా ముఖ్యనేతలతోపాటు సంజయ్ తరఫు ప్రతినిధులు జరిపిన చర్చలకు వెంకట్రామ్‌రెడ్డి సానుకూలత వ్యక్తం చేశారని చెబుతున్నారు.

మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మనవడు (కుమార్తె కుమారుడు) వెంకట్రామ్‌కు అలంపూర్, చుట్టుపక్కల నియోజకవర్గాల్లో మంచిపట్టు ఉంది. ఇప్పుడు ఆయన వనపర్తి నుంచి పోటీచేసేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారు.

సంజయ్ పాదయాత్ర ముగిసేలోగా పార్టీ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో లేదా మే 14న జరిగే ముగింపు సమావేశానికి అమిత్ షా వస్తున్న నేపథ్యంలో బీజేపీలో చేరే అవకాశాలున్నట్టు సమాచారం.

## మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బ్యారేజ్

దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరు నెల్లూరు ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. గౌతమ్ రెడ్డి సంతాప తీర్మానంపై అసెంబ్లీలో మాట్లాడిన జగన్.. గౌతమ్ లేకపోయినా ఆయన కలలను తాము నెరవేరుస్తామన్నారు. సంగం బ్యారేజీకి గౌతమ్ రెడ్డి పేరు పెడతామని అసెంబ్లీలో ప్రకటించారు.

గౌతమ్ రెడ్డి అకాల మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నామన్న సీఎం జగన్.. ఆయనతో ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గౌతమ్ మృతి తనకు, పార్టీకి తీరని లోటని భావోద్వేగానికి గురయ్యారు. గౌతమ్ రెడ్డి తనకు చిన్నప్పటి నుంచి మంచి స్నేహితుడని.. అలాంటి గొప్ప స్నేహితుడిని కోల్పోవడం బాధాకరమన్నారు.

అనేక సందర్భాల్లో గౌతమ్ రెడ్డి తనకు అండగా నిలబడ్డారని.. ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని జగన్ గుర్తు చేశారు. రాష్ట్రంలోకి నూతన కంపెనీలు రావడంతో గౌతమ్ రెడ్డి కీలకపాత్ర పోషించారని.. పారిశ్రామిక మంత్రిగా చాలా కృషి చేశారన్నారు.

గౌతమ్ రెడ్డి లేకపోయినా ఆయన కలలను తాము నెరవేరుస్తామన్న జగన్.. వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా ఉదయగిరి తాగునీటిని అందిస్తామన్నారు. సంగం బ్యారేజీ పనులను మరో ఆరు వారాల్లో పూర్తి చేసి.. ఆ బ్యారేజీకి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరు పెడతామని పేర్కొన్నారు.

# ప్రజల మనిషి మహారెడ్డి భూపాల్ రెడ్డి

మహారెడ్డి భూపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున నారాయణ్ ఖేడ్ శాసనసభ నియోజకవర్గ శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

భూపాల్ రెడ్డి 1960 మే 7న వెంకట్ రెడ్డి - శకుంతలమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, కల్హేర్ మండలంలోని ఖాన్‌పూర్ గ్రామంలో జన్మించాడు. తండ్రి మహారెడ్డి వెంకట్ రెడ్డి రెండుసార్లు (1978-1978, 1983-1985) నారాయణఖేడ్ శాసనసభ్యుడిగా పనిచేశాడు.




రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో సహజంగానే భూపాల్‌రెడ్డికి రాజకీయాలపట్ల ఆసక్తి కలిగింది. భూపాల్ రెడ్డి సోదరుడు మహారెడ్డి విజయపాల్ రెడ్డి కూడా రాజకీయ నాయకుడు, నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఒకసారి శాసనసభ్యుడిగా కూడా పనిచేశాడు.

భూపాల్ రెడ్డి 1981లో హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బిఎస్సీ డిగ్రీని పొందాడు.

భూపాల్‌రెడ్డి 1988లో జయశ్రీరెడ్డిని వివాహమాడారు. వారికి ఒక కుమారుడు (రోషన్ రెడ్డి), ఒక కుమార్తె (శ్రేయారెడ్డి) ఉన్నారు.

భూపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించాడు. మండల స్థాయినుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన భూపాల్‌రెడ్డి, జిల్లా కేంద్ర సహకారబ్యాంకు డైరెక్టర్‌గా ఏడేళ్లు సేవలందించాడు. 2008లో టిఆర్ఎస్‌పార్టీ జెండా మెడలో వేసుకున్న భూపాల్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడు. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో నారాయణఖేడ్‌నుంచి తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేశాడు.



టిఆర్ఎస్‌లో చేరిననాటినుంచి 2016లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేవరకు 9 సంవత్సరాలపాటు ఆ పార్టీ రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించారు.

భూపాల్ రెడ్డి 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పై పోటీ చేసి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ళ కిష్టారెడ్డి పై 14,600 ఓట్ల తేడాతో ఓడిపోయాడు.

2015లో నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గ శాసనసభ సభ్యుడు పట్లోళ్ళ కిష్టారెడ్డి మరణంతో ఖాళీయైన ఈ నియోజకవర్గానికి 2016 ఫిబ్రవరి 13న ఉపఎన్నిక నిర్వహించబడింది. ఈ ఉప-ఎన్నికలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్ పై పోటీచేసి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. సంజీవ రెడ్డి పై 53,625 ఓట్ల అధిక్యంతో గెలుపొందాడు.

2018 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ పై పోటీచేసి 37,042 ఓట్ల అధిక్యంతో గెలుపొందాడు.

'రాజకీయాల్లో ఉన్నాక.. ప్రజలే కుటుంబంగా భావించాలి. మాది రాజకీయ కుటుంబం. కాబట్టి మొదటి నుంచీ ప్రజలతో మమేకం కావడం ఎక్కువే. అందుకే ప్రజలే నా కుటుంబంగా జీవితాన్ని సాగిస్తున్నాను' అంటున్నారు నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి.

ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించలేకపోయినా.. ప్రజలతో గడిపిన ప్రతి క్షణం ఆ లోటును భర్తీ చేస్తుందని అంటున్న ఆయన..

నారాయణఖేడ్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించాను. ఈ విజయాన్ని కట్టబెట్టిన నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజల రుణం ఏం చేసినా తీర్చుకునేది కాదు. అందుకే వారి కోసం ఎక్కువ సమయం కేటాయిస్తున్నా. ఈ క్రమంలో కుటుంబంతో గడిపే క్షణాలు తగ్గిపోతున్నా.. ప్రజల కోసం తప్పదు కదా!. మొన్ననే నా కుమారుడి వివాహమైంది. రెండు రోజులు మాత్రమే పెళ్లి పనులు చూసుకున్నా. మిగతా సమయమంతా ప్రజలతోనే ఉన్నాను.

ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక నాకు వ్యక్తిగత జీవితమంటూ ఏమీ లేదు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి బాగోగులు తెలుసుకోవడమే నా విధి. సమస్యలుంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాను. నిత్యం నన్ను కలిసేందుకు వచ్చే ప్రజ లే నా కుటుంబసభ్యులు. కాబట్టి నేను వారినే ఓన్ చేసుకుంటున్నాను.

ఒక శాసనసభ్యునిగా నాకు సెలబ్రిటీలు, ప్రముఖుల పిల్లల వివాహాలు, శుభకార్యాలకు రావాలని ఆహ్వానాలు వస్తుంటాయి. అదే సమయంలో ని యోజకవర్గంలో కార్యకర్తలు, ప్రజల కుటుంబా ల్లో వివాహాలు, శుభకార్యాలు ఉంటాయి.

నేను నా నియోజకవర్గ ప్రజల శుభకార్యాలకే ప్రాధాన్యం ఇస్తా. ఒక్కోరోజు 30, 40 వివాహాలు, శు భకార్యాలకు హాజరైన సందర్భాలున్నాయి. వారితో కలిసి భోజనం చేస్తే లభించే తృప్తి ఎనలేనిది. ఏ కార్యక్రమాలూ లేని రోజున మాత్రమే ప్రముఖుల శుభకార్యాలకు వెళు ంటాను.

నా సతీమణి జయశ్రీరెడ్డి. ఇంటర్ వరకు చదివారు. గృహిణి. కుమారుడు రోషన్ రెడ్డి. యూఎస్‌లో

**తరువాతి భాగం 33వ, పేజీలో...**

# ప్రతి అడుగు రెడ్డి సంక్షేమం కోసమే



రెడ్డి జాగృతి నిరంతరం రెడ్డి బిడ్డల శ్రేయస్సును కాపాడుకుంటూనే పోరాటాన్ని ముందుకు నడిపించేందుకు శ్రమిస్తుంది. మనకు రావలసిన హక్కుల సాధనకై, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాన వర్తింపుకోసం పరిశ్రమిస్తున్నాము. దీనిలో భాగంగా చేస్తున్న కొన్ని కార్యక్రమాలను గురించిన చిరు వ్యాసం.

రెడ్డి విద్యార్థి యువతకు – రైతులకు, గ్రామీణ స్థాయిలో పేద రెడ్ల పరిస్థితిని, రెడ్డి జాగృతి తన డిమాండ్లను , సవివరంగా వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. 70 ఏళ్ళ నాటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగం అగ్రవర్ణంగా జమకట్టి ఆ పరిస్థితుల దృష్టా ఎటువంటి రాయితీలను, రిజర్వేషన్లను లేకుండా చేశారు.

కానీ నేటి పరిస్థితులు పూర్తిగా వేరనీ, నేటి పరిస్థితుల దృష్ట్యా రెడ్డి జాతిలో ఆర్థికంగా, సామాజికంగా వెనకబాటు తనంలో ఉన్న వారికి కూడా సమాన అవకాశాలు కల్పించాలనీ విజ్ఞప్తి చేస్తూ , తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కడియం శ్రీహరి గారికి శ్రీ మొహమ్మద్ ఆలీ గారికి మరియు మంత్రివర్యులు శ్రీ నాయిని నర్సింహా రెడ్డి గారికి, శ్రీ హరీష్‌రావు గారికి, శ్రీ జూపల్లి కృష్ణారావుగారికి, మరో మంత్రివర్యులు శ్రీ జగదీశ్వర్ రెడ్డి గారికి వినతి పత్రాలను రెడ్డి జాగృతి బృందం సమర్పించడం జరిగింది.

కర్ణాటక రాష్ట్రాలలో రెడ్డి బంధువులను కలిసి రెడ్డి జాగృతి కర్ణాటక, రెడ్డి హెల్ప్‌లైన్ సంయుక్త వేదికను ఏర్పాటు చేయుటకు అవసరమైన కార్యవర్గాన్ని ప్రకటించుటకు మరియు ఏర్పాటుకు చెందిన అంశాలను రెడ్డి బంధువులతో చర్చించడానికి ఫిబ్రవరి 7న, శ్రీకారం చుట్టి, కార్యవర్గాన్ని నిర్ణయించారు.

భవిష్యత్తులో చేపట్టబోయే పోరాటాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించుటకు వీలుగా తెలంగాణ జిల్లా కేంద్రాలలో కార్యాలయాలను విస్తరింపజేయడంలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో , జాతీయ రహదారికి చేరువలో " సూర్యాపేట జిల్లా కేంద్ర కార్యాలయాన్ని " 12 ఫిబ్రవరి 2017, ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం నిర్వహించారు.

అనంతరం జిల్లా పరిధిలో రెడ్డి బంధువులతో

కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవ రెడ్డి గారు మాట్లాడుతూ కార్యాలయం ద్వారా పరిసర గ్రామీణ ప్రాంత రెడ్డి యువత, రైతు, సంక్షేమం కోసం రెడ్డి జాగృతి ఎల్లప్పుడూ పనిచేస్తుందన్నారు. నిరుపేద రెడ్లకు అండగా నిలిచేందుకు ఏనాడు వెనుకాడబోననీ, మనకు రావలసిన హక్కులు, ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమపథకాలు మిగిలిన కులాల వారితో సమాన స్థాయిలో పేదరెడ్లకు కూడా అందించే వరకు కలిసి పోరాడాలనీ కాంక్షించారు.

రెడ్డి జాగృతి జాతీయ బృందం ఫిబ్రవరి 14 వ తేదిన కర్ణాటక రెడ్డి బిడ్డ గాలి జనార్ధన రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి చేస్తున్న పోరాటాలు, రెడ్డి హెల్ప్‌లైన్ ద్వారా అందిస్తున్న సేవలను కొనియాడారు.

విశ్వవ్యాప్తంగా ఉన్న రెడ్డి బంధువులను ఏకత్రాటిపై నడిపిస్తూ, పేదరెడ్ల సంక్షేమం కోసం, మన హక్కుల సాధనకై పనిచేస్తున్న రెడ్డి జాగృతిని అభినందించారు. రెడ్డి జాతిశ్రేయస్సు కోసం ఎల్లవేళలా తన తోడ్పాటును అందిస్తామనీ, భవిష్యత్తు కార్యక్రమాలను చేపట్టి హక్కుల సాధన దిశగా ముందడుగు వేయాలనీ ఆకాంక్షించారు.

70 ఏళ్లుగా మన ప్రతిభను గుర్తించకుండా , వివక్ష చూపుతూ మనకు ఆత్మక్షోభను మిగులుస్తూ పోతున్నారు. మన హక్కుల సాధన, ప్రభుత్వం అందించే సంక్షేమం అందరితో సమానంగా అందించే వరకు పోరాడాల్సిన సమయం వచ్చేసింది. భవిష్యత్తు పోరాటాన్ని మరింత ఉధృతపరిచేందుకు అవసరమైన ప్రణాళికలను గురించి చర్చించేందుకు ఫిబ్రవరి 19 వ తేదిన సిరిసిల్ల జిల్లా (పూర్వ కరీంనగర్ )ఎల్లారెడ్డి పేట మండల పరిధిలో సమావేశం నిర్వహించారు.

కర్నూలు జిల్లా, బనగానపల్లెలో " శ్రీఉయ్యాలవాడ నరసింహారెడ్డి పార్క్" నందు బనగానపల్లె రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య భారతావని సాధన కాంక్షతో ఆంగ్లేయుల నిరంకుశత్వ ధోరణిపై కత్తిదూసిన ఆంగ్లేయుల సింహస్వప్నం వర్ధంతిని పురస్కరించుకొని స్మృత్యర్థ వేడుకలు నిర్వహించారు.

వికారాబాద్ రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో కూడా శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా , భవిష్యత్తు పోరాటాలకు స్ఫూర్తినందించిన మహా కార్యశూరుని పోరాటపటిమను, స్మరించుకున్నారు.

బ్రిటీష్ నిరంకుశత్వంపై కత్తిదూసిన రెడ్డిబిడ్డ, ఉగ్రసింహం శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్మృత్యర్థ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుకొని, బెంగుళూరులో





నిర్వహించిన సభకు రెడ్డి జాగృతి జాతీయ నాయకుల బృందం పాల్గొంది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి భవిష్యత్తు తరాలకు అందించిన పోరాట స్ఫూర్తిని గురించి వక్తలు మాట్లాడారు.

ఫిబ్రవరి 22 వ తేదిన రెడ్డి జాగృతి కర్ణాటక – కేరళ – పాండిచ్చేరి – తమిళనాడు రాష్ట్రాలకు సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ రాష్ట్రాలకు రెడ్డి జాగృతి సంయుక్తంగా అధ్యక్షుడిగా లల్లేష్ రెడ్డి గారికి బాధ్యతలను అప్పగిస్తూ నియామకపత్రాలను అందజేసారు.

ఆంధ్రప్రదేశ్ – తెలంగాణతో పాటుగా పై నాలుగు రాష్ట్రాలకు విస్తరించిన రెడ్డి జాగృతి వేదికను భవిష్యత్తు కార్యాచణను ప్రణాళికాబద్ధంగా సాగుతుందని, ప్రతీ పేదరెడ్డి బిడ్డకు " రెడ్డి జాగృతి " నేనున్నానని అండగా నిలుస్తూనే హక్కుల సాధనకై నిరంతరం పోరాటాన్ని సాగిస్తుంది.

24 ఫిబ్రవరి 2017న ఒక వినూత్నమైన కార్యక్రమానికి అంకురార్పన జరిగింది. ఫేస్‌బుక్ పోస్ట్‌ల ద్వారా ఇంతవరకు భావజాలాన్ని ప్రతీ రెడ్డి బిడ్డకు చేరే విధంగా చేరవేసినా సరే... గ్రామమూలాలల్లో ఉన్న రెడ్లకు మన ఆశయాలను తెలియజేసే విధంగా " ఫేస్‌బుక్ లైవ్ " ద్వారా మొట్టమొదటగా రెడ్డి జాగృతి వేదిక ఏర్పాటు, ఆశయాలను గురించి వివరించేందుకు వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడి స్వగతోపన్యాసంతో ప్రారంభించారు.

ఈ లైవ్‌కు విశేషంగా స్పందించిన రెడ్డి బిడ్డలు ఈ లైవ్ కార్యక్రమాన్ని తిలకించేందుకు అత్యంత ఆసక్తి చూపించి ఘనవిజయం దిశగా నడిపించారు. ●

## రెడ్డి జాగృతి – ప్రతిజ్ఞ



**రెడ్డి కుటుంబ సోదరులమైన మేము పరస్పరం గౌరవంతో, ఆప్యాయత మరియు అభిమానంతో పలకరించుకుంటామనీ, ఒకరిపట్ల ఒకరం పరస్పర ఈర్ష్యా ద్వేశాలను విడచిపెట్టి, ప్రేమ పూర్వకంగా, స్నేహభావము, సోదర భావంతో మెలుగుతామనీ, ఒకరికొకరు ఆపదలో అండగా నిలుస్తామనీ, అలాగే కష్ట సుఖాలలో మనస్ఫూర్తిగా తోడుంటామనీ, ఒకరికొకరు వ్యక్తిగత అభివృద్ధి కొరకు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ చేయి చేయి కలిపి ఐకమత్యంగా ఉంటామనీ, రెడ్డి సమాజం మొత్తం గర్వించే విధంగా అన్ని కులాలతో, మతాలతో సహకరించి, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడతామని, మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.**

# కోటంరెడ్డి.. నిత్యం జనంతో మమేకం

**ఆయనో ప్రజాప్రతినిధి. సామాన్యుడిగా నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటారు. నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులతో కష్టసుఖాలు తెలుసుకుంటూ భరోసాగా నిలుస్తారు. కార్యకర్తల ఇంట్లోనే భోజనం, నిద్ర చేస్తూ మమేకమవుతారు. ఆయనే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి.**



ఈ పేరు ప్రజల గుండె చప్పుడు. కష్టం వచ్చి శ్రీధరన్న.. పిలిస్తే ఆగమేఘాల మీద వెళ్లి ఆ కష్టాన్ని తీర్చి.. కన్నీళ్లు తుడిచి వస్తాడు. ఎమ్మెల్యే కాక ముందు నుంచి పాదయాత్ర చేసి ప్రతి ఇంటిని పలకరించారు. ప్రతి పక్ష ఎమ్మెల్యేగా పల్లె పల్లె తిరిగారు.

తాజాగా సోమవారం నుంచి జగనన్న మాట గడప గడపకు కోటంరెడ్డి బాట పేరుతో ఇల్లిల్లూ తిరుగుతున్నారు. నెల్లూరు రూరల్ మండలం గొల్లకందూరులో చేవూరు శ్రీనివాసులురెడ్డి అనే కార్యకర్త ఇంటి నుంచి సోమవారం ఉదయం 'జగనన్న మాట..గడప గడపకూ కోటంరెడ్డి బాట' కార్యక్రమాన్ని ప్రారంభించారు.

9 నెలలు పాటు చేపట్టే ఈ కార్యక్రమం మూడు విడతలుగా చేపట్టనున్నారు. ఒక్కొక్క విడతలో నిరంతరాయంగా 33 రోజులు కొనసాగించనున్నారు. ఉదయం 7 నుంచి 12 గంటలకు ముగించనున్నారు. కార్యకర్త ఇంట్లోనే భోజనం చేయడం, అక్కడే 2 గంటలు రెస్ట్ తీసుకోవడం, మళ్లీ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటలకు వరకూ గడప గడప కార్యక్రమం ఎలాంటి హంగు, ఆర్భాటాలు లేకుండా చేపట్టనున్నారు.

## జనంతో మమేకం.. ఆయన జీవితం

ఆయన రాజకీయ జీవితమంతా.. జనంతో మమేకమై సాగుతోంది. ప్రతి రోజు కార్యకర్తలకు అందుబాటులో ఉండడం, సమస్య ఉంటే ఎమ్మెల్యే ఆఫీసు వెళ్తే పరిష్కారం లభిస్తుందనే ధీమా వైఎస్సార్‌సీపీ

కార్యకర్తలకు కల్పించడంలో సఫలీకృతుడయ్యారు. తాను అందుబాటు లేకపోయినా సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అయినా అందుబాటులో ఉండేలా ప్రత్యేక ప్రణాళిక రచించుకున్నారు.

క్రమం తప్పకుండా అందుకు తగ్గట్లుగా పార్టీ నాయకులకు అందుబాటులో ఉంటారు. పదవుల కోసం పాకులాడకుండా.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు గడప గడపకు కోటంరెడ్డి బాట కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

### చిత్తశుద్ధితో నిర్వహణ

ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చిత్తశుద్ధితో కార్యక్రమాలు నిర్వహిస్తారనే పేరుంది. అందులో భాగంగా ఇల్లిల్లూ తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా? అర్హత ఉండి దక్కలేదా? ఇంకా ఏమి కావాలని కోరుకుంటున్నారనే విషయాలు తెలుసుకుంటూనే వారితో మమేకం అవుతున్నారు.

గొల్లకందుకూరులో గంజి బుజ్జమ్మ అనే వృద్ధ మహిళతో కలిసి నేలపై కూర్చుండి ఆమె సమస్యలు తెలుసుకుని భరోసా కల్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునే క్రమంలో స్వయంగా పుస్తకంలో నోట్ చేసుకుంటున్నారు. కార్యకర్తలు ఎంత మంది ఉన్నా సమస్యలను ఎమ్మెల్యేకు మాత్రమే చెప్పుకునేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.



### 28వ, పేజీ తరువాత భాగం

ఇంజనీరింగ్ తర్వాత ఎమ్మెస్సీ చదివాడు. కుమార్తె శ్రేయారెడ్డి. యూఎస్‌లో ఇంజనీరింగ్ చదివి ఐటీ ఉద్యోగం చేస్తోంది.

కుటుంబసభ్యులను రాజకీయాల్లో తీసుకొచ్చే ఆలోచన లేదు. నేను ఎమ్మెల్యేగా ఉన్నాను కదా.. కుటుంబసభ్యులందరూ ఆ హోదాలో ఉన్నట్టే. మళ్లీ కొత్తగా వారికి పదువులు ఎందుకు.

జెడ్పీటీసీగా జయశ్రీరెడ్డిని పోటీకి నిలపాలని కల్వేర్ మండల నాయకులు, కార్యకర్తలు కోరారు. కానీ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తకే పదవి ఇవ్వాలని వారి అభిప్రాయాన్ని తిరస్కరించాను. రోషన్‌రెడ్డి తనకు ఆసక్తి ఉన్న రంగంలో రాణించేందుకు స్వశక్తితో ఎదగాలని కోరుకుంటున్నాను. పిల్లలు కూడా అదే ఇష్టపడుతుంటారు.

వెజిటేరియన్ వంటకాలను బాగా ఇష్టపడతాను. బేండి, క్యాప్సికం ఇష్టంగా తింటాను. ఽవారితో కలిసి సాధారణ భోజనమే చేసేందుకే ఇష్టపడతాను. కార్యకర్తలతో కలిసి ప్రయాణం చేసిన సందర్భంలో వారిని ఆకలితో ఉంచకూడదనే భావనతో వారితో కలిసి భోజనం చేస్తాను. ఎక్కువగా ఇంట్లో సాధారణ భోజనమే చేస్తాను.

నాన్న ప్రజల కోసం పని చేస్తున్నారు. ప్రజలనే ఆయన కుటుంబ సభ్యులుగా భావించి గడుపుతారు. వారి కోసమే ఎప్పుడూ పరితపిస్తుంటారు.

మేమందరం నాన్న పరిస్థితిని అర్థం చేసుకుంటాం. నాన్న మా కంటే ప్రజల కోసం సమయం ఇవ్వడం అవసరం. అంటాడు రోషన్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కుమారుడు

నడిపించడం అంటే ప్రాణాలపై ఆశ వదులుకుని సమరంలోకి దిగడమే. ఎప్పుడు ఎవ్వరు ఏ దిశ నుండి దాడులు నిర్వహిస్తారో తెలియదు.

క్షణ క్షణం అప్రమత్తతే జీవితం. ఈ పరిస్థితుల్లో దళం బలోపేతం కోసం గ్రామాల్లో యువతను సిద్ధం చేయడం, దాడులు తిప్పికొట్టడంలో శిక్షణ ఇవ్వడం, రజాకార్లను పసిగట్టి సమాచారం చేరవేయడం, ఎత్తుగడల్లో యువతతో పాటుగా మహిళల సహకారాన్ని తీసుకోవడం, వంటి బాధ్యతలను ఆదేశించడంలోనే కాదు, నిర్వహించడంలోనూ బాలసిద్దారెడ్డి అవిశ్రాంతంగా శ్రమించాడు.

**కమ్యూనిస్టు పార్టీ ప్రభావం**

తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వర్గాలు, కాంగ్రెస్ శ్రేణులు ఎవ్వరి దారుల్లో వారు తమ పోరాటాన్ని కొనసాగించి రజాకార్లను ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో బాలసిద్దారెడ్డి కమ్యూనిస్ట్ ప్రభావంతో పోరాటం నడిపించాడు.

నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ రజాకార్లను తుదముట్టించడమే లక్ష్యంగా .....భైరాన్ పల్లి సంఘటన ప్రేరణగా.....తెగించి ఉద్యమంలో పాల్గొన్నసిద్దిపేట - సిరిసిల్ల దళం నాయకుడు ఎడ్ల గురువారెడ్డి సహచర్యంలో బాల సిద్దారెడ్డి పోరాట పాఠాలు అభ్యసించాడు. తీవ్రంగా ప్రబలి ఉన్న సామాజిక రుగ్మతలు. ఈ పరిస్థితుల్లో ఉద్యమం సాగించి, పేదలకు..హరిజనులకు భూమి పంపకాలు చేయించాడు.


# రెడ్డి జాగృతి - చందాదారులుగా చేరండి

రెడ్డి సామాజిక వర్గానికి చారిత్రక, వర్తమాన విషయాలకు... రాబోవు భవిష్యత్తుకు ఉపయోగపడే సమాచార వారధి...లాభాపేక్షను పక్కన పెట్టి రెడ్ల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతూనే, మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పుత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం - రూ. 400/- 3 సంవత్సరాలు - రూ. 1000/-

మరింత సమాచారం కోసం సంప్రదించండి. ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777


బ్యాంక్ ఎకౌంట్ వివరాలు : REDDY JAGRUTHI SEVA SANGAM

A/C No : 0439104000126090, IFSC Code : IBKL0000439

ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా, మనీ ట్రాన్స్‌ఫర్ యాప్ ద్వారా కూడా చందాదారులుగా చేరవచ్చు. మా గూగుల్‌పే ద్వారా 93909 06777 కి చందా పంపించిన తరువాత, ఆ స్క్రీన్‌షాట్‌తో సహా, మీ పూర్తి పోస్టల్ చిరునామాను టైప్ చేసి 9290906777 కి పంపగలరు.

# నల్గొండ జిల్లా వాసుల నీటిప్రదాత – పైళ్ల శేఖర్ రెడ్డి

పైళ్ల శేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సమితి నుండి భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అసెంబ్లీ ఎన్నికలల్లో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నియ్యాడు. పార్టీ పొలి ట్ బ్యూరో సభ్యుడు.



పైళ్ల శేఖర్ రెడ్డి 1968, జనవరి 1న రాంరెడ్డి - అనంతమ్మ దంపతులకు తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి - భువనగిరి జిల్లా, ఆత్మకూరు మండలంలోని కదిరేణి గూడెంలో జన్మించాడు.

వ్యవసాయ కుటుంబానికి చెందిన శేఖర్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని ఖమ్మంలో ఉన్న ఎస్.ఈ.ఎస్. మూర్తి పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా పూర్తిచేశాడు. శేఖర్ రెడ్డికి వనితతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. రాజకీయాలలోకి ప్రవేశించక ముందు హైదరాబాద్, బెంగుళూర్ లలో ఒక స్థిరాస్తి రంగం (రియల్ ఎస్టేట్) లో ఉన్నాడు. సివిల్ ఇంజనీర్‌గా పనిచేశాడు.

2014 అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీచేసి యువ తెలంగాణ పార్టీ అభ్యర్థి జిట్టా బాలకృష్ణారెడ్డిపై ఎన్నియ్యాడు.


పైళ్ల శేఖర్ రెడ్డి 54,686 ఓట్లు రాగా, జిట్టా బాలకృష్ణారెడ్డి 15,416 ఓట్లు వచ్చాయి. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్ పై పోటీ చేసి గెలుపొందాడు.

ఫ్లోరైడ్ కాలుష్యంతో బాధపడుతున్న నల్గొండ జిల్లా వాసులకు శుభ్ర మైన త్రాగు నీటిని అందించాడు

# మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు ఉన్న సమయంలో హైదరాబాద్ మేయర్ గా పని చేశారు తీగల కృష్ణా రెడ్డి.

2014 ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. తర్వాత టీఆర్ఎస్ లో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నుంచి కారు గుర్తుపై పోటీ చేసి ఓడిపోయారు.




తీగలపై కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన సబితా ఇంద్రారెడ్డి విజయం సాధించారు. తర్వాత రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ కు రాజీనామా చేసి గులాబీ పార్టీలో చేరారు. తర్వాత ఆమెను మంత్రివర్గంలోకి తీసుకున్నారు కేసీఆర్.

సబిత టీఆర్ఎస్ లో చేరినప్పటి నుంచి తీగల అసంతృప్తిగానే ఉన్నారు. సబితకు మంత్రి పదవి ఇచ్చాక ఆయన రాజకీయాల్లో సైలెంట్ గా మారిపోయారని చెబుతున్నారు.

సబితకు మంత్రి పదవి వచ్చాకా మహేశ్వరం నియోజకవర్గంలో తీగల హవా పూర్తిగా తగ్గిందని చెబుతున్నారు. ప్రభుత్వంతో పాటు పార్టీలోనూ పెత్తనమంతా సబిత చేతిలోకి వెళ్లడంతో ఆయన టీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు కూడా అంటిముట్టనట్లుగానే హాజరవుతున్నారు. ఈ సంవత్సరం ఆరంభంలో జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఆయన యాక్టివ్ గా పని చేయలేదు. తీగల కృష్ణారెడ్డి కోడలు అనితారెడ్డి ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఉన్నారు.

మహేశ్వరం టీఆర్ఎస్ జడ్పీటీసీగా ఉన్న తీగల అనితారెడ్డి.. జెడ్పీ చైర్మన్ పీఠం దక్కించుకోవడానికి గట్టి పోటీని ఎదుర్కొవాల్సి వచ్చింది.

మహేశ్వరం నియోజరవర్గం పరిధిలోని మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో టికెట్లన్ని సబిత సూచించిన వారికే వచ్చాయని తెలుస్తోంది. దీంతో పార్టీ కార్యక్రమాలను పట్టించుకోవడం తీగల కృష్ణా రెడ్డి పూర్తిగా మానేశారని చెబుతున్నారు.





# విజయ నగర రాజుల కాలంలో రాయలసీమ రెడ్ల వైభవం

విజయ నగర రాజుల కాలంలో రాయలసీమ ప్రాంతం నుండి వచ్చిన వీర కృష్ణారెడ్డి అను క్షత్రీయుడు పాతపల్లె, సూగూర్ గ్రామాలను కొని అభివృద్ధి చేసి ఈ సంస్థాన స్థాపనకు బీజాలు వేశాడు.

వీరి మునిమనుమడు గోపాలరావు. గొప్ప పండితుడు. పాలకుడు. ఎనిమిది భాషలలో విద్వాంసుడు. అందుకే ఇతనిని అష్టభాషి బహిరీ గోపాలరావుగా పిలుస్తారు. ఇతనికి మొదట్లో సంతానం లేకపోవడంచే బంధువుల బిడ్డ వెంకటరెడ్డిని దత్తత తీసుకున్నాడు. తరువాత సంతానం కలిగినా ఈ దత్తపుత్రుడే పాలకుడయ్యాడు.

వెంకటరెడ్డి తన దత్తుతల్లి పేర జానంపేట ను, దత్తుతండ్రి పేరిట గోపాలపేటను ఏర్పాటు చేశాడు. మొగలుల రాజ్యాధికారాన్ని ధిక్కరించాడు.

తత్ఫలితంగా దక్కను సుబేదారు జానంపేటపై దండెత్తగా వీరోచితంగా తన సేనలతో పోరాడి, చివరకు సైన్యాన్ని కోల్పోయి, దిక్కుతోచని దుస్థితిలో అభిమానవంతుడై తప్పించుకునిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతని వీరత్వాన్ని కీర్తిస్తూ ఈ ప్రాంతపు శారదగాండ్రు పాటలు కట్టి ఇప్పటికీ తెలంగాణ ప్రాంతంలో పాడుతూనే ఉంటారు.

వెంకటరెడ్డి అనంతరం అతని కుమారుడు బహిరి చినగోపాలరావు (తాతగారిపేరు) పాలకుడ య్యాడు. ఇతను కుతుబ్‌షాహీరాజులకు సన్నిహితము ఉండేవాడు.

అసఫ్ జా అర్కాట్ మీదికి యుద్ధానికి వెళ్తూ, తన రాజధాని బాధ్యతలను గోపాలరావుకు అప్పగించాడంటే, వారికి ఇతనెంత విశ్వాసియో అర్ధమవుతుంది. ఈ గోపాలరావు 1746 లో మరణించాడు. ఇతని అనంతరం ఇతని కుమారుడు సవై వెంకటరెడ్డి సూగూరు పాలకుడయ్యాడు. ఇతనే రాజధానిని సూగూరు నుండి శ్రీరంగపురం (నేటి శ్రీరంగాపురం) నకు మార్చాడు.

ఇతని కాలం నుండి దాదాపు 50 సంవత్సరాల పాటు శ్రీరంగపురం రాజధానిగా భాసిల్లినది. తరువాతి కాలంలో రాజధాని వనపర్తికి మార్చబడింది.

తొలిదశలోని వనపర్తి రాజులు 2000 మంది పదాతి దళము, 2000 మంది అశ్విక దళాలు కల సైన్యమును నిర్వహించేవారు. 1727 వరకు సంస్థానానికి సుగూరు రాజధానిగా ఉండేది. దాని పేరు మీదుగా సంస్థానాన్ని సుగూరు సంస్థానము అని పిలిచేవారు.

కానీ తర్వాత కాలంలో వనపర్తిని రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. పరిపాలనా సౌలభ్యము కొరకు సంస్థానమును "సుగూరు", "కేశంపేట్" అను రెండు తాలూకాలుగా విభజించి, ఇద్దరు తహసీల్దారులను నియమించారు.

1823లో రాజా రామకృష్ణరావు తరువాత ఆయన దత్తపుత్రుడు మొదటి రామేశ్వరరావు సంస్థానాధీశు డయ్యాడు. ఆధునిక భావాలున్న రామేశ్వరరావు మంచి పరిపాలనదక్షుడు. బ్రిటీషు పాలనా విధానాలను అనుసరించే ప్రయత్నాలు చేశాడు. 1830 కాలంలో కొల్లాపూరు సంస్థానానికి వనపర్తి సంస్థానానికీ తీవ్రమైన ఘర్షణ జరిగిందని యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య పేర్కొన్నారు. 1843 మార్చి 17న నిజాము సికందర్ ఝా, రాజా రామేశ్వర రావుకు గౌరవ చిహ్నముగా "బల్వంత్" అను బిరుదును ప్రధానము చేశారు.

# సాహిత్య వనంలో విరబూసిన వేమన పద్యరత్నాలు

వేమన పద్యాలు తెలుగు సాహిత్యవనంలో విరబూసిన రత్నాలహారాలు. వేమనయోగి పండిత లోకానికే పరిమితమైన 'వేదాంతము' ను అతి సామాన్య మానవునికి కూడా అందుబాటులో వుండేటట్లు స్వచ్ఛమైన అచ్చమైన తేనెలాంటి తేట తెలుగు పద్యాలలో వివరించిన మహానుభావుడు వేమన. తన భావాలను సూటిగాను, స్పష్టముగానురీ తన పద్యాల ద్వారా మృదుమధురమైన భాషలో విప్పి చెప్పినాడు.

ఈ స్పష్టత ప్రాపంచిక విషయాలందు మరీ ఎక్కువ. కాని వేదాంత విషయం జటిలమైనది. కనుకనే ఈ జటిలత్వము వేమనయోగి చెప్పిన వేదాంత విషయ సంబంధమైన కందాది పద్యాలలో కూడా కనిపించుచున్నది.

కొన్ని పద్యాలు ప్రపంచ విషయాలకు సంబంధించినట్టు కనిపించుచు న్నప్పటికినీ, అవి వేదాంత విషయాలను ప్రకటపరచుచున్నట్టు సూక్ష్మదృష్టి కలవారికి తెలియబడును.

ప్రతి పద్యానికి ఆనాటి చారిత్రక, నైసర్గిక, సాంఘిక నైతిక, ఆర్థిక, రాజకీయ, మత వ్యవస్థలతో సంబంధం ముడిపడివుంది. అందువల్లనే ఒకే పద్యం అనేక కోణాలలో అనేక అర్థాలను ఇవ్వగలుగుతుంది. ఇందులకు ఈ క్రింది వేమన పద్యమే నిదర్శనము.

**యువిధము లమర వేమన పద్యంబు**
**లర్థ మిచ్చు వాని నరసి చూడ**
**చూడ జూడ గలుగు చోద్యమౌ జ్ఞానంబు**
**విశ్వదాభిరామ వినుర వేమ**

వేమన మొదట అన్ని రకాల సాధనలు, యోగాలు చేసి నిజం తెలియలేక చివరకు అంభికా శివయోగి' అను గురువును చేరుకొని సేవించి, ఆతని నుండి ' అచల పరిపూర్ణ రాజయోగము' ను సంపూర్ణముగా గ్రహించినాడు.

గురువ్యాజ్ఞ ప్రకారం తాను తెలిసికొన్న యోగాన్ని ప్రజలందరకు తెలియజేయుటకు వేమన ఉద్యుక్తుడయ్యాడు. అందుకు సాధనంగా వేమన పద్యాన్ని ఎన్నుకున్నాడు.

కనుక వేమన మొదట వేదాంతి. తదుపరి కవి. కనుక ఎవరైతే వేమన యొక్క సంపూర్ణ వేదాంత వైఖరిని తెలిసికోగలరో, వారే వేమనయోగి పద్యాలకు సరియైన వ్యాఖ్యానాన్ని అందించగలరు ప్రతి పద్యానికి శబ్ద, శబ్దార్థ, లక్ష్య, లక్ష్యాలు వుంటాయి.

సంపూర్ణమైన విషయాన్ని తెలుసుకో గోరువాడు మొదట శబ్దమును విని, తర్వాత దాని అర?మును గ్రహించి, ఆ తర్వాత లక్ష్యమును తెలిసికొని, అటు తర్వాత లక్షార్థమును సాధించవలెను. ఈ గమనమును సులభతరము చేయుటకు వేమన ప్రతీ పద్యంలో ఏదో ఒక ఉపమానాన్ని చాలా అందముగా పయోగించాడు.



# పేదలంటే కొన్ని కులాలు కాదు. కోట్లాదిమంది ప్రజలు!



ఈ కింది ఉన్న మహిళ, నల్గొండ జిల్లా చండూర్ ప్రాంతానికి చెందినవారు.నిరుపేద రెడ్డి కుటుంబం. బతుకు కోసం హైదరాబాద్ వచ్చి, కర్మన్ ఘాట్ ప్రాంతంలో ఒక ఇంటిమెట్ల కింది చిన్న స్థలంలో "జొన్న రొట్టెలు" తయారు చేస్తూ ఆ కుటుంబం బతుకుతున్నారు.

ఈ జొన్నరొట్టెలతో ఆ కుటుంబ పిల్లల విద్యా, వైద్యం, జీవన ప్రమాణాలు ఎలా ఉంటాయో ఆలోచించండి? పిల్లల విద్యకు లక్షలు, కోవిడ్ లాంటి ఈ పరిస్థితి లో వైద్యానికి లక్షలు ఈ కుటుంబం ...ఈ ఆదాయంతో భరించగలదా? ఈ అగ్రకుల పేద రెడ్డి కుటుంబాన్ని ఆదుకోడానికి ఏ ప్రభుత్వ పథకం ఉందో చెప్పగలరా? ఎన్నేళ్ళు ఇలా బతుకు...

ప్రభుత్వమా... పేదరికం అనేది వ్యక్తులు, కుటుంబాలకు చెందిన సమస్య. కానీ మీరు పేదరికాన్ని కులాల కొలమానంగా తీసుకుంటే ,దేశంలో ఎట్లా పేదరికాన్ని రూపుమాపుతారు?

మారిన గ్లోబలైజేషన్ లో ప్రతికులంలో ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు. పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. కులాల ప్రకారం పేదరికాన్ని లెక్కగట్టడం అశాస్త్రీయం.

ఇలాంటి పద్ధతిలో పేదరికాన్ని లెక్కిస్తే దేశం ఎప్పటికీ అభివృద్ధి చెందదు. మీరనుకుంటున్న బంగారు తెలంగాణగా మారదు...విశ్వగురుగా మారదు. ప్రతి వ్యక్తి స్వయం సమృద్ధి సాధించేవిధంగా మీ ఆర్థికవిధానాలు, ప్రభుత్వ విధానాలు మార్చండి. భారత్‌ని విశ్వగురుగా నిలపండి. కులాల ప్రాతిపదికన పేదరికాన్ని లెక్కిస్తూపోతే... వేల కోట్లకు పడగలెత్తిన వాడు కూడా రిజర్వేషన్ ఫలితాలను అనుభవిస్తూ.. ప్రతి ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకొని లబ్ధి పొందుతూ...అబ్బో... రెడ్డి దొరలు మీకేందయ్యో అని, నోసటితో వెక్కిరిస్తూ... మా రెడ్డి తోకలను చూసి వెర్రినవ్వులు నవ్వుతాడు.

ఇలా... పోనివ్వమని మన బ్రతుకేదో బ్రతుకుతుంటే.. ఓరి వేర్రినాగన్నా...నువ్వు రౌడి రెడ్డివని, మా మేము ట్యాక్సుల రూపంలో , ఫీజుల రూపంలో చెల్లిస్తుంటే మేము అందించిన ఆర్థికసాయంతో నిలబడిన మీరా మమ్ములను విలన్లను చేసి నిలిపేది? మీకు తెలుసో తెలియదో కానీ, పల్లెల్లో ఇప్పటికి కూడా రెడ్లను చాలా గౌరవంతో పిలిచేవాళు ఉంటారు. వాళ్ళలోనే మాలో విలనిజాన్ని చూసి జంకుతూ...మమ్ముల్ని వెలివేసి బ్రతికేవాళ్ళు ఉన్నారు. ❄

# నిస్వార్థ సేవలు అందించిన ప్రజా నాయకుడు నీలం సంజీవ రెడ్డి

నీలం సంజీవరెడ్డి భారత రాష్ట్రపతి గా, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా, లోక్‌సభ సభాపతి గా, ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, సంయుక్త మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడిగా వివిధ పదవులను అలంకరించి, ప్రజల మన్ననలను పొందిన రాజకీయవేత్త, ఒక్క సారి ఎం .ఎల్.ఎ ఐతే కోట్లకి పడగలు ఎత్తుతు రాజకీయ వారసత్వాన్ని ప్రోత్సహిస్తున్న తరుణంలో వాటిని వ్యతిరేకించి ఎలాంటి హంగు ఆర్భాటాలకి పోకుండా నిస్వార్థ సేవలు అందించిన ప్రజా నాయకుడు నీలం సంజీవ రెడ్డి.

ముఖ్యంగా లోకసభాపతిగా ఎన్నిక కాగానే తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి అధికారపక్ష –ప్రతిపక్షం మంచి వాతావరణం ఏర్పరచి స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన రాయలసీమ రాజకీయ ఆణిముత్యం మన నీలం సంజీవరెడ్డి గారు .

అనంతపురం జిల్లా
ఇల్లూరు గ్రామంలో 1913
మే 18 న రైతుబిడ్డగా
సంజీవరెడ్డి జన్మించాడు.
మద్రాసు దివ్యజ్ఞాన సమాజం
పాఠశాలలోను, అనంతపురం
ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోను
చదువుకున్నాడు. 1935 జూన్ 8 న నాగరత్నమ్మను పెళ్ళి చేసుకున్నాడు. వారికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.



సంజీవరెడ్డి రాజకీయ జీవితం అనేక ఒడిదుడుకులతో కూడుకున్నది. అనేక విజయాలు, కొన్ని అపజయాలతో పాటు, కొన్ని రాజకీయపు ఎత్తుగడలతో కూడిన త్యాగాలు అతను చరిత్రలో ఉన్నాయి. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు, ఆ తరువాతి రాజకీయ చరిత్రలతో సంజీవరెడ్డి జీవితం పెనవేసుకు పోయింది.

1940 ల నుండి 1970ల వరకు రాష్ట్ర, దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన ప్రతి ముఖ్య సంఘటనతోను అతనుకు ప్రమేయముంది.

1929 లోనే మహాత్మా గాంధీ స్ఫూర్తితో చదువును పక్కనపెట్టి రాజకీయాల్లో చేరి స్వాతంత్ర్య పోరాటం వైపు దృష్టి సారించాడు.

1937లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెసు కమిటీకి కార్యదర్శిగా ఎన్నికై దాదాపు పదేళ్ళపాటు ఆ పదవిలో కొనసాగాడు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని డిటెన్యూగా జైలుకు వెళ్ళాడు. 1940, 1945 ల మధ్య ఎక్కువకాలం అతను జైలులో ఉన్నాడు.

1946లో మద్రాసు శాసనసభకు ఎన్నికయ్యాడు. 1947లో రాజ్యాంగ నిర్మాణ సంఘమైన రాజ్యాంగ సభకు ఎన్నికయ్యాడు. 1949 నుండి 1951 వరకు మద్రాసు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసాడు. 1951 లో ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు పార్టీ

అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు మంత్రిపదవికి రాజీనామా చేసాడు.

1951లో ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎన్.జి.రంగాతో పోటీ పడ్డాడు. ప్రకాశం మద్దతుగల రంగాను ఆ ఎన్నికలలో ఓడించాడు. ఆ తరువాత రంగా, ప్రకాశం కాంగ్రెసును విడిచి వెళ్ళారు.

ఈ కాలంలో సంజీవరెడ్డి జీవితంలో ఒక దుర్ఘటన జరిగింది. అతను ఐదేళ్ళ కొడుకు రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఆ విషాదాన్ని తట్టుకోలేని సంజీవరెడ్డి, పార్టీ పదవికి రాజీనామా చేసాడు. తరువాత పార్టీ పెద్దల ఒత్తిడిమేరకు రాజీనామాను ఉపసంహరించుకున్నాడు.

1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు సంయుక్త మద్రాసు రాష్ట్ర శాసనసభ సభ్యుల నుండి కొత్త రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పక్ష నాయకుణ్ణి ఎన్నుకునే సమయంలో సంజీవరెడ్డి పోటీలేకుండా ఎన్నికయ్యాడు.

ముఖ్యమంత్రి పదవి తథ్యమైనా, అప్పటి రాజకీయాల ఫలితంగా తాను తప్పుకుని టంగుటూరి ప్రకాశం పంతులుకు నాయకత్వం అప్పగించి, ఉపముఖ్యమంత్రి అయ్యాడు.

మళ్ళీ 1955లో రాజకీయాల ఫలితంగానే ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని వదులుకున్నాడు. అప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చెయ్యడానికి ఎన్.జి.రంగా నాయకత్వం లోని కృషికార్ లోక్ పార్టీ మద్దతు కాంగ్రెసుకు అవసరమైంది. అయితే బెజవాడ గోపాలరెడ్డి ముఖ్యమంత్రి అయితేనే తాము మద్దతు ఇస్తామని రంగా ప్రకటించడంతో తాను తప్పుకుని మళ్ళీ ఉపముఖ్యమంత్రి అయ్యాడు.

ఆంధ్ర ప్రదేశ్ అవతరణలో సంజీవరెడ్డిది ప్రముఖపాత్ర. రాష్ట్ర స్థాపనలో ప్రధాన, నిర్ణాయక ఘట్టమైన పెద్దమనుషుల ఒప్పందంలో ఆంధ్ర తరపున అప్పటి ఆంధ్ర ముఖ్యమంత్రి, బెజవాడ గోపాలరెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి కూడా పాల్గొని ఒప్పందంపై సంతకం పెట్టాడు.

ఆంధ్ర ప్రదేశ్ అవతరించాక, కాంగ్రెసు శాసనసభాపక్ష నాయకుడిగా బెజవాడ గోపాలరెడ్డిని ఓడించి, తాను ముఖ్యమంత్రి అయ్యాడు.

అల్లూరి సత్యనారాయణ రాజును రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవి పోటికి నిలబెట్టి, రంగాను ఓడించాడు. 1960లో అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎన్నికవడంతో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసాడు.

కాంగ్రెసు అధ్యక్షుడిగా రెండేళ్ళు పనిచేసి, మళ్ళీ 1962లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యాడు. రవాణా సంస్థల జాతీయీకరణ వివాదంలో సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుబట్టడంతో 1964 ఫిబ్రవరి 29 న తనపదవికి రాజీనామా చేసాడు. ఆపై సంజీవరెడ్డి కేంద్ర రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరించసాగాడు.

1964 జూన్ 9 న లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వంలో ఉక్కు, గనుల శాఖ మంత్రిగా చేరాడు. ఆపై రాజ్యసభకు ఎన్నికయ్యాడు.

1967లో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో కూడా కొద్దికాలం మంత్రిగా చేసాడు. 1967లో నాలుగో లోక్‌సభకు హిందూపురం నియోజకవర్గం నుండి ఎన్నికై, లోక్‌సభకు సభాపతిగా కూడా ఎన్నికయ్యాడు. సభాపతి నిష్పాక్షికంగా ఉండాలనే ఉద్దేశంతో ఎన్నిక కాగానే, కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా చేసాడు.

సభాపతిగా ఎన్నిక కాగానే, తన పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మొదటి లోక్‌సభ సభాపతి,

**తరువాత భాగం 45వ, పేజీ**

# డా.నాగేశ్వర్‌రెడ్డి.. 'విశిష్ట విద్యావేత్త' అవార్డు

ప్రపంచంలోనే అగ్రశ్రేణి గ్యాస్ట్రో ఎంటరాలజీ అసోసియేషన్ ప్రదానం చేసే 'విశిష్ట విద్యావేత్త'అవార్డుకు ఏసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ(ఏఐజీ) చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ అవార్డుకు ఎంపికైన తొలి భారతీయుడు ఆయనే.



అమెరికన్ గ్యాస్ట్రోఎంటరాలాజికల్ అసోసియేషన్ (ఏజీఏ) 2022లో ఇచ్చే వార్షిక గుర్తింపు బహుమతులలో డాక్టర్ .నాగేశ్వర్‌రెడ్డి పేరును ప్రకటించింది.

అమెరికన్ గ్యాస్ట్రోఎంటరాలాజికల్ అసోసియేషన్ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన శాస్త్రీయ పరిశోధనాసంస్థ. గ్యాస్ట్రో ఎంటరాలజీ, హెపటాలజీ విభాగాల్లో అత్యుత్తమ సహకారం అందించే, విజయాలను సాధించే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ శాస్త్రవేత్తలను వైద్యులను గుర్తించి వారికి బహుమతి ప్రదానం చేస్తుంది.

భారతదేశంలో ఎండోస్కోపిక్ విద్య కోసం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేదల కోసం డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి చేస్తున్న జీవితకాల కృషికి ఈ అవార్డే నిదర్శనం.

డాక్టర్ రెడ్డి నాయకత్వంలో ఏఐజీ హాస్పిటల్స్ ఇప్పుడు జీర్ణకోశ సంబంధ వ్యాధుల పరిశోధనలకు, ఎండోస్కోపీ శిక్షణ కోసం ప్రపంచానికి కేంద్రబిందువుగా అవతరించింది. మూడు దశాబ్దాలుగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వెయ్యి మందికి పైగా గ్యాస్ట్రోఎంటరాలజిస్టులకు అధునాతన ఎండోస్కోపీ విధానాలలో శిక్షణ ఇచ్చినట్లు ఏఐజీ వెల్లడించింది. ఏజీఏ అవార్డును ఎంతో వినమ్రంగా స్వీకరిస్తానని, భారతీయ వైద్యవిభాగం నుంచి ఒక వైద్యుడు ఎంపిక కావడం ఇదే మొదటిసారని నాగేశ్వర్‌రెడ్డి అన్నారు.

అమెరికాలో మే 21 నుంచి 24 తేదీ వరకు జరిగే 'డైజెస్టివ్ డిసీజ్ వీక్ కాన్ఫరెన్స్'లో డాక్టర్ రెడ్డిని ఈ అవార్డుతో సత్కరిస్తారు.

అమెరికన్ గ్యాస్ట్రోఎంటరాలాజికల్ అసోసియేషన్ ప్రకటించిన 'విశిష్ట విద్యావేత్త'అవార్డుకు ఎంపికైన ఏఐజి హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డికి రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు.

హైదరాబాద్ కేంద్రంగా దశాబ్దాలుగా వైద్య రంగంలో అనేక సేవలందిస్తున్న డాక్టర్.నాగేశ్వర్‌రెడ్డి ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయుడు కావడం గర్వకారణమని పేర్కొన్నారు.




డా॥ నాగేశ్వర్ రెడ్డిని అభినందిస్తూ హరీష్ రావు చేసిన ట్వీట్

# దిక్కులు పిక్కటిల్లిన "రెడ్ల సమరభేరి" గుర్తుందా...?

రెడ్డి జాగృతి, రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ శివార్లలోని గౌరెల్లి – తారామతిపేటలోని రాజాబహద్దూర్ వెంకట్రామారెడ్డి ప్రాంగణంలో 27 మే 2018 సాయంత్రం 4 గంటలకు " రెడ్ల సమర భేరి " మొదలయింది. స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి నలుమూలల నుండి రెడ్డి బంధువులు భారీ సంఖ్యలో హైదరాబాద్ బాటపట్టారు.

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రెడ్డి యువత ముందుగా ర్యాలీగా రెడ్ల సమర భేరికి కదిలారు. పెద్దమొత్తంలో జనాభా రోడ్ల మీదకి చేరుకున్నా సరే, ఇతర వాహనదారులకు ఎటువంటిఇబ్బంది కలిగించకుండా గ్రౌండ్‌కి చేరుకునే ప్రయత్నం చేశారు.

అగ్రవర్ణం పేరుతో ముద్ర వేసి, ఏ ప్రభుత్వ పథకానికి నోచుకోక, ఏ రాయితీలు అందకపోగా, కాకిని కొట్టి గద్దకు వేస్తున్న చంధంలో వ్యవహరిస్తున్న రీతికి విసిగి వేసారి ఉన్నా, శాంతియుతంగా హక్కుల పోరాటానికి, నిరసన తెలియజేస్తు వచ్చిన రెడ్డి బంధువులు, సాయంత్రం 4లోగా సభాస్థలికి చేరుకున్నారు. వాతావరణం కూడా మనకు సహకరించిందా అన్నట్లు మేఘావృతం అయి భానుని కిరణాలను దాచేసింది ఎలాంటి కష్టం కలగకుండా.

ఈ కార్యక్రమంలో హోంమంత్రి నాయిని నరసింహా రెడ్డి, రేవంత్ రెడ్డి, గద్వాల ఎమెల్యే డికె అరుణ, కార్తీక్ రెడ్డి, మాజీ ఎంపి జయప్రద, మల్‌రెడ్డి రంగారెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట రెడ్డితో పాటు వివిధ రెడ్డి సామాజిక వర్గం కార్యకర్తలు, పార్టీలకు అతీతంగా రెడ్డి నేతలు, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు రెడ్ల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

దాదాపుగా 5 లక్షల పైచిలుకు రెడ్డి బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని, అందరి దృష్టిని రెడ్ల సమర భేరి వైపు మరల్చేలా చేశారంటే ఆశ్చర్యం లేదు.

రెడ్ల సమర భేరి వేదిక నుండి...చట్టబద్ధతతో కూడిన ప్రత్యేక నిధులతో పేద రెడ్లకు చేయూతను ఇచ్చే విధంగా



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు, విద్యా ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్లు, రెడ్డి విద్యార్థులకు ప్రత్యేక గురుకులాలు, పూర్తిస్థాయి ఫీజు రీయంబర్స్మెంట్ వర్తింపు, విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్య కోసం విదేశీ విద్యా నిధి ఏర్పాటు, కటాఫ్ మార్కులు, వయోపరిమితి సడలింపు వర్తింపజేయడం,

60 ఏళ్లు నిండిన రైతులకు అన్నదాత పేరుతో 5 వేల రూపాయల పింఛను మంజూరు, స్వయం ఉపాధి రంగాలలో యువతకు ప్రభుత్వం నుండి చేయూత. పొలం బాటలో మరణించిన రైతన్న కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

రెడ్ల సమర భేరి ప్రతి రెడ్డి బంధువుకు మేలు కలిగే విధంగా, విద్యార్థులకు, రైతులకు , యువత, మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం ముందు ఉంచింది.

ప్రభుత్వ ప్రతినిధిగా సభకు ఆహ్వానించిన నాయిని నరసింహా రెడ్డి, మన డిమాండ్‌లపై ప్రభుత్వం నుండి త్వరలోనే ఒక సానుకూల నిర్ణయం వస్తుందని, ఆశాభావం వ్యక్తం చేశారు.

ఒకప్పటి ఆర్థిక స్థితిగతులు ఇప్పటికి ఆపాదించి, అగ్రవర్ణం పేరుతో 80 శాతం పేదరికం ఉన్న రెడ్లను అన్ని సంక్షేమ పథకాలకు దూరం చేయడం సరియైనది కాదని, రాజ్యాంగంలో సవరణలు కొత్త కాదని, ప్రజల క్షేమం దృష్టిలో ఉంచుకొని, తగిన విధంగా సవరణలు చేసి, పేద రెడ్లకు సరియైన న్యాయం జరిగే విధంగా చూడాలని వక్తలు ఉద్ఘాటించారు.

అగ్రకులాలలో పేదలు ఉన్నారనీ, రెడ్డి సామాజిక వర్గంలోనూ...పిల్లలను స్కూళ్లకు పంపలేని కుటుంబాలు ఉన్నాయనీ, కళ్యాణలక్ష్మి పథకం వర్తించే విధంగా, అదే విధంగా జిల్లాలవారీగా గురుకులాల ఏర్పాటుకు చర్యలు తీసుకునే విధంగా చూస్తామని, సాధించే వరకు మీ వెంట నేనున్నానని నాయిని నరసింహా రెడ్డి హామీ ఇచ్చారు.

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర జనాభాలో 15 శాతం ఉన్న రెడ్లకు 1.70 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో 100 కోట్లు కేటాయించలేక పోయారా అని, రెడ్డి అంటే పౌరుషం, సహనంతో కూడిన సహసం, ఆపదలో ఉన్న వాడిని ఆదుకునే తత్వం, రెడ్డి కులం కాదని ఒక గుణమని, ఐదు లక్షలపైగా రెడ్డి బంధువులు ఒక చోట చేరి, రెడ్డి సమరభేరి నిర్వహిస్తుంటే, కనీసం చిన్న టీవి స్క్రోలింగ్ కూడా వేయలేక పోయారా...అని మీడియాను విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి బలిదానాలు ఎక్కడకి పోయాయని, తెలంగాణ రాష్ట్ర సాధనలో రెడ్లను తక్కువ చేసి చూపే






ప్రయత్నం చేశారన్నారు. 20% రెడ్లు మాత్రమే...మీరు అనుకునే స్థాయిలో ఉన్నారని, మిగిలిన 80 శాతం మంది రెడ్లు పేదరికంలోనే ఉన్నారని, అగ్రవర్ణం పేరుతో ఈ 80 శాతం మంది బ్రతుకును కూడా రోడ్డు మీదకి ఈడుస్తున్నారని ఆరోపించారు. అగ్రవర్ణం పేరుతో పేదలకు కూడా సంక్షేమం అందకుండా చేస్తున్నారని, రిజర్వేషన్లు కులం పేరుతో కాకుండా, ఆర్థిక పరిస్థితి దృష్టా కల్పించే విధంగా చర్చలు జరగవలసిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. రెడ్ల సమరభేరి జరిగిన తరువాత ప్రభుత్వం దృష్టి కోణంలో మార్పు సుస్పష్టంగా తెలిసింది. సభ జరిగినది. జూన్‌లో హుజూరాబాద్‌లో రైతుబంధు పథకం ప్రారంభించిన సందర్భంగా అగ్రవర్ణ పేదలకు కూడా సాయం అందే విధంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం అవుతుందని సి.యం కేసిఆర్ ప్రకటించారు. ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం జరిగింది. ఆ తరువాత రాష్ట్ర బడ్జెట్‌లో కూడా రెడ్డి హాస్టల్ డెవలప్‌మెంట్ కోసం, రెడ్డి కమ్యూనిటీ హాల్ కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. మరో సమరానికి సమర శంఖారావం పూరించింది రెడ్డి జాగృతి, రెడ్డి జేఏసీ సంయుక్తఆధ్వర్యంలో... సింహ గర్జన మొదల వబోతుంది...సిద్ధంగా ఉండండి.

### 41వ, పేజీ తరువాత

సంజీవరెడ్డి.

1969 జూలై 19 న సభాపతి పదవికి రాజీనామా చేసి, రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసాడు. కాంగ్రెసు అంతర్గత రాజకీయాల ఫలితంగా అతను, మరో తెలుగువాడు - వి.వి.గిరి - చేతిలో కొద్ది తేడాతో ఓడిపోయాడు.

దాంతో సంజీవరెడ్డికి కొద్దికాలం రాజకీయ గ్రహణం పట్టింది. 1975 లో జయప్రకాశ్ నారాయణ్ హైదరాబాదులో జరిపిన పర్యటనతో రాజకీయాల్లో తిరిగి క్రియాశీలకంగా మారాడు.

1977లో ఎమర్జెన్సీ తరువాత, జనతాపార్టీ ప్రభంజనం దేశాన్ని చుట్టుముట్టి కాంగ్రెసును అధికారం నుండి దింపివేసినపుడు, ఆంధ్ర ప్రజలు మాత్రం కాంగ్రెసుకు పట్టం కట్టారు. 42 స్థానాలకుగాను, 41ని కాంగ్రెసు గెలుచుకుంది. జనతాపార్టీ గెలిచిన ఒక్క స్థానమూ సంజీవరెడ్డిదే. మళ్ళీ లోక్‌సభ సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అయితే మళ్ళీ పదవికి రాజీనామా చేసి – ఈసారి నాలుగు నెలల్లోనే – రాష్ట్రపతి పదవికి పోటీ చేసాడు.

పోటీలో ఉన్న 37 మందిలో ఒక్క సంజీవరెడ్డి నామినేషను తప్ప మరెవరిదీ చెల్లకపోవడంతో, అతను ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఇప్పటివరకు ఏకగ్రీవంగా ఎన్నికైన ఒకేఒక్క రాష్ట్రపతి సంజీవరెడ్డి.

1982 లో రాష్ట్రపతి పదవినుండి దిగిపోయాక, రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుని బెంగుళూరులో స్థిరపడ్డాడు. 1996 జూన్ 1 న నీలం సంజీవరెడ్డి మరణించాడు. "నువ్వో కాంట్రాక్టరువని నాకు తెలుసు.. దీనిలో ఏమి రానుందో కూడా తెలును. నీ క్షేమం కోరుకునేవాడివయితే, ఈ ఉత్తరం వెనక్కి తీసేసుకో. లేదూ, దీన్ని తెరిచి చూడమంటావా.., ఆపై నేను తీసుకోబోయే చర్యకు సిద్ధంగా ఉండు" అని అన్నాడు. మరో మాట లేకుండా ఉత్తరాన్ని తీసేసుకున్నాడు.


# వెటకారంగా ఉన్నా...వాస్తవమిదే...!

తరతరాలుగా రెడ్లు పాలనా వర్గాల్లో ఉన్న మాట వాస్తవం అయినప్పటికీ.... అందరూ రెడ్లు ఆ స్థాయిలో లేరు అనేది కూడా వాస్తవం. రెడ్లల్లో 5% కుటుంబాలు వ్యాపార రాజకీయ రంగాల్లో అగ్రగణ్యులుగా రాణిస్తున్నారు.

4% ఉన్నత కుటుంబాలుగా ఉన్నారు. 5% ఉన్నత మధ్యతరగతి కుటుంబాలుగా ఉన్నారు. 86% పేద మధ్య తరగతి కుటుంబాలుగా ఉన్నారు.

అయినప్పటికీ రెడ్డి అంటేనే అదొక హోదాగా, దురహంకారంగా, దుర్మార్గానికి ప్రతీకగా భావిస్తూ సామజిక దాడులు నిర్వహిస్తున్నారు. రెడ్ల చరిత్ర గురించి ఎందుకు మాట్లాడకూడదు..?

అది మన హక్కు. రెడ్ల త్యాగాలు పోరాట పటిమ గురించి ఎందుకు రాయకూడదు..? అది మన దైర్యసహాసాలు. రెడ్లమని ఎందుకు చెప్పుకోకూడదు. పేరు వెనుక రెడ్డి అని ఎందుకు పెట్టుకోకూడదు... అది మన జన్మత: సంక్రమించిన హక్కు.



రెడ్లందరూ రాజులు కాదు. రెడ్లందరూ దొరలు కాదు. రెడ్లల్లో రాజులు దొరలు ఉన్నారు. అంత మాత్రానికి అందరూ ఆర్థిక స్థితిమంతులా? అదే వాస్తవం అనుకుంటే చరిత్రలో తురకలు, యాదవులు, కుమ్మరులు, గౌడులు రాజ్యపాలన చేశారు. మరి వారు పాలక వర్గాల కింద చేర్చి, స్థితిపరులంటే ఒప్పుతుందా...? మన సమాజం...?

మరి ఆ జనాభా మొత్తం స్థితిమంతులే అనుకుంటే సరిపోతుందా?

ఒక్క రెడ్ల వర్గం మీదే ఎందుకు సాంఘిక దాడులు అనివార్యం అయ్యాయి? కులం పేరుతో మాట్లాడితే కేసులు అవుతున్న వేళ, కులం సర్టిఫికేట్లు పెట్టి రిజర్వేషన్లు ఎందుకు పొందుతున్నారు...కులం పేరుతో వేరు చేయడం కులవివక్ష అయితే, అదే కులం సాకుతో మమ్ముల్ని సీట్లు ఇవ్వరు...అదే కులం పేరుతో జాబ్ క్వాలిఫై కావడం లేదు. మరి దీనిని వివక్ష పేరుతో పిలవకూడదా...?

సర్వాయిపాపన్న త్యాగధనుడు అని పాట రాసినా, కథనం రాసినా, అంగీకరించే వర్గాలు..... కొండవీటి రెడ్ల గురించి రాస్తే ఎందుకు అంగీకరించడం లేదు.

ఆంగ్లేయుల పై స్వాతంత్ర భారతం గురించి పోరాడిన మొట్ట మొదటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అని ఎందరికి తెలుసు...? వారి దాడులవెనుక దాగిన చారిత్రక కోణాలు ఎందరికి తెలుసు...?

కేవలం రెడ్ల పేదరికమే కాదు, రెడ్ల త్యాగాలు ధర్మాలు పాలన గురించి, భావి తరాలకు తెలియ జేయాల్సిన అవసరం ఉంది. ఎవ్వరు స్పందించినా స్పందించక పోయినా రెడ్లను అన్నీ కోణాల్లోంచి నేను వెలికితీస్తాము.

నేను రెడ్ల గురించి రాస్తున్నాము అంటే రెడ్డి గొప్పవాడు అని ఢంకా మోగించడం కాదు. వాస్తవం చెప్పాలంటే నాయకులుగా ఎదిగిన రెడ్లు ప్రజల కోసమే పనిచేస్తున్నారు. ఆ ప్రజల్లో రెడ్లను విస్మరిస్తున్నారు.

రెడ్డికి పని చేస్తే, ఇతర వర్గాల ఓటు బ్యాంకు దూరమౌతుందని భయపడుతున్నారు. ఒక రెడ్డి తాను ఎదగడం కోసం సొంత సామాజిక వర్గాన్ని, ఉద్దేశ్య పూర్వకంగా తొక్కి పెడ్తున్నాడు. మరి పేద మధ్య తరగతి రెడ్ల పరిస్థితి ఏమిటీ? చరిత్రలో గమనిస్తే రెడ్ల ఉనికి నాయకురాలు నాగమ్మ దగ్గరనుండి కనిపిస్తుంది. అంతకు పూర్వం కాపులుగా రెడ్ల ప్రస్థానం గ్రామాలను కాపు గాస్తూ కనిపిస్తుంది.

తరువాతి కాలంలో కాకతీయ సామంతులు, స్వతంత్ర రెడ్డి రాజులు, కనిపిస్తారు. స్వతంత్ర తొలి సంగ్రామంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో రెడ్ల పాత్ర తిరుగులేనిది. ఈ పాలనా దక్షతలో రెడ్లు ప్రజల కోసం మాత్రమే పనిచేశారు అనేది వాస్తవం.

ఇవన్నీ చెప్పకూడదా? చెప్పడం లేదా స్మరించుకోవడం దుర్మార్గమా? అహంకారమా? అస్సలే రెడ్ల పరిస్థితి బాగోలేదు. మళ్ళీ రెడ్ల త్యాగాల చరిత్రను చెబితే రెడ్లకి కష్టాలు లేనట్టుగా ఇతరులకు అర్థం అవుతుంది అనడం నిజంగా హాస్యాస్పదం.

రెడ్లు ఇప్పటికీ పాలన చేస్తున్నారు. చరిత్ర చెప్పినంత మాత్రాన ఇక్కడ జరిగే నష్టం ఏం లేదు. మొత్తానికి రెడ్లు చాలా వరకు చితికి పోయారు. అయినప్పటికీ ఒక దర్పం మాత్రం మిగిలి ఉంది. దీన్ని అహంకారం అనుకోవడం పొరపాటు. ఇప్పుడు అన్నీ వర్గాల్లో పాలకులు, బయలుదేరారు. కాబట్టి ఆ కులాలను కూడా అగ్రకులాల్లో చేర్చాలి. లేదా ఆర్థిక పరిస్థితి ఆధారంగా విభజన చేయాలి.

70 ఏళ్లుగా ఒకే రాజ్యాంగ సూత్రాలు అమలు చేయడానికి కాకుండా 10 సంవత్సరాలకు ఒకసారి రిజర్వేషన్ పొందుతున్న వర్గాల ప్రగతి, స్థితిగతులను అధ్యయనం చేసి, ఆ తరువాత వర్తింపజేయాలనే అంశాన్ని మరచి, అదే పద్ధతిని కొనసాగిస్తూ వస్తున్నా నోరు మెదపని పాలకులకు, అన్ని ప్రభుత్వ పథకాలకు రాయితీలకు నోచుకోని అగ్రవర్ణాలు గుర్తుకు వచ్చేది ఎప్పుడయ్యా అంటే... ఎన్నికలలో ఓట్లు వేయడానికి మాత్రం అగ్రకులాల ముద్ర వేయబడి, సమాజానికి అవసరం లేని పేద, మధ్య తరగతి రెడ్లు లెక్కలోకి వస్తారు.

ప్రతి రెడ్డి మరో రెడ్డి ఉన్నతికి సహకరించండి. మరో రెడ్డిని గౌరవించండి. ఈ రోజు మన వాళ్లదాకా వచ్చిన సమస్య, మన దాకా రాదంటారా...? కొంత వినడానికి కఠినంగా అనిపించినా సరే...మన రెడ్డి సామాజిక వర్గంలో ఐఖ్యత తక్కువ.

సాటి రెడ్డి బాగుకోరి ఉన్నతికి సహకరించే వారు ఏమో తెలియదు కానీ, తిరోగమన దిశగా నడిపించడానికి అహర్నిషలు కృషి చేసే మహానుభావులు కరువంటారా...? మనలో మనం ఇలా లోకువ అవుతూ పోతే, వారందరికి మనం లోకువగా కనిపించక మానుతామా...? ●





# చీకట్లో నీడలు | రాజ్యాంగంపై అంబేద్కర్ చివరి స్పీచ్

"రాజ్యాంగం మంచి చెడుల గురించి నేను మాట్లాడను. ఎందుకంటే అమలు చేయడానికి మనం ఎంచుకునేవాళ్లను బట్టి మంచి రాజ్యాంగం చెడుగా మారిపోవచ్చు. అమలు చేసే వాళ్లను బట్టే చెడు రాజ్యాంగం కూడా మంచిగా మారిపోవచ్చు."

"దేశానికి అవసరమైన చట్టవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థల నిర్మాణాన్ని మాత్రమే ఈ రాజ్యాంగం అందిస్తుంది. ప్రజలు, రాజకీయ పార్టీలు వారి ఆకాంక్షలు, రాజకీయాల కోసం అనుసరించే మార్గాలను బట్టే ఈ వ్యవస్థల పనితీరు ఆధారపడి ఉంటుంది."





"భారత ప్రజలు, రాజకీయ పార్టీలు భవిష్యత్ లో ఎట్లా వ్యవహరిస్తారో ఎవరు చెప్పగలరు? వారి లక్ష్యాలను సాధించుకోవడానికి రాజ్యాంగ విధానాలనే అనుసరిస్తారా? లేక విప్లవ ఆలోచనలను కోరుకుంటారా అన్నది ఎవరికి తెలుసు?

వారు విప్లవ మార్గాలనే ఎంచుకుంటే రాజ్యాంగం ఎంత మంచిదైనా సరే, ఫెయిలవుతుందని వేరే చెప్పనక్కరలేదు. ప్రజలు, వారి రాజకీయ పార్టీలు ఎట్లా ప్రవర్తిస్తారన్నది చెప్పకుండా రాజ్యాంగం మంచిచెడులపై మాట్లాడడంలో అర్థం లేదు."

"కేంద్రం,రాష్ట్రాల మధ్య చట్టవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థల అధికారాల విభజనను రాజ్యాంగమే చెప్పడం సమాఖ్య వ్యవస్థ మౌలిక సూత్రం. ఇదే సూత్రం మన రాజ్యాంగంలో ఉంది. ఇందులో ఎలాంటి లోపం లేదు. అందువల్ల రాష్ట్రాలను కేంద్ర పెత్తనం కింద ఉంచారనడం సరికాదు. అధికారాల విభజన హద్దులను కేంద్రం తనకు తానుగా మార్చలేదు. న్యాయవ్యవస్థ కూడా వీటిని మార్చలేదు."

"సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం కొనసాగలేదు. సామాజిక ప్రజాస్వామ్యం అంటే ఏంటి? ఇది స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాన్ని జీవనసూత్రాలుగా గుర్తించే మార్గం. ఈ మూడింటిని వేర్వేరుగా చూడడానికి వీలులేదు. వీటిలో ఏ ఒక్కదాన్ని వేరుచేసి చూసినా ప్రజాస్వామ్య లక్ష్యమే దెబ్బతింటుంది."






# తెలంగాణ పోరాటంలో రావి నారాయణరెడ్డి

రావి నారాయణరెడ్డి, కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ పోరాటంలో ముఖ్యుడు. ఆయన సంఘ సంస్కర్త, ఉదార ప్రజాస్వామ్యవాది. ఆంధ్రమహాసభ ప్రారంభించిన సాంస్కృతికోద్యమాన్ని క్రమానుగుణంగా వామపక్ష సాయుధ పోరాటంగా పరివర్తన చేసిన గొప్ప నాయకుడు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యునిగా కూడా ఆయనను పేర్కొనవచ్చు.

యాదాద్రి - భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో 1908, జూన్ 5న భూస్వామ్య కుటుంబంలో జన్మించాడు.

రావి నారాయణరెడ్డి తొలిదశలో ఆంధ్రమహాసభ, ఆంధ్రజనసంఘం ఏర్పరిచిన సాంస్కృతిక చైతన్యం వల్ల ప్రభావితమైనాడు నిజాం పరిపాలనలో తెలంగాణాలో రాజకీయ చైతన్యం లేని స్థితిలోనే ఆయన పోరాటాన్ని ప్రారంభించాడు రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం యెల్లారెడ్డితో కలసి 1930 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి మరీ పాల్గొన్నాడు.



1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్యదర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించాడు రెండు వసతి గృహాలను నిర్వహించాడు.

1930లో బ్రిటిష్ ప్రభుత్వం మహాత్మా గాంధీని అరెస్టు చేయగా, దానికి నిరసనగా హైదరాబాద్‌లోని హస్మద్ గంజ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించాడు. బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడాడు. హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ అధికారిగా వ్యవహరించే బ్రిటిష్ రెసిడెంట్, తన గూఢచారుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకుని, కొత్వాల్ రాజబహదూర్ వెంకట రామారెడ్డిని ఇంటికి పిలిపించి రావి నారాయణరెడ్డిని హెచ్చరించవలసిందిగా సూచించాడు.

పాతికేళ్ళ ప్రాయంలోపుగానే దేశభక్తి, రాజకీయ పోరాటం పట్ల దృఢచిత్తాన్ని ఏర్పరుచుకున్నాడు. 1931లో దేవరకొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలకు తన తోటి విద్యార్థులను పోగుచేసి పాదయాత్రగా ఆంధ్రోద్యమాన్ని ప్రచారం చేస్తూ హైదరాబాద్ నుంచి దేవరకొండ చేరుకున్నాడు.

నిజామాంధ్ర మహాసభలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్యసమాజ్, హిందూ మహాసభలతో కలిసి పనిచేసిన కమ్యూనిస్టుగా ఆయన ఆచరణ విశిష్టమైనది. ప్రజాజీవితంలో ఉన్న నాయకులు ఒక కీలకమైన చారిత్రక సన్నివేశంలో సిద్ధాంతపరంగా విభేదించే శక్తులతో ఐక్య సంఘటన ఏర్పరచి ఏకతాటిపై ఉద్యమాన్ని ఎలా నిర్మించవచ్చో తన ఆచరణ ద్వారా

నిరూపించిన ప్రజాస్వామికవాది 'రావి'. 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్‌పై పోటీచేసి నెహ్రూకన్నా అధిక ఓట్లతో గెలిచి, పార్లమెంటరీ రాజకీయ రంగంలో చరిత్ర సృష్టించిన ఖ్యాతి ఆయనకే దక్కింది.

ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజాపోరాటానికి చూపునిచ్చిన జననేతగా ప్రసిద్ధుడు. ఆంధ్ర మహాసభకు ఆధ్యక్షుడుగా పనిచేశాడు. తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ లో చాలాకాలం పనిచేశాడు. రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం ఎంతో శ్రమించాడు. నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం.

1946-48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో నిజాం పోలీసుల దాష్టీకాన్ని, మతదురహంకారులైన రజాకార్ల ఆగడాలనూ అరికట్టడ్డానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటుచేసాడు.

జాతీయోద్యమం బలంగా వేళ్లూనుకున్న ప్రాంతాల్లో మాత్రమే కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉంటుందని, అందుకు కారణం ఉద్యమంలో పాల్గొన్న అనుభవం వలన వాళ్లు కేవలం విడివిడి వృక్షాలను కాక, మొత్తం అరణ్యాన్ని చూడగలరన్నది ఆయన విశ్వాసం.

ఆంధ్రమహాసభ కార్యకలాపాల్లో క్రియాశీలంగా పాలుపంచుకొన్న అనుభవంతో రాటుదేలడం వల్లే తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టులు గణనీయమైన విజయాలను కైవసం చేసుకోవడం సాధ్యమైందని ఆయన తరచు అంటుండేవాడు.

1941లో నల్లగొండ జిల్లా చిలుకూరులో జరిగిన ఎనిమిదవ నిజామాంధ్ర మహాసభకు, 1944లో భువనగిరిలో జరిగిన మహాసభకు ఆయనే అధ్యక్షత వహించాడు. భువనగిరి సమావేశాల్లోనే ఆంధ్రమహాసభ అతివాద, మితవాద శిబిరాలుగా చీలిపోయింది.

దేశ స్వాతంత్ర్యానికి ముందు సాగిన సాయుధ పోరాటాన్ని వ్యూహాత్మకంగా సమర్థించిన రావి నారాయణరెడ్డి 1947 తరువాతి కాలంలో పోరాటాన్ని కొనసాగించాలనే 'మెజారిటీ' నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను, సమ సమాజ ఆకాంక్షలతో కలగాపులగం చేయడం వల్లే పార్టీ, 1948 ఫిబ్రవరిలో పోరాటం కొనసాగించాలనే తప్పుడు నిర్ణయం తీసుకుందన్నది ఆయన ప్రగాఢ విశ్వాసం.

చరిత్ర ఆయన మార్గమే సరైనదని తీర్పు చెప్పడం విశేషం. కాళోజీ నారాయణరావు ప్రవచించిన 'వేరు తెలంగాణ'ను తాత్వికంగా వ్యతిరేకించడంతో ఆగక, తాను ఎన్నటికీ 'వీరతెలంగాణ' వాదిగానే ఉంటానని చాటిన తెలంగాణ ముద్దుబిడ్డ రావి నారాయణరెడ్డి. తన స్వంత భూమిని 200 ఎకరాలు దానం చేశాడు

1946-48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో మతదురహంకారులైన రజాకార్ల ఆగడాలను అరికట్టడ్డానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటుచేసాడు.

1941, 1943 సంవత్సరాల్లో భువనగిరిలో జరిగిన పదకొండవ, పన్నెండవ ఆంధ్ర మహాసభలకు వీరు అధ్యక్షత వహించి,ఆ సభను విజయవంతం

చేశాడు.

మహాత్మాగాంధీ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు తన భార్య సీతాదేవితో వెళ్ళి కలిసి తన భార్య ఒంటిపై ఉన్న నగలన్నింటినీ తీసి గాంధీ చేతిలో పెట్టి, హరిజన సేవక సంఘానికి ఇవ్వమని గాంధీజీని అభ్యర్థించాడు.

హైదరబాదు సాయుధ పోరాట సమయంలో తన స్వంత భూమి వందల ఎకరాల భూమిని రైతులకు పంచిన ఉదారవాది. నారాయణ రెడ్డి గారు తన 23 ఏళ్ల వయసులో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్య దర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించాడు

రెండు వసతి గృహాలను నిర్వహించాడు. 1952లో భారతదేశంలో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసి నెహ్రూకన్నా అధిక ఓట్లతో గెలిచి పార్లమెంటరీ రాజకీయ రంగంలో చరిత్ర సృష్టించాడు.

1932లో తక్కర్ బాబా అఖిల భారత హరిజన సేవక్ సంఘ్‌ను స్థాపించాడు. హైదరాబాద్ విభాగానికి సరోజినీనాయుడును అధ్యక్షురాలిగా, కార్యదర్శిగా రావి నారాయణరెడ్డిని నియమించాడు.

1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను స్థాపించిన వారిలో రావి ముఖ్యులు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విధించిన నిషేధం ఎత్తేయాలని అక్టోబరు 24న తొలిబ్యాచ్ సభ్యుడిగా సత్యాగ్రహం చేశాడు.

1928లో ఆంధ్రమహాసభ ఏర్పడింది. 1941-44-45ల్లో మూడుసార్లు రావి అధ్యక్షునిగా పనిచేశాడు. వితంతు వివాహాలు, అక్షరాస్యతా కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఆంధ్రమహాసభను క్రియాశీల రాజకీయ సంస్థగా మలిచాడు. 20 ఎకరాల భూమిని మించి కలిగి ఉండరాదు అని కమ్యూనిస్ట్ పార్టీ తీర్మానించింది. ఆ స్ఫూర్తిని గాంధేయవాది అయిన రావినారాయణరెడ్డి స్వీకరించాడు తనకు సంక్రమించిన భూమిలో 20 ఎకరాలను మాత్రమే ఉంచుకుని 500 ఎకరాలను రైతుకూలీలకు పంచిపెట్టాడు.

రావి నారాయణరెడ్డి నాస్తికుడు . కుటుంబసభ్యులు మందిరానికి వెళ్తే కాదనని ప్రజాస్వామ్యవాది. రావి తన వివాహానంతరం ఒక విల్లు రాశాడు.

తాను మరణిస్తే తన భార్య వైధవ్య ప్రతీకలను ఆమోదించరాదని, కట్టూబొట్టులతో సలక్షణంగా ఉండాలని కోరాడు. ఆవె తన అభీష్టానుసారం జీవించవచ్చనీ రాసాడు. భార్య మరణించిన అరవై ఏళ్లకు 1991 సెప్టెంబర్ 7న రావి మరణించాడు.

తన అస్థికలను గంగానదిలో కలపవద్దని, పొలంలో చల్లితే చాలనీ అన్నాడు. ఆ మేరకు వారసులు పచ్చని పొలాల్లో రావి 'విభూది'ని చల్లారు.

హైదరాబాదు లోని బంజారా హిల్స్ నందలి ఒక ఆడిటోరియంకు "రావి నారాయణరెడ్డి స్మారక ఆడిటోరియం కాంప్లెక్స్" గా 2006 లో నామకరణం చేసారు.

అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి "రావినారాయణ రెడ్డి మెమోరియల్ నేషనల్ ఫౌండేషన్ పురస్కారం" ను కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన ఎ.బి.బర్ధన్ కు అందజేసాడు. 1991, సెప్టెంబర్ 7 న ఆయన తుదిశ్వాస విడిచాడు.

(23వ, పేజీ తరువాతి భాగం)

(23వ, పేజీ తరువాతి భాగం)

తొలి మహిళ హోం మంత్రి గా చరిత్ర సృష్టించింది.

2014లో కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో ఒక్కరికే అవకాశం అని అధిష్ఠానం సూచించడంతో ఆమె పోటీకి దూరంగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో సబిత తనయుడు కార్తీక్‌రెడ్డి చేవెళ్ల ఎంపీగా పోటీ చేశాడు.

2018లో జరిగిన ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసి టిఆర్ఎస్ అభ్యర్థి తీగల కృష్ణారెడ్డి పై గెలుపొందింది. 2019, మార్చి 14న టిఆర్ఎస్ పార్టీలో చేరింది.

2019 సెప్టెంబరు 8న ముఖ్యమంత్రి కెసీఆర్ రెండవ మంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసింది. ఆమెకు విద్యాశాఖ ను కేటాయించారు.

రాజశేఖరరెడ్డి హయాంలో తొలిసారి రాష్ట్ర మంత్రిగా పని చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఇచ్చిన అవకాశంతో ఆమె ఏకంగా హోం శాఖ మంత్రిగా పనిచేశారు.

ఎన్టీఆర్ మంత్రివర్గంలో భర్త ఇంద్రారెడ్డి హోం శాఖ నిర్వహించగా, వైఎస్ హయాంలో సబిత సైతం హోం శాఖ నిర్వహించడం విశేషం. 2008 లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో చేవెళ్ల ఎస్సీ రిజర్వుడ్ గా మారడంతో 2009 లో ఆమె మహేశ్వరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు.

వైఎస్ రాజశేఖర రెడ్డి సాహసోపేతమైన తన పాదయాత్రను చేవెళ్ల నుంచే ప్రారంభించారు. ఒక చెల్లిగా సబితపైన చూపిన అభిమానంతో వైఎస్ ఏ కార్యక్రమం చేపట్టినా చెల్లెమ్మ చేవెళ్ల నుంచి ప్రారంభించడం కూడా సబిత రాజకీయ కీర్తి మరింత పెరిగింది. ఈ కారణంగానే ఆమెకు చేవెళ్ల చెల్లెమ్మగా కూడా పేరొచ్చింది.

2014 ఓటమిని చవిచూసిన సబితా ఇంద్రారెడ్డి ఈసారి మహేశ్వరం నుంచి మళ్లీ బరిలో నిలిచారు. ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు.

## విద్యార్థులకు ఉచిత కోచింగ్

**పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిరుద్యోగుల కోసం ఓ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న వేలాది ఉద్యోగాల భర్తీ కోసం తెలంగాణ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో నోటిఫికేషన్లు విడుదల చేస్తోంది.**


**ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో వేల రూపాయల ఫీజులు కట్టి కోచింగ్ తీసుకోలేని పేద విద్యార్థుల కోసం ప్రభుత్వమే ఉచితంగా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన నియోజకవర్గంలోని నిరుద్యోగులకు అండగా నిలిచారు.**

**పోటీ పరీక్షల్లో రాణించేలా వారికి తగిన శిక్షణ తరగతులను ఏర్పాటు చేసేందుకు ముందుకువచ్చారు. చల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గంలోని పరకాల మున్సిపాలిటీతోపాటు పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాల్లోని నిరుద్యోగులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది.**

# విధినెదిరించిన ధీరుడు - కంచర్ల భూపాల్ రెడ్డి

కంచర్ల భూపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున నల్గొండ శాసనసభ నియోజకవర్గం శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

కంచర్ల భూపాల్ రెడ్డి 1973, మే 5న మల్లారెడ్డి - కౌసల్య దంపతులకు తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, ఉరుమడ్ల గ్రామంలో జన్మించాడు.



ఆయన 1990లో 10వ తరగతి వరకు ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్తి చేసి, చిట్యాల రవి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ (1990-1993), హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో బీకాం పూర్తి చేశాడు.

నల్లగొండ ఎమ్మెల్యేగా గెలవడమే తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ఘటన అని గతంలో మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ కంచర్ల భూపాల్ రెడ్డి చెప్పారు.

'నా చిన్నతనంలో రోడ్డు ప్రమాదం జరిగింది. చేయి విరిగింది. ఆస్పత్రికి వెళ్తే డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా చెయ్యిని తొలగించారు. అప్పుడు చాలా బాధ కలిగింది. రెండోసారి నాకు కూతురు పుట్టిన తర్వాత ఆమె నడవలేదని తెలిసినప్పుడు కూడా చాలా బాధ కలిగింది.

కానీ, నా కూతుర్ని దేవుడు నడిపిస్తాడన్న నమ్మకం నాకు ఉంది' అని ఆయన చెప్పారు. భూపాల్ రెడ్డికి రమాదేవితో వివాహం జరిగింది. వారికి ఒక కుమార్తె

తెలుగుదేశం పార్టీతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన భూపాల్ రెడ్డి, 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై 10,547 ఓట్ల తేడాతో ఓడిపోయాడు.

2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్ పై పోటీ చేసి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై 23,698 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు.

ప్రస్తుతం నల్గొండ ఎమ్మెల్యే గా విధులు నిర్వహిస్తున్నాడు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి శుక్రవారం పల్లె నిద్రకు ఉపక్రమించారు.

సాయంత్రం 5 గంటలకు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గ్రామస్తులు, అధికారులతో కలిసి గ్రామంలోని వీధుల్లో పర్యటించారు. మురికి కాలువలు, సీసీ రోడ్లను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యల గురించి ఆరాతీశారు.

పార్టీ నూతన సారథులుగా బాధ్యతలు స్వీకరించిన వారు చిత్తశుద్ధితో పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.

# ప్రజాహృదయ విజేత - గండ్ర వెంకటరమణారెడ్డి

గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున భూపాలపల్లి శాసనసభ నియోజకవర్గం శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.




2009 నుండి 2014 వరకు ప్రభుత్వ విప్ గా పనిచేశాడు. వెంకటరమణారెడ్డి 1965, మే 5న మోహన్ రెడ్డి - సుశీల దంపతులకు తెలంగాణ రాష్ట్రం, వరంగల్ గ్రామీణ జిల్లా, పరకాల మండలంలోని పరకాలలో జన్మించాడు.

హైదరాబాదులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి 1987లో పాలిటెక్నిక్ ((లైసెన్స్ పొందిన సివిల్ ఇంజనీర్) పూర్తిచేశాడు. వెంకటరమణారెడ్డికి జ్యోతితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వెంకటరమణారెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007 నుండి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడిగా పనిచేశాడు.

2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారి పై గెలుపొందాడు. తెలంగాణ ఏర్పడిన తరువాత 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి సమీప తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారిపై 7,216 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీచేసి సమీప తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారి పై 15,635 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. తరువాత కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి టీఆర్ఎస్ పార్టీలో చేరాడు.



# రెడ్ల చారిత్రక వైభవ ప్రతీక - వనపర్తి రాజ భవనం

**వనపర్తి రాజ భవనం :**

వనపర్తి సంస్థానము హైదరాబాదు రాష్ట్రములోని మహబూబ్ నగర్ జిల్లాలో నైఋతి దిక్కున ఉంది. ఈ సంస్థానములోని 124 గ్రామాలు మహబూబ్ నగర్ జిల్లా యొక్క నాగర్‌కర్నూల్, జడ్చర్ల, మహబూబ్ నగర్, కల్వకుర్తి, అమ్రాబాద్ తాలూకాలలో విస్తరించి ఉన్నాయి.

**చారిత్రక కథనం :**

విజయ నగర రాజుల కాలంలో రాయలసీమ ప్రాంతం నుండి వచ్చిన వీర కృష్ణారెడ్డి అను క్షత్రీయుడు పాతపల్లె, సూగూర్ గ్రామాలను కొని అభివృద్ధి చేసి ఈ సంస్థాన స్థాపనకు బీజాలు వేశాడు. వీరి మునిమనుమడు గోపాలరావు. గొప్ప పండితుడు. పాలకుడు. ఎనిమిది భాషలలో విద్వాంసుడు. అందుకే ఇతనిని అష్టభాషి బహిరీ గోపాలరావుగా పిలుస్తారు. ఇతనికి మొదట్లో సంతానం లేకపోవడంచే బంధువుల బిడ్డ వెంకటరెడ్డిని దత్తత తీసుకున్నాడు. తరువాత సంతానం కలిగినా ఈ దత్తపుత్రుడే పాలకుడయ్యాడు. వెంకటరెడ్డి తన దత్తుతల్లి పేర జానంపేట ను, దత్తుతండ్రి పేరిట గోపాలపేటను ఏర్పాటు చేశాడు. మొగలుల రాజ్యాధికారాన్ని ధిక్కరించాడు. తత్ఫలితంగా దక్కను సుబేదారు జానంపేటపై దండెత్తగా వీరోచితంగా తన సేనలతో పోరాడి, చివరకు సైన్యాన్ని కోల్పోయి, దిక్కుతోచని దుస్థితిలో అభిమానవంతుడై తప్పించుకునిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతని వీరత్వాన్ని కీర్తిస్తూ ఈ ప్రాంతపు శారదగాండ్రు పాటలు కట్టి ఇప్పటికీ తెలంగాణ ప్రాంతంలో పాడుతూనే ఉంటారు.

వెంకటరెడ్డి అనంతరం అతని కుమారుడు బహిరి చినగోపాలరావు (తాతగారిపేరు) పాలకుడ య్యాడు. ఇతను కుతుబ్ షాహీ రాజులకు సన్నిహితముగా ఉండేవాడు. అసఫ్ జా అర్కాట్ మీదికి యుద్ధానికి వెళ్తూ, తన రాజధాని బాధ్యతలను గోపాలరావుకు అప్పగించాడంటే, వారికి ఇతనెంత విశ్వాసియో అర్థమవుతుంది. ఈ గోపాలరావు 1746 లో మరణించాడు.

ఇతని అనంతరం ఇతని కుమారుడు సవై వెంకటరెడ్డి సూగూరు పాలకుడయ్యాడు. ఇతనే రాజధానిని సూగూరు నుండి శ్రీరంగపురం (నేటి శ్రీరంగాపురం) నకు మార్చాడు. ఇతని కాలం నుండి దాదాపు 50 సంవత్సరాల పాటు శ్రీరంగపురం రాజధానిగా భాసిల్లినది. తరువాతి కాలంలో రాజధాని వనపర్తికి మార్చబడింది. తొలిదశలోని వనపర్తి రాజులు 2000 మంది పదాతి దళము, 2000 మంది అశ్విక దళాలు కల సైన్యమును నిర్వహించేవారు. 1727 వరకు సంస్థానానికి సుగూరు రాజధానిగా ఉండేది. దాని పేరు మీదుగా సంస్థానాన్ని సుగూరు సంస్థానము అని పిలిచేవారు. కానీ తర్వాత కాలంలో వనపర్తిని రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. పరిపాలనా సౌలభ్యము కొరకు సంస్థానమును "సుగూరు", "కేశంపేట్" అను రెండు తాలూకాలుగా విభజించి, ఇద్దరు తహసీల్దారులను నియమించారు.

1823లో రాజా రామకృష్ణరావు తరువాత ఆయన దత్తపుత్రుడు మొదటి రామేశ్వరరావు సంస్థానాధీశుడయ్యాడు. ఆధునిక భావాలున్న రామేశ్వరరావు మంచి పరిపాలనదక్షుడు. తన రాజ్యపు చుట్టుపక్కల అమలులో ఉన్న బ్రిటీషు పాలనా విధానాలను అనుసరించే

ప్రయత్నాలు చేశాడు.

1830 కాలంలో కొల్లాపూరు సంస్థానానికి వనపర్తి సంస్థానానికీ తీవ్రమైన ఘర్షణ జరిగిందని యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య పేర్కొన్నారు. ఈ వివాదంలో ఒకరినొకరు సైన్యసహితంగా యుద్ధం చేయడమే కాక ఒకరి గ్రామాలను మరొకరు కొల్లగొట్టి, గ్రామస్తులను హింసించి పాడుచేస్తున్నారని

1843 మార్చి 17న నిజాము సికందర్ ఝా, రాజా రామేశ్వర రావుకు గౌరవ చిహ్నముగా "బల్వంత్" అను బిరుదును ప్రధానము చేశారు.

నిజాము తన సైన్యానికి రాజా రామేశ్వర రావును ఇన్స్పెక్టర్‌గా నియమించాడు. రాజా రామేశ్వర రావు హైదరాబాదీ బెటాలియన్ 1853 నవంబర్ 5 న సృష్టించాడు. 1866లో ఆయన మరణము తర్వాత, ఈ బెటాలియన్ నిజాం సైన్యములో కలపబడి ఆ సైన్యానికి కేంద్రబిందువు అయ్యింది. మొదటి రామేశ్వర రావు తర్వాత ఆయన కుమారుడు రాజా కృష్ణ ప్రసాదరావు సంస్థానాధీశుడయ్యాడు.

1910లో రెండవ రాజా రామేశ్వరరావు, అబిస్సీనియులు, సోమాలీలు, ఐరోపా అధికారులతో కూడుకొన్న అశ్విక దళాన్ని నిజామ్‌కి బహుకరించాడు. అదే ఆఫ్రికన్ క్యావలరీ గార్డ్స్ లేదా ఏ.సీ.గార్డ్స్ గా ప్రసిద్ధి చెందినది. ఈ ప్రత్యేక దళాన్ని అధికారిక లాంఛనాలలో నిజాం యొక్క భద్రత కొరకు ఉపయోగించేవారు.

"మహారాజ" రెండవ రాజా రామేశ్వరరావు, 1922 నవంబర్ 22 వ తేదీన మరణించాడు. ఈయనకు ఇద్దరు కుమారులు, కృష్ణదేవరావు, రామదేవరావు. భారత దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత ఈ కుటుంబము దేశ రాజకీయాలలో కూడా చురుకుగా పాల్గొన్నది.

**విశేషాలు :**

ఈ సంస్థానము నైరుతీ భాగము గుండా కృష్ణా నది 16 మైళ్ల దూరము ప్రవహించేది. కానీ, నదీతలము చాలా అడుగున ఉండటము మూలాన దాని జలాలు వ్యవసాయపారుదల కొరకు ఉపయోగ పడటము లేదు. వనపర్తి పట్టణములో ఆ రోజుల్లో ఆముదము తయారుచేయుటకు ఒక నూనె మిల్లు ఉండేది. ఇక్కడి తయారు చేసిన ఆముదము రాయచూరు, మద్రాసు ప్రెసిడెన్సీలోని కర్నూలుకు ఎగుమతి చేసేవారు. నూలు, పట్టు వస్త్రాలు, చీరలు ఇక్కడ నేసేవారు కానీ, వాటి అల్లిక అమరచింత, గద్వాలలో నేసిన వాటంత నాణ్యముగా లేదు.

**సాహిత్యం :**

వనపర్తి సంస్థానంలో చాలామంది కవులు తమ పాండిత్యాన్ని ప్రదర్శించి, సన్మాన సత్కారాలు పొందారు. వారిలో ఒక కవి అక్షింతల సింగర శాస్త్రి. ఇతడు అక్షింతల సుబ్బాశాస్త్రి రెండవ కుమారుడు. ఇతని స్వస్థలం రేపర్ల అనీ, జటప్రోలు వద్ద అయ్యవారిపల్లె అనీ వేరువేరు చోట్ల వ్రాయబడింది. ఇతను వనపర్తి స్థానాధీశుల ఆశ్రయంలో ఉండేవాడు. ఇతని రచనలు - అన్నపూర్ణాష్టకము, భాస్కర ఖండము, ద్వాదశ మంజరి, శ్రీశైల మల్లికార్జున పంచరత్నము మొదలగునవి. ఇతడు తర్క వేదాంత పండితుడు. వెంకటగిరి, గద్వాల, అనంతగిరి, ఆత్మకూరు ఆస్థానాలలో కూడా సన్మానాలు పొందాడు. .స్వయంగా పాలకులైన బహిరీ పెద్ద గోపాలరావే గొప్ప విద్వాంసుడు. ' రామచంద్రోదయం ' అను శ్లేషకావ్యాన్ని, 'శృంగార మంజరి' అను భాణాన్ని

సంస్కృతంలో రచించాడు. ' చంద్రాంగదోపాఖ్యానం ' రచించిన చింతలపల్లి సంజీవి, ' యాదవ భారతీయం ' రచించిన చెన్న కృష్ణయ్య, ' జగన్నాటకం ' అను యక్షగానాన్ని రచించిన ఏదుట్ల శేషాచలం అను కవులు ఈ ఆస్థానానికి చెందినవారే.

దక్కను సామ్రాజ్యంలో నిజాం పరిపాలనకు ముందు నుండి అంటే గోల్కొండ నవాబుల కాలం నుండి తెలంగాణలో దోమకొండ, బండలింగాపూర్, గద్వాల లాంటి తొమ్మిది సంస్థానాలు మనుగడలో వున్నాయి. ఈ సంస్థానాలన్నీ స్వాతంత్ర్యంగానే ఆయా ప్రాంతాల్లో స్థానిక పరిపాలనను కొనసాగించాయి. ప్రజల నుండి అన్ని రకాలయిన పన్నులు వసూలు చేసే అధికారం పూర్తిగా సంస్థానాధీశులకే వుండేది. అసఫ్‌జాహీల పాలనలో కూడా సంస్థానాధీశులు వారితో మంచి సంబంధాలు కొనసాగించడంతో నిజాం రాజు వారి అధికారాలను తగ్గించలేదు, వారిని కదిలించలేదు. నిజాంకు కట్టాల్సిన కప్పాన్ని టంచనుగా ఏయేటికాయేడు వారు కట్టడం వల్ల ప్రత్యేక పోలీస్, రెవెన్యూ పాలనకు సంబంధించిన ముఖ్య అధికారాలన్నీ వారి చేతుల్లోనే వుండేవి. 'వనపర్తి' సంస్థానం నిజాం రాజ్యంలోని అన్ని సంస్థానాల్లోకెల్లా అత్యంత కీలక సంస్థానం. మహబూబ్‌నగర్ జిల్లా మొత్తానికి కీర్తి కిరీటం.

500 సంవత్సరాల గొప్ప వైభవోపేతమైన చరిత్రను తనలో ఇముడ్చుకున్న వనపర్తి సంస్థానంలో పాతపల్లె, సూగూరు, కొత్తకోట, శ్రీరంగపురం, పెద్దగూడెం, వెంకటాపురం, జంగమాయి సహా 178 గ్రామాలు వుండేవి. కొన్ని వందల సంవత్సరాల పాటు సంస్థానంగా వున్నా 1807వ సం౹౹లోనే 'వనపర్తి' జిల్లాకు మూలకేంద్రంగా మారింది. నాటికే వనపర్తి సంస్థానం 605 చ.మైళ్ళ విస్తీర్ణంలో వుండేదంటే ఆ సంస్థానం ఎంత పెద్దదో అర్థం చేసుకోవచ్చు. 178 గ్రామాలకు మూల కేంద్రమైన ఈ సంస్థానానికి ఉత్తరాన నిజాం పాలన కింద వున్న నాగర్‌కర్నూల్ ప్రాంతం, తూర్పున జటప్రోలు సంస్థానం, పడమట అమరచింత సంస్థానం, దక్షిణాన కృష్ణానది సరిహద్దులుగా వుండేవి.

వనపర్తి సంస్థానానికి మూలపురుషుడు వీరకృష్ణారెడ్డి, ఆయనకి ముగ్గురు భార్యలు. వారి వల్ల కలిగిన సంతానం ఆరుగురు కుమారులు. ఆయన తరువాత ఆయన పెద్ద కుమారుడు వెంకట కుమార గోపాలరావు సంస్థాన ధీశుడిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈయన కాలంలో ఈ సంస్థానం విజయనగర రాజుల క్రింద వుండేది.

అదే కాలంలో విజయ నగర రాజుల సహాయంతో ఇబ్రహీం కులీ కుతుబ్‌షా గోలకొండ రాజయ్యాడు. దీంతో వనపర్తి సంస్థానం కుతుబ్‌షాహీల క్రిందకి వచ్చింది. వనపర్తి సంస్థానం 15వ శతాబ్దం నుంచి 1948వ సం౹౹ వరకు కుతుబ్‌షాహీలు, విజయనగర రాజులు, మొగలులు, నిజాం రాజుల పరిపాలనలో కొనసాగిందని చరిత్రకారుల కథనం.

1688వ సం౹౹లో ఈ సంస్థానాన్ని పాలించిన మొదటి రాణి జాన్నమందళ సుగూరు నుండి కొత్తకోటకు తన సంస్థానాన్ని మార్చింది. తరువాత 1750వ సం౹౹ నుండి 1807 వరకు శ్రీరంగపురం కేంద్రంగా ఈ సంస్థాన పాలన కొనసాగింది. 1807 సం౹౹లో రామకృష్ణారావు శ్రీరంగపురం నుండి సంస్థానాన్ని వనపర్తికి మార్చాడు. అలా పాలన మారిన ప్రతి కేంద్రంలోనూ వారు గడిలను నిర్మించుకుంటూ వచ్చారు. అన్నింటిలోకి 'వనపర్తి గడి' అతి పెద్దది.

తెలంగాణలో ప్రతి గడికి ఒక చరిత్ర వుంది.

సంస్థానాధీశులు, దొరలు, దేశ్‌ముఖ్‌లు ఎవరి ప్రాంతాల్లో వారు గడీలను అత్యంత పటిష్టంగా నిర్మించుకున్నారు. ఒక కట్టడానికి మరొక దానితో పోలిక వుండదు. ఎవరికి నచ్చినట్లు వారు గడీలను నిర్మించుకున్నారు. 'వనపర్తి గడి'. వనపర్తి గడి నిర్మాణాన్ని 1868లో జొన్నమందళ దొరసాని చేపట్టింది. 1807 వ సం౹౹లో రాజధానిని వనపర్తికి మార్చిన తరువాత ఇక్కడ ఒక గడి వుండాలని ఆమె నిర్ణయించుకుంది. ఇలాంటి నిర్మాణాలు ఏవి చేపట్టాలన్నా ముందుగా డంగుతో సున్నం తయారు చేయాలి. డంగు సున్నాన్ని తయారు చేసే ప్రక్రియలో వారు ఎడ్లతో మట్టిని రోజుల తరబడి త్రొక్కించేవారు. ఈ ఆనవాళ్ళు మనకు ఇప్పటికీ వనపర్తి గడిలో కనిపిస్తాయి. ఆనాటి కాలపు డంగు బట్టీలు ఇప్పటికీ వనపర్తిలో మనం చూడవచ్చు.

**కోటను చూసొద్దాం రండి..**

వనపర్తి సంస్థానంలోకి వెళ్ళే ముందుగానే మనకు ఒక పెద్ద కమాను కనిపిస్తుంది. దానిపై వనపర్తి రాజులకు సంబంధించిన రాజ ముద్రలుంటాయి. ఈ గడి నిర్మాణ క్రమంలో అణువణువునా వారు తీసుకున్న శ్రద్ధ, ఆసక్తి కనిపిస్తాయి. అత్యంత పటిష్టంగా, శతృదుర్భేద్యంగా కోటలా నిర్మించిన ఈ గడిలోకి వెళ్ళడానికి నిర్మించిన కమానును దాటిన తరవాత మనకు అతి పెద్ద భవంతి కనిపిస్తుంది. దీనినే రంగు మహల్ అంటారు.

ఆ రోజుల్లో సంస్థానంలోని ఆస్థాన కవులు దీని గురించి తమ రచనలలో గొప్పగా వర్ణించిన దాఖలాలు వున్నాయి. విశాలమైన ప్రాంగణంలో వున్న ఈ భవంతిని 10 అడుగుల ఎత్తులో కట్టారు. గడి లోపలికి వెళ్ళటానికి రెండు వైపులా రాజమార్గాలున్నాయి. వాటికి ఇరువైపులా రాజ సింహాలు ఠీవీగా వుంటాయి. ఆ సింహాలను చూస్తే నాటి సంస్థానాధీశులు ఎంతటి దర్పంతో ఇక్కడి నుండి పాలన సాగించారో బోధపడుతుంది.

గడి మొదటి అంతస్తులో ఒక విశాలమైన టెర్రస్ వంటి నిర్మాణముంటుంది. ఇక్కడి నుంచే రాజులు ప్రజలనుద్దేశించి ప్రసంగించేవారు. భారత దేశపు మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కూడా ఇక్కడి నుండే తన ప్రసంగాన్ని వినిపించారు. ఈ రెండు అంతస్తుల గడి నిర్మాణం ఒక అద్భుత నిర్మాణంలా వుంటుంది. ప్రతి అంతస్తులోపల చెక్క మెట్ల నిర్మాణం వుంటుంది. అవి ఇప్పటికీ చెక్కు చెదరలేదు. మొదటి అంతస్తు నుండి చూస్తే మొత్తం గడి ప్రాంతం మనకి స్పష్టంగా కనిపిస్తుంది.

వీటిని పరిష్కరించే దిశగా నిజాం రాజు ఆనాడే ఒక కమీషన్ ఏర్పాటు చేశారంటే వారి మధ్య గొడవలు ఏ స్థాయిలో వుండేవో మనం అర్థం చేసుకోవచ్చు. సంస్థానం పాలనా వ్యవహారాల్లో మహిళలు కీలక పాత్ర పోషించేవారు. అసలు గడీల పునాదికి సంబంధించి మహిళలే తమ ఆలోచనల్ని అమలుపరిచేవారు. మరొక ఆసక్తికరమైన విషయమేమిటంటే ఈ సంస్థానాధీశుల్లో సగం మంది దత్తతగా వచ్చిన వారే. సవై వెంకటరెడ్డి, నాలుగో వెంకటరెడ్డి, గోపాలరావు, మొదటి రామకృష్ణారావు, మొదటి రామేశ్వర్ రావు, రెండవ రామేశ్వరరావు లాంటి వారంతా దత్తతగా వచ్చినవారే. రెండువందల సంవత్సరాలపాటు సాగిన సంస్థాన పాలనలో సగం మంది సంస్థానాధీశులు దత్తతగా వచ్చిన వారే. ఈ సంస్థానాధీశులు, కవులను, తెలుగు సాహిత్యాన్ని, బ్రాహ్మణులను బాగా ప్రోత్సహించి గౌరవించేవారు. బ్రాహ్మణులను గౌరవించటం అంటే సాక్షాత్తూ దేవుళ్ళను పూజించటం వంటిదని వారు

భావించేవారు. దానికి తగ్గట్లే బ్రాహ్మణులు యజ్ఞ యాగాది కార్యాలను నిర్వహిస్తూ పాలనలో వారికి మంచి సూచనలు అంది స్తూ వుండేవారు. అలాగే ప్రతియేటా కవి సమ్మేళనాలను నిర్వహించడమేగాక, ఆ సందర్భంలోనే బ్రాహ్మణులను, కవులను సత్కరించేవారు. మరో విశేషమేమిటంటే 'ఓరియెంట్ ఇంగ్లీష్ లాంగ్ మ్యాన్' స్కూళ్ళను స్వయంగా సంస్థానాధీశులు నడిపేవా రంటే వారు ఆంగ్ల సాహిత్యాన్ని ఎక్కువగా ప్రోత్సహించే వారని తెలుస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన మొదటి రోజుల్లో 'ఓరియెంట్ లాంగ్ మ్యాన్ (లండన్) కంపెనీని రాజారామేశ్వర రావు స్వయంగా నడిపారు.

మరో ఆసక్తికర విషయం ఏమిటంటే ఇక్కడే నాటి సంస్థానా ధీశులు స్వయంగా ప్రచురించి ముద్రించిన పుస్తకాల సమాహా రంతో అనేక విలువైన గ్రంథాలను ఒక లైబ్రరీలో భద్రపర్చటం మనకు కనిపిస్తుంది. ఇప్పటికి ఇది నడుస్తోంది. 1948 తరువాత వనపర్తి గడి పాలిటెక్నిక్ కాలేజ్‌గా మార్చబడింది. ప్రస్తుత పరిస్థితుల్లో చుట్టుప్రక్కల ప్రాంతాల పిల్లలు ఇక్కడే చదువులు నేర్చుకుంటున్నారు. 200 సంవత్సరాలపాటు ఈ ప్రాంత పాలనను కొనసాగించిన గడి విద్యాలయంగా మార్చబడటం వెనుక వనపర్తి పాలకుల కృషి అద్భుతమని స్థానికులు చెబుతున్నారు.

1959 అక్టోబర్ 11న జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో వనపర్తి సంస్థానానికి చెందిన ఈ గడిని పాలిటెక్నిక్ కాలేజ్‌గా మార్చారు. వాటికి సంబంధించిన శిలాఫలకాలు నేటికీ లభ్యమవుతాయి. సంవత్సరానికి రెండు లక్షల కప్పం వనపర్తి సంస్థానాధీశులు నిజాం ప్రభుత్వానికి కట్టేవారు. ఈ సంస్థానం కాలేజ్‌గా మారే ముందు (1948) వరకు స్కూల్‌గా వుండేది. వనపర్తి సంస్థానానికి చెందిన ఈ గడి ఒక రకంగా వారసత్వ సంపదే అయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ గడికి అవసరమైన మార్పులు చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచి నాటి పాలకుల పాలనా విశేషాలు తెలియజేసే మ్యూజియంగా మారిస్తే భావి తరాల వారికి తెలంగాణ ప్రాంతంలో గత కాలపు వైభవం, పరిస్థితులు అందరికీ తెలియజేసిన వాళ్ళమవుతాం. వనపర్తి సంస్థానాన్ని టూరిస్టు కేంద్రంగా అభివృద్ధిపరిస్తే పర్యాటకులతో ఈ ప్రాంతం కళకళ లాడుతుంది.

## గృహరాజు మేడదిబ్బల

1898 సంవత్సరంలో పుట్టకోట గ్రామ కాపురస్థుడు కుడుముల బొల్లయ్య పొలములో వీరభద్ర, కాళీ విగ్రహాలు దొరకగా ఆరు మాసాలు వుత్సవాలు నిర్వహించి తరువాత ఒక ఆలయం నిర్మించి, ఆలయానికి కొంత భూమిని దానంగా సమర్పించారు.

దీని సమీపంలో రెడ్డిరాజులు నిర్మించిన రంగనాయక ఆలయం వుండేదట. ఇందులో నాగేంద్ర ప్రతిమ ఇప్పటికీ కనిపిస్తున్నది. ఈ ప్రతిమ సప్త శిరస్సులతో అతి పెద్ద ఏకశిలా విగ్రహం.

ఇచ్చట మాణిక్యారావు వారి కోనేరు వుంది. ఆయన దానిని కర్ణాటక ప్రభువుల కాలమున ఖిలేదారుగా వుండి కట్టించాడని చెబుతారు. దీనికి తూర్పున మాణిక్యారావు వారి గుండములున్నాయి. ఇది యుద్ధంలో రావువారు వధింపబడగా వారి స్త్రీలు సహగమనము చేసిన గుండములట! ఈ గుండములకు దక్షిణంగా రెడ్డిరాజుల గృహములుండేవని చెబుతారు.

గృహరాజు మేడదిబ్బల యొద్ద జడ్డిగలబావి అని ఒకటి వుంది. గృహరాజు మేడయందు ప్రతిష్ఠించబడిన శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారి జలక్రీడా విహారార్థమై నిర్మించబడింది.

# పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత శిక్షణ

వర్సిటీ విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం చేసేందుకు రాష్ట్రంలోని ఆరు విశ్వవిద్యాలయాల్లో ఈ నెల 20 నుంచి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు విద్యాశాఖ మంత్రి పీ సబితాఇంద్రారెడ్డి చెప్పారు.

ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, శాతవాహన (కరీంనగర్), మహాత్మాగాంధీ (నల్లగొండ) యూనివర్సిటీల్లో గ్రూప్-1, 2, 3, 4, పోలీస్, ఎక్సైజ్, టీచర్ పోస్టులతోపాటు మెడికల్, ఇతర పోస్టులకు కోచింగ్ ఇస్తామని తెలిపారు. వర్సిటీ ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీయే కాకుండా ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారితో శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు.

ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సంబంధించి నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీఎస్పీ లక్ష్మీనారాయణతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్, యాలాల, తాండూరు, పెద్దేముల్ మండలాలకు చెందిన నిరుద్యోగ యువత కోసం గ్రూప్-2, 3, 4, ఎస్‌ఐ, కానిస్టేబుల్, టెట్ పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

పట్టణ పరిధిలోని పెద్దేముల్ రోడ్డు మార్గంలో గల మెట్రో ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వెయ్యి మంది విద్యార్థులకు ఉచిత భోజనం ఏర్పాటుచేసి శిక్షణ అందించడం జరుగుతుందన్నారు.

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రానున్న తరుణంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించనుంది.

ఈ క్రమంలో ఉచిత శిక్షణ కోసం మంత్రి గంగుల కమలాకర్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రారంభించారు. వార్షిక ఆదాయం రూ.5 లక్షల్లోపు ఉన్నవారు ఇవాళ్టి నుంచి ఈ నెల 16 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు.

ఈ నెల 16న ఆన్‌లైన్‌లో ఎంపిక పరీక్ష నిర్వహించి 21 నుంచి దాదాపు 50 కోట్ల రూపాయల ఖర్చుతో బీసీ స్టడీ సర్కిళ్లు, సెంటర్ల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 1,25,000 మందికిపైగా విద్యార్థులకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తామని చెప్పారు.

టీఎస్పీఎస్సీ నిర్వహించే గ్రూప్ 1,2,3,4 తోపాటు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నియామకం చేసే పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలు, వ్యవసాయ శాఖ, వైద్యశాఖ సహా ఇతర శాఖల నియామక పరీక్షలకు కోచింగ్ సదుపాయాన్ని అందజేస్తామని తెలిపారు.

వేలకు వేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ కోచింగ్ కేంద్రాల్లో కోచింగ్ తీసుకోని వారి కోసం టీశాట్ ఉచిత కోచింగ్‌ను ఇవ్వనుంది.

ఉద్యోగాల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్లు విడుదలకానున్న నేపథ్యంలో అభ్యర్థులకు డిజిటల్ శిక్షణనిచ్చేందుకు టీశాట్ చర్యలు చేపట్టింది. టెలిపాఠాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది. గ్రూప్-1, గ్రూప్-2, టెట్,

టీచర్ పోస్టులు, పోలీసు, వైద్యారోగ్యశాఖతో పాటు ఇతర పలు పోస్టులకు పోటీపడుతున్నవారికి ఉచిత శిక్షణనిచ్చేందుకు టీశాట్ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే టెట్ నోటిఫికేషన్ పడడంతో ముందస్తుగా టెట్ అభ్యర్థులకు ఏప్రిల్ 4 నుంచి శిక్షణ ప్రారంభంకానున్నది.

ప్రస్తుతానికి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)కు ఏప్రిల్ 4 నుంచి మే 4 వరకు మొత్తం 60 రోజుల పాటు 102 ఎపిసోడ్ల ద్వారా శిక్షణనివ్వనున్నారు. ఉదయం, మధ్యాహ్నం ఒక్కో సబ్జెక్టుకు 30 నిమిషాల చొప్పున పాఠ్యాంశాలను ప్రసారం చేయనున్నట్లు తెలిసింది.

త్వరలోనే గ్రూప్–1 నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముండడంతో ఈ శిక్షణను సైతం త్వరలోనే ప్రారంభించాలని టీశాట్ అధికారులు భావిస్తున్నారు. రోజుకు రెండు గంటల పాటు గ్రూప్–1కు శిక్షణనిచ్చేలా అధికారులు ఆదిశగా ప్రణాళికలు రచిస్తున్నారు.

ఇప్పటికే పాఠ్యాంశాల రికార్డింగ్ ప్రక్రియను చేపట్టినట్లు సమాచారం. నోటిఫికేషన్ విడుదలైన నాలుగైదు రోజుల్లోనే శిక్షణను ప్రారంభించాలని లక్ష్యంగా అధికారులు పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

మొత్తంగా అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించి టీశాట్ 1500 గంటల నిడివి గల వీడియోరికార్డులను సిద్ధం చేసింది. నోటిఫికేషన్లు విడుదల కాగానే అవసరాన్ని బట్టి ఒక్కో పోటీ పరీక్ష శిక్షణా తరగతులు ప్రసారాలు ప్రారంభం కానున్నాయి.

ఉద్యోగ కల్పనలో పోలీస్ శాఖ కీలకంగా పనిచేస్తోంది. యువతకు నిర్దిష్టమైన ప్రణాళికతో ఫ్రీ కోచింగ్ సెంటర్ల ఏర్పాటుతో వారి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తోంది. ఈ క్రమంలో తాజా నోటిఫికేషన్ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50వేల మం దికిపైగా అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో గతంలో 5,800 మందికి ముందస్తు కోచింగ్ ఇవ్వగా 1,300 మందికి పోలీస్ శాఖలో ఉద్యోగాలు లభించాయి.

వరంగల్ పరిధిలో 2 వేల మందికిగాను 324 మందికి కొలువులు వచ్చాయి. పోలీస్ శాఖలో 18 వేలకుపైగా పోస్టులను భర్తీ చేయనున్న నేపథ్యంలో మరోసారి కీలకపాత్ర పోషించ బోతోంది.

నగర కమిషనరేట్ పరిధిలోని 5 జోన్లలో వెయ్యి మంది చొప్పున శిక్షణ ఇప్పించాలని కమిషనర్ సీవీ ఆనంద్ నిర్ణయించారు. మహిళా అభ్యర్థులు ఎన్‌రోల్‌మెంట్‌ను బట్టి వారికి ప్రత్యేకంగా సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది.

ఇండోర్, ఔట్ డోర్ శిక్షణ ఇవ్వనున్నారు. ఇండోర్‌లో రాత పరీక్ష కోసం ఆయా సబ్జెక్టులపై నిష్ణాతులైనవారితో క్లాసులు నిర్వహించి, ప్రతివారం టెస్టులు పెట్టనున్నారు.

ఔట్‌డోర్‌లో ఫిజికల్ టెస్టుల కోసం ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నారు. ఎన్‌రోల్‌మెంట్‌కు స్పందన భారీగా ఉంటే స్క్రీనింగ్ కూడా అదే స్థాయిలో నిర్వహించి 5 వేల మందిని ఎంపిక చేసి కోచింగ్ ఇవ్వాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

ఐటీ, ఇండస్ట్రియల్ కారిడార్ భద్రతలో కీలకపాత్ర పోషిస్తున్న సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర రెండు రోజుల క్రితమే శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. శంషాబాద్ జోన్‌లో 2 వేల మందికి

శిక్షణ ఇస్తున్నారు. మిగిలిన జోన్లలోనూ ఎన్‌రోల్‌మెంట్‌ను బట్టి ట్రైనింగ్ కార్యక్రమాలు ఇవ్వాలని సీపీ భావిస్తున్నట్టు కమిషనరేట్ వర్గాలు వెల్లడించాయి.

గతంలో ఇచ్చిన కోచింగ్‌లోనూ సత్ఫలితాలు వచ్చినట్టు అధికార వర్గాలు రాచకొండ కమిషనరేట్‌లోనూ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించేందుకు సీపీ మహేశ్ భగవత్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిసింది.

యూపీఎస్సీలో అనేకమంది అభ్యర్థులకు మార్గదర్శకులుగా వ్యవహరించి, అద్భుత ఫలితాలు సాధించిన అధికారిగా మంచి గుర్తింపు పొందిన ఆయన పోలీస్ ఉద్యోగాల భర్తీలోనూ ప్రముఖ పాత్ర పోషించనున్నారు.

యువతకు వాట్సాప్, ఇతర మాధ్యమాల ద్వారా గైడ్ చేస్తున్నారు. మూడు జోన్ల పరిధిలో ఎన్‌రోల్‌మెంట్ నిర్వహించి ప్రత్యేక క్యాంపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు తెలిసింది.

ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు, సూర్యాపేట నుంచి నిజామాబాద్ వరకు అన్ని జిల్లాలు, కమిషనరేట్ల పరిధిలో జిల్లాకు వెయ్యి మంది చొప్పున ముందస్తు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. గతంలో రామగుండం, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, సిద్దిపేట, నిజామాబాద్ కమిషనరేట్లలో ఇచ్చిన శిక్షణ మంచి ఫలితాలు ఇచ్చింది. ఈసారి యువత భారీస్థాయిలో పోటీ పడుతుండటంతో ముందస్తు శిక్షణ స్పందన అధికంగా ఉంటుందని భావిస్తున్నారు.

కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఉద్యోగార్థుల కోసం ఉచిత శిక్షణ శిభిరాన్ని స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిభిరంలో గ్రూప్స్ మరియు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలతో పాటు పలు ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచితముగా శిక్షణా భోజన ఇవ్వనున్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో పోటీ పరీక్షలకు అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు ఉచిత శిక్షణ తరగతులను వినియోగించుకొని ఉద్యోగాన్ని సాధించి, నియోజక వర్గానికి మీ తల్లి తండ్రులకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

శిక్షణ తరగతులకు హాజరై వారికి మధ్యాహ్నం భోజన వసతి కూడా ఉంటుందని,రాష్ట్ర స్థాయిలో అనుభవం గల అధ్యాపకుల చే శిక్షణ నిర్వహిస్తున్నారని, విద్యార్థిని, విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగా పర్చుకోవాలని పేర్కొన్నారు.



# రెడ్డి సంఘాల నాయకులకు మా ముఖ్య మనవి

ఒకప్పుడు రెడ్డి దొరలు .. వారి దుర్మార్గాలు గురించి ఇతర వర్గాలు పెద్ద పెద్ద పుస్తకాలు రాశాయి . కానీ ఆ దుర్మార్గంలో పాలుపంచుకున్న దొరల అనుచరుల గురించి ఎవ్వరూ రాయలేదు. ఎందుకు రాయలేదు అని ఎవ్వరూ ప్రశ్నించలేదు. ఈ క్రమంలో రెడ్డి దొరలు ఒక్కరే వేలెత్తి చూపబడ్డారు.

మంచి చెడు అన్నీ వర్గాల్లో ఉన్నది అనేది జగమెరిగిన సత్యం. అణగారిన వర్గాల అభివృద్ధి అందరి ధ్యేయం. కానీ ఒక వర్గాన్ని నేరుగా వేలెత్తి చూపడం ఆక్షేపణీయం.

తెలుగు సినిమా / సాహిత్య చరిత్రలో ఒక్క రెడ్డి వర్గం తప్ప ఏ ఇతర వర్గాలు వేలెత్తి చూపబడలేదు. నిందించబడలేదు. ఈ నేపథ్యంలో ఏ కులమైనా అది ఆస్తిత్వం... ఆత్మగౌరవం. అన్ని కులాలను గౌరవించాల్సిన అవసరం అందరికీ ఉంది. మరి –



రెడ్డి కులాన్ని కించపరుస్తూ సినిమాలు వస్తుంటే రెడ్డిసంఘాల నాయకులు ఏం చేస్తున్నారు ?

సినిమా దర్శకులకు నటినటులకు హెచ్చరిక జారీ చేయకపోతే చరిత్రలో రెడ్డి సామాజిక వర్గం వక్రీకరణకు గురయ్యే అవకాశం ఉంది. కాబట్టి దయచేసి స్పందించండి.

రెడ్డి గురించి మాట్లాడితే కులగజ్జి అంటారు. ఇక్కడ ప్రదర్శించేది కులగజ్జి కాదు, మనకు తెలియకుండా ఏదో ఒక కులంలో పుట్టడం వల్ల ఆ తాలూకు ఆత్మగౌరవం కోసం ప్రాకులాడటమే.

ఆస్తిత్వ భావుటాను ఎవ్వరో కిందికి లాగుతుంటే పడిపోవడానికో జారిపోవడానికో చూస్తూ ఊరుకోవడానికో మనసొప్పక ఈ వినతి.

# మీ అమూల్యమైన రచనలకు ఆహ్వానం :

రెడ్ల సామాజిక, సాహిత్య, చారిత్రక, వారసత్వ సంపదల గురించిన ప్రతీ అంశాన్ని ప్రాంతీయ, రాజకీయ, భౌగోళిక అంశాలకు అతీతంగా ఉన్న రెడ్డి బంధువులకు చేరవేసేందుకు వస్తున్న " రెడ్డి జాగృతి " మాసపత్రిక రచనలకు ఇదే మా ఆహ్వానం.

## రచయితలకు సూచనలు :

1. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రచనలు, ప్రస్తుత, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఇతివృత్తం
ఉండాలి. మరి ఏ ఇతర వర్గాన్ని కించపరచకుండా...అగౌరవ పదాలను ఉపయోగించకుండా ఉండాలి.


2. మీ స్వంత రచన అని హామీ పత్రాన్ని మీ రచనతో పాటు జతపరచాలి. ఇతివృత్తం...తక్కువ నిడివిలో, ఎక్కువ అంశాన్ని చెప్పే విధంగా ఉండాలి.

3. రెడ్డి సామాజిక వర్గానికి నవఉత్తేజాన్ని కలిగించే విధంగా రచనలు ఉండాలి. యువతకు దారిచూపే విధంగా ఉండాలి. ఎటువంటి నెగటివ్ కోణాలను, నిరుత్సాహపరచే విధంగా ఉండే రచనలు స్వీకరించబడవు.

4. ఇంతకు ముందు మీరు పంపిన రచనలు ఎక్కడా ప్రచురితం కానివై ఉండాలి. బ్లాగులు, వెబ్‌పేజీలు మినహాయింపు. రెడ్డి రచయితలు వ్రాసిన పాత సాహిత్యం, రెడ్డి చారిత్రక అంశాలతో సంబంధించిన స్థలాల గురించి మాకు తెలియజేయండి.


5. మీ రచనలు చేతిరాతతో, యూనికోడ్ ఫార్మేట్‌లో (ఫోన్ తెలుగు టైపింగ్), అనూస్క్రిప్ట్ మేనేజర్ (డీటీపీ ప్రతులు), పీడీఎఫ్, వర్డ్ ఫార్మేట్, పేపర్స్ అయితే స్కాన్ కాపీ ద్వారా...మా మెయిల్ ఐడీకి పంపవచ్చు. పరిశీలించిన తరువాత, ఎడిటర్ నిర్ణయం మేరకు ప్రచురింపబడుతాయి.

మీ రచనలు పంపవలసిన మెయిల్ ఐడీ : **editorreddyjagruthi@gmail.com**




రెడ్ల సింహ గర్జన భూమిపూజ,
పోస్టర్ ఆవిష్కరణ దృశ్యమాలిక

RNI No.TELTEL/2017/73529 REDDY JAGRUTHI Monthly, Postal Date : 14th & 15th Every Month, Publishing on Every Month 7th, May 2022




రెడ్డి జాగృతి
The Power of Reddys
Reddyjagruthi
www.reddyjagruthi.org.in reddyjagruthi9@gmail.com
Contact No. 95330 99999, WhatsApp No. 92909 06777